# ఇస్లాం : స్త్రీలు

మల్లాది సుబ్బమ్మ

ప్రజాస్వామ్య ప్రచురణలు (ప్రై) లిమిటెడ్
8, ఎం. ఐ. జి. హెచ్. కాలనీ, మెహిదీపట్నం,
హైదరాబాద్ - 500 028

## రచయిత ప్రచురణలు

ఆధునిక స్త్రీ
మతం దేనికి బానిసలం?
తల్లే పిల్లను చంపితే!
విముక్తి ఉద్యమాలు : మహనీయులు
ఓ మహిళా! ముందుకు సాగిపో
మారుతున్న సమాజం మహిళలు
భావవాహిని
స్త్రీ విమోచన
మహిళాభ్యుదయము
ఇస్లాం : స్త్రీలు
మాతృత్వానికి మరోముడి (కథా సంపుటి)
వెలిగిన జ్యోతి (నవల)

## అచ్చులో

క్రైస్తవం : స్త్రీలు
చీకటి వెలుగులు (నవల)
రాణి రుద్రమదేవి (బాలల నవల)
ఈ దేశం నాదేనా? (చిన్న నవల)
నవోదయం (నవల)
వలపు పంజరం (నవల)

## రాబోవు రచనలు

వివాహ వ్యవస్థ
ఆంధ్రప్రదేశ్‌లో మహిళోద్యమం
**Women's Movement & Organisations**
**Women : Tradition & Culture**

# ఇస్లాం: స్త్రీలు

మల్లాది సుబ్బమ్మ

With regards to
Mr. E. Muralidhar
Malladi Subbamma
10-12-2002

ప్రజాస్వామ్య ప్రచురణలు (ప్రై) లిమిటెడ్
8, ఎం. ఐ. జి. హెచ్. కాలనీ, మెహిదీపట్నం,
హైదరాబాద్ - 500 028

305.4
సుబ్బ-ఇస్లా

ప్రజాస్వామ్య ప్రచురణలు నెం. 24

# ఇస్లాం : స్త్రీలు

రచన : మల్లాది సుబ్బమ్మ

ప్రథమ ముద్రణ 1984
ప్రతులు 2000

© అన్ని హక్కులు రచయితవి.

పబ్లిషర్సు :-
ప్రజాస్వామ్య ప్రచురణలు (ప్రై) లిమిటెడ్.
హైదరాబాద్, 500 028.

72,549

సోల్ డిస్ట్రిబ్యూటర్సు :-
వికాసం
8, ఎం. ఐ. జి. హెచ్. కాలనీ,
మెహిదీపట్నం, హైదరాబాద్ 500 028
ఫోన్ నెం. 31423

వెల రు. 15-00

ముద్రణ
లిబర్టీ ప్రింట
చీరాల - 523 15

# విషయసూచిక


ప్రవిషయం
నాదొక మాట
కృతజ్ఞత
ఉపోద్ఘాతం

| | | |
|---|---|---|
| 1. | పూర్వరంగం | 1 |
| 2. | స్త్రీల హోదా | 16 |
| 3. | వివాహం | 20 |
| 4. | విడాకులు | 36 |
| 5. | మనవర్తి | 46 |
| 6. | దత్తు | 54 |
| 7. | పిల్లల సంరక్షకత్వం | 56 |
| 8. | వారసత్వం | 61 |
| 9. | వేర్పాటు | 66 |
| 10. | విద్య | 82 |
| 11. | కుటుంబ నియంత్రణ | 85 |
| 12. | ఆర్థిక స్థాయి | 89 |
| 13. | రాజకీయ రంగం | 91 |
| 14. | ముగింపు | 93 |
| | పరిశీలన గ్రంథాల పట్టిక | 102 |

# స్వవిషయం

"ప్రజాస్వామ్య ప్రచురణలు" ఒక వినూత్న ప్రయత్నం. ఇతర సంస్థలతో రూపసామ్యం వున్న ఆదర్శాలలో, లక్ష్యసాధనా విధానాలలో, కార్యాచరణ రీతులలో భిన్నమైనది.

వ్యక్తి జీవితంలో, సమాజ జీవితంలో అన్ని రంగాలలో ప్రజాస్వామ్యం వెల్లివిరిసి మూడు పూవులు, ఆరు కాయలుగా వర్ధిల్లాలని ఈ సంస్థ అభిమతం, ఆశయం కూడాను.

ఇలాంటి ప్రయత్నాలు పూర్వం జరిగినవి. ప్రస్తుతం జరుగుచున్నవి. కాని, వానికీ-ఈ ప్రయత్నానికీ తారతమ్య మున్నది. ఉదాత్తమయిన ఆశయాలతో, ఉత్తేజంపొందిన మేధావుల సమిష్టి సహకార కృషి ఫలితంగా ఈ సంస్థ ఉద్భవించింది.

విశ్వజనీనతే దీని విశిష్టత. మొత్తం మానవ ప్రపంచ సంస్కృతీ సాహిత్యాలు దీని వారసత్వం. ముఖ్యంగా భారతదేశ సంస్కృతిలో ఇంతవరకు మరుగున పడిన మాణిక్యాలు—చార్వాక, కపిల, కణాదుల మతాలు, సిద్ధాంతాలు దీని సొమ్ము. తెలుగుదేశమే కాదు, తెలుగు భాష విస్తరించిన ప్రాంతమంతా దీని కార్యక్షేత్రము.

ప్రపంచంలో విప్లవాలు ఎక్కడ వచ్చినా, ఏ కాలమందు జరిగినా, అవన్నీ దీనికి అధ్యయన యోగ్యాలే. ఇంగ్లండులో 1689లో బ్రిటిషు రాచరికానికి పరిమితులు, హద్దులు విధించిన విప్లవం; అమెరికాలో 1776లో ప్రతినిధ్యాధికారమున్నవారే పన్నులు విధించగల హక్కుదారులనే 'ప్రజాస్వామ్యం' సూత్రాన్ని ఎలుగెత్తి చాటిన విప్లవం; 1789 లో స్వేచ్ఛ, సమానత్వము, సౌభ్రాతృత్వము ఆదర్శాలుగా విజయవంతమయిన ఫ్రెంచి విప్లవం; 1917 లో 'భూమి, తిండి, శాంతి' నినాదాలతో కార్మికవర్గం, మధ్యతరగతి రష్యాలో సాధించిన విప్లవం; 1947 లో భారతదేశం పొందిన స్వాతంత్ర్యం; 1949లో కర్షకబలం చైనాలో జరిగిన విప్లవం మొదలయిన చారిత్రాత్మక సంఘటనలను లోతుగా, సునిశితంగా, సమ్యక్‌దృష్టితో పరిశీలించి తదనుగుణమైన ప్రచురణలు చేయాలని ఈ సంస్థ ఆదర్శం.

సామాజిక పరివర్తనకూ, భావగమనానికీ అవినాభావ సంబంధమున్నదనే విషయం జగద్విదితం. అయితే భావాలు ప్రాతిభాసికాలేనా

లేక మానవ మస్తిష్కములో ఉదయించిన తరుణం నుంచీ ప్రతే
గమన సూత్రాలతో స్వతంత్ర లక్షణాలు కలిగి పెంపొందుచున్నవా? రెం
స్వరూపం అవశ్య పరిగ్రహణయోగ్యం. ఈ సూత్రాల్ని విశ్వవిఖా
విప్లవవాది, మేధావి అయిన యమ్. ఎన్. రాయ్ 1946 లో ప్రవచించా
ఈ భావన యీ సంస్థకు జీవనరం.

వ్యక్తివాదం, హేతువాదం, మానవవాదం ఈ సంస్థను శాసి
త్రికము (త్రిగుణాలు). మానవులంతా ఒకటే; మానవ సమాజానికి మూ
మానవుడే; మానవుని అభ్యున్నతియే మానవ సమాజ అభ్యుదయా
శ్రేయస్సుకు కొలమానం లేక పరుమానం; ప్రకృతి నియమబద్ధమై
కనుక ప్రకృతినుంచే ఉద్భవించిన మానవుడుకూడా వస్తుతః నియమబ
అంటే హేతువాది. కనుక అతడు నీతివంతుడుగా మనగలడని ప్రకటిం
రాడికల్ హ్యూమనిజం యొక్క తాత్విక సిద్ధాంతం ఈ సంస్థకు వె
బాటగా అడుగడుగునా ప్రభావితం చేస్తుంది.

మానవవాదం యీనాటిది కాదు. మానవజాతి సహజంగా మన
సాగించినప్పటినుంచీ యీ తాత్విక చింతన జరుగుతూనే వచ్చినది.
ఆధునిక యుగంలో మానవ విజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందటం
ప్రస్తుతం నూతన భాష్యాలతో, వినూత్న విషయ పరిజ్ఞానంతో అ
కాలపు మానవవాదాన్ని పరిశీలించి, సవరించి, పునరుద్ధరించవ
అవసరమేర్పడినది. ఆకృషి ఫలితమే యమ్.ఎన్.రాయ్ నవ్యమానవవా

స్వేచ్ఛాపిపాస, సత్యాన్వేషణ మానవ మనుగడ ప్రేరకాలని పే
నటం ఈ నవ్యమానవవాద విశిష్టత. (1) అంతరాత్మ ప్రేరిత నీతి
దైవ నిర్దేశిత నీతి: (2) ప్రయోజనాత్మక నీతి; అనే రెంటికీ ప్రత్యా
యంగా హేతుబద్ధమయిన నీతిని చాటిచెప్పినది. రాజకీయరంగంలో
రహిత ప్రజాస్వామ్యాన్ని ప్రతిపాదించినది. ఆర్థిక రంగంలో స
సంబంధమయిన ప్రణాళికా రచనలను రూపొందించినది. సాంస్క
రంగంలో భావ స్వతంత్ర ప్రతిపత్తిని గుర్తించినది. సాంఘికంగా
మత, వర్గ, లింగ, ప్రాంతీయ, భాష, జాతి, దేశ విభేదాలను నిరసిం
విశ్వజనీయ సంస్కృతికి విలువనిచ్చినది. ఏకత్వంలో భిన్నత్వ
భిన్నత్వంలో ఏకత్వాన్ని చూడగల్గినది. అంధ విశ్వాసాలకు గొడ్డలి
ప్రబోధ కార్యక్రమాలను బలపరుస్తుంది. అందులో ఒక భాగమే ఈ
ప్రచురణ యత్నం.

ఈ ప్రకృతికి అతీతమయిన మరే యితర శక్తి లేదని తెలుసుకొనటం తన మనుగడకు, భవిష్యత్తుకు తానే బాధ్యుడనని గుర్తెరగటం, తన క్షేమానికీ, అభ్యున్నతికీ, తోటి మానవుల శ్రేయస్సుకూ వైరుధ్యంలేదనే విషయాన్ని గ్రహించి సమాజ స్థితిగతులను మెరుగు పరచటానికి ఉద్యుక్తుడు కావడం ఉత్తమ మానవలక్షణం.

ఈ మానవవాద లక్ష్యాలనే 1952 లో నెలకొల్పబడిన అంతర్జాతీయ హ్యూమనిస్టు నైతిక సంఘం మరోరూపంలో ప్రకటించినది. భారత రాడికల్ హ్యూమనిస్టు సంఘాన్ని ఆ ప్రపంచ సంస్థ గుర్తించి పూర్తి సభ్యత్వాన్నిచ్చినది. ఆ అంతర్జాతీయ సంఘం ఐదు ఖండాలలోని అనేక దేశాలలో అనుబంధ సంస్థలు కలిగి అపనూనమైన కృషి సాగిస్తున్నది.

ప్రస్తుతం ప్రపంచ మానవాళి సాంస్కృతికంగా విషమస్థితిలో చిక్కుకొని యున్నది. ఒకవైపు మత ప్రాబల్యాలు, మరోవైపు ఫాసిజం, కమ్యూనిజంలాంటి నియంతృత్వ విధానాలు చలామణి అవుతూ ప్రజల సంక్షేమం కొరకు ప్రజల ఆశయాలను నెరవేర్చకపోగా హీనస్థితికి దిగజార్చుచున్నవి. దీని ఫలితంగా తృతీయ మార్గాన్వేషణ ప్రారంభ మయినది. విజ్ఞానం పెరుగుదల, మానవ మేధస్సు-సృజనాశక్తి అభివృద్ధి చెందడంతో నూతన తాత్విక చింతనలకు ప్రాతిపదిక ఏర్పడినది.

దీనినే నైతిక హ్యూమనిజం అని పిలవటం కూడా కద్దు. ఇది ప్రజాస్వామ్య సూత్రానికి కట్టుబడి వున్నది. ప్రతివ్యక్తి సాధ్యమైనంతగా వికాసం పొందటానికి హక్కు కలిగి యున్నాడు. కేవలం ప్రభుత్వ పరిధిలోనేగాక జీవిత సంబంధాలన్నింటిలోనూ, ఈ ప్రజాస్వామ్య సూత్రం వర్తిస్తుంది. విజ్ఞానాన్ని మానవ వినాశనానికి కాక క్షేమానికి, శ్రేయస్సుకు, నిర్మాణయుతంగా వినియోగించటం ఈ సిద్ధాంతపు ఆదర్శ ముఖ్య లక్షణాలలో ఒకటి. విజ్ఞానము లక్ష్యాలను నిర్దేశించదు. మానవ శ్రేయస్సును సాధించటానికి అనువైన మార్గాలను సూచిస్తుంది.

హ్యూమనిజం నైతిక దృక్పథం కలది. మానవుని హుందాతనాన్ని, సాధ్య మైనంతలో ప్రతివ్యక్తి ఇతోధికంగా ఇతరుల హక్కులకు భంగం కలుగని రీతిగా స్వయంగా వికాసాన్ని పొందగల హక్కును గుర్తిస్తుంది. సామర్ధ్యం, క్రమశిక్షణ పేరుతో మానవ జీవితాన్ని యాంత్రికం చేసే వ్యవస్థను వ్యతిరేకిస్తుంది. యాంత్రికరణ మానవ విలువలను వమ్ము చేస్తుంది. కనుక, తాత్కాలిక లక్ష్యాలను సాధించే ప్రయత్నంలో సమగ్ర

నియంతృత్వ సిద్ధాంతాలు అమలుపరచ జూచే సమగ్ర యాంత్రీకరణను త్రోసి రాజంటుంది. సమాజం యెడ బాధ్యతతో సమ్మిళితమైన వ్యక్తి స్వేచ్ఛను లక్ష్యంగా స్వీకరిస్తుంది. భౌతిక అవసరాలను తీర్చటం, భౌతిక పరిస్థితులను మెరుగుపరచటం అనే పేరుతో పైన పేర్కొనబడిన వ్యక్తి స్వేచ్ఛను త్యజించ నిచ్ఛగించదు. మానసిక స్వేచ్ఛ, మౌలిక చింతన లేనప్పుడు అభ్యుదయం అసాధ్యం.

పిడివాదాన్ని, పిడివాదపు సిద్ధాంతాన్ని త్రోసిరాజని హ్యూమనిజం స్వేచ్ఛను ప్రబోధిస్తుంది. నైతిక విలువలను, సృజనాశక్తులతో సమ్మిళిత మైన జీవిత విధానాన్ని, వ్యక్తి వికాసాన్ని లక్ష్యంగా అంగీకరిస్తుంది. మారుచున్న సమాజానికి అనుగుణంగా అభ్యుదయ పథంలో అనుసరించ దగిన మౌలిక జీవిత సూత్రం ఇది.

విజ్ఞానాన్ని ప్రపంచ శాంతి కొరకు వినియోగించ గలిగితే ప్రస్తుత విషమ స్థితినుంచి మానవాళి విముక్తి చెందగలదు. భయవిముక్తుడైన మానవునిపరిపూర్ణ వికాసానికి పరిమితులుండకూడదు. ఈ తాత్విక ఆలోచనా రీతిని మానవ ప్రపంచం ప్రస్తుతం ఎదుర్కొనే సవాలుకు సరియైన జవా బుగా భావించవచ్చును.

ఇలాంటి తాత్విక ధోరణి స్వేచ్ఛా భావుకతను పోషిస్తుంది. కనుక అన్ని సామాజిక రంగాలలోను వినూత్నమయిన రీతిలో స్వేచ్ఛను పెంపొం దించి అభ్యుదయ మార్గాన అడుగుల వేయించగల నూతన భావాన్వేషణయే 'ప్రజాస్వామ్య ప్రచురణల సంస్థ' ధ్యేయం.

అట్టి భావాలను ప్రజాబాహుళ్యానికి ఎరుకపరచటం ఈసంస్థ ప్రథమ కర్తవ్యంగా భావిస్తుంది. ఇది సాహసమే కావచ్చు. ప్రమాదభరితం కూడా కావచ్చు. కాని లక్ష్యసాధన కొరకు చేసే ఇట్టి కృషిని విస్మరించ జాలము. ఈ ప్రయత్నానికి, వ్యాపారానికి స్వేచ్ఛాపిపాసకుల వ్యక్తు లందరి సానుభూతి సహకారాలను అర్థిస్తున్నాము.

సభ్యులు : శ్రీ ఎం. వి. రామమూర్తి
శ్రీ కోగంటి రాధాకృష్ణమూర్తి
శ్రీ గుంటుపల్లి గోపాలరావు
శ్రీమతి మల్లాది సుబ్బమ్మ
శ్రీ గురిజాల సీతారామయ్య
శ్రీ కొల్లా సుబ్బారావు

ఎం. వి. రామమూర్తి
అధ్యక్షుడు
బోర్డు ఆఫ్ డైరెక్టర్స్

# నా దొక మాట

"బాబుల్‌హమ్ తొరేఖాన్ లేకా గయాస్
జదర్‌బాంద్ దో చాంద్ జాయేన్"

'మేము పశువులము. ఓ తండ్రీ నీవు ఏ గాటికి కడితే అక్కడే పడివుంటాము.' ఇది ముస్లిం స్త్రీలు తమ కుమార్తెలను భర్తతో సాగనంపే టప్పుడు పాడే పాట. ముస్లిం మహిళలు తమ పుట్టుక, స్థాయి, హోదా అంతా దైవదత్తమని నమ్ముతారు. ఖురాన్‌లో స్త్రీ జన్మించిన దాది ఆమె జీవితపర్యంతం ఎలా నడుచుకోవాలో స్పష్టీకరించి వుంది. అందులో వివాహం, విడాకులు, వారసత్వం, ఆస్తిహక్కులలో స్త్రీ పురుషుల మధ్య ఎలాంటి తేడాలు చూపారో చక్కగా నిరూపించవచ్చు. ఇస్లాం ఆధునిక భావాలను, మార్పును తీవ్రంగాఖండిస్తుంది. ప్రతి విషయాన్ని ఖురాన్ ఆదేశానుసారం నమ్మమంటుంది. సొంత ఆలోచనకుగాని, చర్చకుగాని అందులో ఆస్కారంలేదు. క్రీ. శ. 571 లో జన్మించిన మహమ్మద్ ప్రవక్త ఇస్లాంను 622 లో స్థాపించాడు. ఇస్లాం మతగ్రంధం ఖురాన్. అది ఇస్లాంకు పరమ ప్రాణం. ఖురాన్‌లో 114 సూరాలున్నాయి. ప్రతి సూరాలో ఆయత్తులున్నాయి; వాటిలో మతధర్మాలు అన్నీ వున్నాయి. అందులో వాటికన్నింటికీ ప్రత్యేక స్వరూపాలు, అర్థాలు వున్నాయి. మసీదుకెళ్ళటం, ప్రార్థనలు చెయ్యటం, రంజాన్‌లో పగలు భోజనం లేకపోవడం వగైరాలన్నీ అందులో వ్రాసివున్నాయి. ఖురాన్ ఆధారంతో వ్రాసిందే షరియా చట్టం. అది 1937 లో లిఖించబడ్డది. ఆ శాసనాలనే నేటికీ ఆచరించటం హాస్యాస్పదమనక తప్పదు. మహమ్మద్ అనుయాయులు ఒకచేతితో కత్తి మరోచేత ఖురాన్ ధరించి అనేక మందిని ఇస్లాం మతంలోకి మార్చారు. 1360 ఏండ్ల ఫలితంగా ఇస్లాం మతం ఈనాడు 700 మిలియన్ల ప్రజల మత మయింది. మొదట తాము ముస్లింల గాను తర్వాత ఆ యా జాతి ప్రజల గాను భావించుకొనుట వారి మనస్థత్వం. ఇస్లాం ఒక వ్యవస్థిత మతం. అంటే అంతా క్రమబద్ధంగా వుంటుంది. ఆ మత సూత్రాలనుండే ముస్లింలు

ఉత్తేజితులై వాటిని శిరసావహిస్తారు. ఖురాన్ ప్రకారం ఈనాటికీ భూమి నలచదరపు బల్ల. దానిచుట్టూ పర్వతాలునిలబడి దాన్ని కదలకుండా నిలుపుతున్నాయంటుంది. కాదంటే కఠినశిక్షలు, చిత్రహింసలూ. అవిశ్వాసుల నెలా శిక్షించాలో, ఎలాంటి నరకయాతనలు పెట్టాలో, ఆ చిత్రహింసల స్వరూప స్వభావాలన్నీ స్పష్టీకరించారు ఆ మతగురువులు. అసలు వ్యతిరేక భావాన్ని సహించకపోగా చట్టం పేరుతో వారిని సర్వనాశనం చేస్తారు ముల్లాలు, మౌల్వీలు. ఖురాన్ దైవదత్తమని అది చాలా పవిత్రమైనదని నమ్ముతారు ముసల్మానులు.

తమ మతం మహోన్నతమైనదని, దాన్ని నిరశించరాదనే నమ్మకతో మతసంరక్షణార్థం ఎంతటి పతుత్వానికైనా వెనుదీయరు మతవాదులు. వేదాలు నమ్మని వారిని పాషండులని, బైబిలు నమ్మని వారిని 'అన్యులు' అని, ఖురాన్‌ను విశ్వసించనివారిని 'కాఫిర్లు' అని దూషిస్తారు. అవిశ్వాసుల్ని అన్ని మతాలు చీల్చిచెండాడిన గాథలెన్నో వున్నాయి. వేదాలు నమ్మని చార్వాకులను, కాఫిర్లను, అన్యులను వందలు, వేల సంఖ్యలో బలిగొన్నారు. సజీవదహనం చేశారు. అసామాన్యమైన చిత్రహింసలపాలు చేశారు. ఇంకా మతయుద్ధాలు లెక్కకు మిక్కుటంగానే జరిగాయి.

మతగ్రంథాలనిండా కరుణ, శాంతి, దయ, ప్రేమ వుండాలని వ్రాస్తారు. కాని ఆచరణలో మాత్రం అది శూన్యం. ఆచారాలు, సంప్రదాయాలన్న పేరుతో ఒకమతాన్ని మరొక మతం గౌరవించకపోగా ద్వేషిస్తుంది; హింసిస్తుంది. సర్వనాశనానికైనా తయారుగావుంటుంది. ఏ చిన్న సంఘటనను కూడా సహించలేదు మతం. అది వ్యక్తుల్ని బలిగొంటుంది. సమాజాన్ని నాశనం చేస్తుంది. దానికి తోడూ, నీడా, తనా, మనా అనే అరమరికలు లేవు. అలాంటి మతం స్త్రీలకు అన్యాయం చేస్తుంది. వారి వ్యక్తిత్వాన్ని వమ్ముచేస్తుంది. వారి హక్కులను కాలరాస్తుంది. దీనిని గురించి ఆశ్చర్యపడాల్సిన పనిలేదు.

ప్రపంచంలో నాడూ, నేడూ, ఏనాడు ఏ మతమూ స్త్రీకి సంపూర్ణ స్వేచ్ఛా సమానత్వాన్ని ప్రతిపాదించనేలేదు. స్త్రీల పై స్వైరవిహారం చేస్తూనేవుంది. అందువల్లే విద్యా విజ్ఞానాలు బొత్తిగా లేక, సంప్రదాయం

పేరుతో, మతాదేశంతో వంట ఇంటికీ, పడకటింటికీ పరిమితమయింది స్త్రీ. ఆమెను ఒకవైపు మతం మరోవైపు సమాజం, వేరొకవైపు పురుష దురహంకారం ఇనుప చట్రాలతో కట్టిపడేశాయి. వ్యక్తిత్వంలేని ఆటబొమ్మగా, నాసిరకం జాతిగా, నికృష్టజీవితాన్ని గడుపుతున్నది నారీలోకం. స్త్రీలను పురుషుల ఆస్తిలో జమకడుతుంది ఇస్లాం. అంటే ఆమెను దున్నే భూమితో పోల్చి దానిపై హక్కు దున్నేవాడిదేనని, వాడికి సర్వహక్కులూ వున్నాయంటుంది ఖురాన్. ప్రేమ ప్రాతిపదికగాగల వివాహంలోకాని, మాతృత్వంలోకాని, సంరక్షకత్వంలోకాని, సంతాన నిరోధంలోకాని ఏ విషయంలో ఏ మాత్రం హక్కులేని బాధామయజీవి ముస్లిం స్త్రీ. అది చాలక భర్త నలుగురి భార్యలను పెండ్లాడే హక్కు ఇచ్చింది ఇస్లాం. ఇంకా నికృష్టమైనది పరదా. ఇలా ఎన్నో మరెన్నో పరిమితులకు లోనుచేసింది ఇస్లాం. అలా మతం యుగయుగాలుగా మహిళలపై స్వైరవిహారం చేస్తూనేవుంది. మతం పేరుతో మహిళపై దోపిడీలూ, దౌర్జన్యాలూ జరుగుతూనే వున్నాయి. మతం మహాక్రూరమైంది. కనుకనే నీతిపేరుతో దుర్మార్గపు దోపిడీని దేవుని వాక్కుగా బోధించి స్త్రీని బ్రహ్మాండంగా 'బ్రెయిన్ వాష్' చేసింది. ఇదంతా పురుషులే తమ అధికారాన్ని నిలుపుకోడానికి, పెంచుకోటానికి జరిపిన కుతంత్రం. దాన్ని నీతి, ధర్మం, చట్టం అనేపేర్లతో ప్రచారం చేశారు; చేస్తున్నారు. ఏనాటికీ స్త్రీలు స్వేచ్ఛా సమానత్వాలు కోరనంతగా ఈ భావాలు వారిలో జీర్ణించిపోయాయి. సనాతన ముసల్మాన్ మతగురువులు తమ అధికారాన్ని నిలుపుకోటానికి అవసరమొస్తే స్త్రీని సర్వనాశనం చేసిఅయినాసరే పురుషాధిపత్యాన్ని నిల్పటానికి సర్వవేళలా ఈ పని చేస్తూనేవుంటారు. మతాలన్నింటిలోకి ఇస్లాం చిట్టచివరిది. అయినా స్త్రీలను మహా క్రూరంగా, హీనంగా చూచేది ఇస్లామేనని చెప్పటానికి నిరూపణలు చాలా వున్నాయి.

మతమేదయినా వారి మార్గమేదయినా హిందూ, ముస్లిం, క్రైస్తవం స్త్రీల విషయంలలో ఏకాభిప్రాయంతో వున్నాయనేది నగ్న సత్యం. స్త్రీని ఒక నీచప్రాణిగాను, బానిసగా పేర్కొన్నది క్రైస్తవం. దేవుడు ఆదామును నిద్రపుచ్చి అతని ప్రక్కటెముకనుండి ఈవ్‌ను సృష్టించాడని బైబిలువాక్యం. స్త్రీ మూలంగానే పురుషుడికి ఇన్ని కష్టాలొచ్చాయని బైబిలు నిర్దేశించింది. స్త్రీ నరకానికి సింహద్వారమన్నాడు శంకరాచార్యుడు. ఇక స్త్రీలను కుక్కల

కన్నా హీనంచేశాడు మనువు. ఇక ఇస్లాంలో స్త్రీని గురించి చెప్పాలంటే చాలా ఘోరం; వర్ణనాతీతం. "తమ సంతానానికి పాలుఇచ్చి పెంచాలని తండ్రికోరితే రెండు సంవత్సరాలు ఆమె తప్పక పాలుఇవ్వాలి. వేరే స్త్రీ ద్వారా ఇప్పించే ఏర్పాటుచేస్తే అది ఆక్షేపణీయం కాదు" (233 ఖురాన్) అంటే భార్యాభర్తాలు విడిపడితే భర్త ఆజ్ఞలేనిదే బిడ్డకు పాలిచ్చే అధికారం తల్లికి లేదన్నమాట. ఆమె వ్యక్తిత్వం, హోదాను చాలా కించపరిచింది ఇస్లాం. అలాగే దాంపత్య జీవితంలో, విడాకులలో, వివాహంలో, మనవర్తి, దత్తతలలో, వారసత్వం, సంరక్షకత్వాలలో ఖురాన్ ఆమెకు న్యాయం చేయకపోగా పక్షపాతంతో చాలా అన్యాయం చేసింది. ఇంకా సాంఘిక, ఆర్థిక, రాజకీయరంగాలలో స్త్రీ పాత్రకు విలువేలేదు.

ముస్లిం స్త్రీలు ఏనాడూ సభలుపెట్టి కోర్కెలు, హక్కులూ, అధికారాలు అడిగిన పాపానపోలేదు. 'మనం మీరిలాంటి కుత్సిము జీవితం గడుపుతా రెందుకమ్మా' అంటే మవల్వి తెగనాడుతారు. అజ్ఞాని అయిన చిరుతదిలో వుంటుంది వారి అభిభాషణ. ఉద్యోగినులు సైతం బురఖాతో ఆఫీసులకెళ్ళి ఆఫీసుముందు తీసి సంచిలోపెట్టి మళ్ళా బైటికెళ్ళేటప్పుడు దాన్ని విధిగా ధరిస్తారు. పరదావల్ల గాలి, వెలుతురులేని ఇళ్ళల్లో నివాసంవల్ల మీ కళ్ళు పోవా? అంటే 'మేము చాలా అందమైన వాళ్ళమమ్మా కనుక పురుషులు మమ్ముచూస్తే మోహావేశులవుతారు. కాబట్టి మమ్ము గృహాలలోవుంచి మాకన్ని ఏర్పాట్లుచేస్తారు మా పెద్దలు.' అంటారు. స్త్రీ అందంగా అలంకరించుకొని బైటికెడితే ఆమెనే చూస్తారట. అంటే నెయ్యి వేడికి కరిగినట్లే స్త్రీని చూచిన పురుషుడు అలాగే కరిగిపోగలడని వారు చెప్తారు. అందువల్ల అందంగా కనిపించకుండా బుర్ఖా వేసుకుంటే ఏదో దయ్యం పోతున్నదిలే అని చూడరట. అందుకే వారి ఇళ్ళకు, కిటికీలకు విధిగా కర్టెన్లు వేసుకుంటారు. జాకెట్లు ముంజేతివరకు కుట్టించుకోవాలి. దర్జీకి నిలబడి కొలతలు ఇస్తే అపచారం. పైగా మొగాయన తాకితే మైలపడి పోతారట. స్త్రీ ఎంత సిగ్గుపడితే అంత పవిత్రత అంటారు. సిగ్గుమాలిన ఆడది పురుషుణ్ణి చెడగొడుతుందని వారి నమ్మకం. ఎంత చాటుగా మెలిగితే, ఎంతగా ముసుగులోకి నెట్టబడితే అంత పుణ్యవతిగా పేరు పొందుతుంది. అందువల్లే మాకు ముసుగులుంటే ఏం, మా మగాళ్ళు నల్గురి భార్యలను పెళ్ళాడితే ఏం అని ఎదురు ప్రశ్నలు వేసేవారు లేకపోలేదు.

అందువల్ల ముందుగా ముస్లింస్త్రీల వైఖరి మారితే నే గదా సంస్కరణకు మార్గాన్వేషణ. అసలు మతస్తుల మతదురహంకారం మార్చటం ఎంత కష్టమో ముస్లిం స్త్రీలలో మానసిక విప్లవం తేనటం అంతకన్నా కష్టం. సనాతనత్వపాదును పెకిలించడం ఎంత కష్టమో అక్కడ ఆధునిక బీజాలు నాటటం అంతకన్నా కష్టతరం. అయినా ఎప్పుడో అప్పుడు ఈ పని జరగాలికదా! తమకాళ్ళకు బంధాలుపడ్డాయని, స్వేచ్ఛా పయనానికి తమకు హక్కులేదని మనము మనముస్లిం సోదరీమణులకు తెలియజెప్పాలి కదా! మూడుకోట్ల ముస్లిం సోదరీమణులు బానిసావస్థలో వుంటే ప్రగతి పథకాలు అంతర్ధానం అయిపోవా?

సమాజంలో ఒక వర్గానికి అంటే ముస్లింస్త్రీలకు జరుగుతున్న అన్యాయాన్ని, అసమానతను, అపకతపకల్ని ఎత్తి చూపాల్సిన బాధ్యత మానవత్వమున్న ప్రతి వ్యక్తికీవుంది. అన్యాయాన్ని, అవినీతిని చూచిన సహృదయుడు స్పందిస్తాడు. ఆ కుళ్ళును, ఆ వైచ్యాన్ని ప్రజల దృష్టికి తెస్తాడు. వాళ్ళహృదయాలలో హత్తుకునేలా చేస్తాడు. ఒక వర్గమైన స్త్రీల ప్రయోజనాన్ని కాంక్షించి, వారిని ఆ మురికి కూపాలనుండి, ఇరుకుసందుల నుండి వెలుగులోకి తేవాలనే కాంక్షే నన్నీ రచనకు పురిగొల్పింది.

రచయిత, నిబద్ధత బాధ్యత ఇలాంటి రచనల్లో బైటపడుతుంది. సమాజంలో ఒక వర్గానికి కోపం వస్తుందని భయపడ్డ రచయిత సంఘంపట్ల తనకున్న బాధ్యత విస్మరించినట్లవుతుంది. నిజాయితీ లోపిస్తుంది. అతను నిజమైనసంస్కారి కాడని చెప్పవచ్చు. లబ్ధప్రతిష్ఠులైన గురజాడ, కందుకూరి, చలం, త్రిపురనేని అలా భయపడితే వాళ్ళకు చరిత్రలో స్థానం వుండేదికాదు; సమాజంలో మార్పు వచ్చేదికాదు.

ముస్లిం స్త్రీలతో చర్చించి, తర్కించి ఖురాన్ ఆధారంతో వ్రాసిందే ఈ సాహిత్యమంతా. తోటి అక్కా చెల్లెళ్ళయిన వారిస్థితిని మార్చాలనే తపనే నాయీ రచనకు ప్రోత్సాహాన్నిచ్చింది. ఆధ్యేయమేనాకు మానసికధైర్యాన్ని సమకూర్చింది. నేను మనసారా నమ్మిన సత్యాన్నే ఇందు పొందుపరిచాను. ఇందులో నా పొరపాట్లు, లోపాలు దొర్లవచ్చు. దానికి నేనే బాధ్యత

వహిస్తానని హామీ ఇస్తున్నా. సహృదయులైన పాఠకులు ఇందులోని మంచిని గ్రహించగలరని నమ్ముతున్నాను. ఏది ఏమయినా నేను చెప్పింది నిజమని, వ్రాసింది న్యాయమని, నమ్మితే చాలును. ఈ రచన ద్వారా ఆ వర్గపు మహిళలు మేల్కొంటే నాకదే పారితోషికం. ఒకసారి ధ్వజమెత్తితే ఇక ఆ వర్గం కష్టాలకు, నష్టాలకు, అడ్డంకులకు, అవరోధాలకు జడియదు. ఎన్ని అవాంతరాలొచ్చినా వెనుకంజ వేయదు. ఆ పరివర్తన ఆ మహిళలలో కలుగక మానదు. డార్విన్ అన్నట్లు 'అణచబడ్డ ప్రతిజీవి ఒత్తిడికి తట్టుకోలేక ప్రతిఘటిస్తుంది.' ఆ స్థితికి స్త్రీలు వచ్చిననాడే వారిలో మానసిక వికాసం వస్తుంది. మార్పుకై పోరాడతారు; విముక్తికై పోరాటాలు సాగిస్తారు. చివరికి ఆత్మవిశ్వాసం పొందిన మహిళలు వ్యక్తిత్వాన్ని స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు పొందగల్గుతారు; సమానత్వాన్ని సాధిస్తారు. ఆనాడే నిజమైన సమ సమాజావిర్భావం జరుగుతుంది. స్త్రీ పురుషులిద్దరికీ ఒకేనీతి ఆవిర్భవిస్తుంది. అస్తవ్యస్తాలు నశిస్తాయి. నేడు మన స్త్రీలకు కావాల్సింది సరిఅయిన అవగాహన, విద్య తద్వారా మానసిక జాగృతి; శాస్త్రీయ దృక్పథం. దీనికి ముఖ్యమైన అంశం మానసిక దాస్య విముక్తి. ఆ విముక్తికి ఈ గ్రంథం తోడ్పడాలనేదే నా ఆకాంక్ష. సామాజిక ప్రగతికి, ముఖ్యంగా ముస్లిం మహిళాభ్యుదయానికి ఈ గ్రంథం ఉపకరిస్తే నా కృషి ఫలించినట్లే నాకదే పారితోషికం.

మల్లాది సుబ్బమ్మ

# కృతజ్ఞత

ఈ గ్రంథాన్ని వ్రాయడానికి ప్రప్రథమంగా నాకు ఉత్సాహాన్ని, ప్రోద్బలాన్ని కలిగించింది నా జీవిత భాగస్వామి, సహచరుడు, సహ కార్యకర్త శ్రీ ఎం. వి. రామమూర్తి. అంతేకాదు అనేకమంది రచించిన ఇంగ్లీషు సాహిత్యాన్ని తెలుగులోకి అనువాదంచేసి ఆ భావాలను సంగ్రహంగా చెప్పారు. అలా నాకు వారు తమ తోడ్పాటును అందించారు. ఎనలేని వారిసహాయ, సహకారాలు లేనిచో ఈ పుస్తకం అసలు బహిర్గతం కాకపోయేది. అది అక్షరాలా నిజం. ఈ పుస్తక ప్రచురణ కార్యక్రమానికి సర్వవిధాలా తోడ్పడిన రామమూర్తి గారికి నేను ఋణపడివున్నాను. ఇంకా ఈ పుస్తకానికి ఉపోద్ఘాతంకూడా రాశారు. దానికి నేను వారికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

ఇట్లు
రచయిత

# ఉపోద్ఘాతం

ప్రపంచ వ్యాప్తిగా లెక్కలోకి తీసుకుంటే ఇస్లాంమతం ఈనాడు రెండవస్థానంలోవుంది. దేశాల సంఖ్యలో మొదటి స్థానంలోవుంది. ముస్లిం రాజ్యాలలో గత దశాబ్దంలో నూనె బావులు రాజ్యాధినేతల చేతుల్లోకిరావడం వల్ల ముస్లిం దేశాలకు విశేష విలువ, ప్రాధాన్యత వచ్చాయి. ఆ దేశాల సంపద పెరిగి అనేక దేశాల పౌరులకు, ముఖ్యంగా నిరుద్యోగులకు ఆ దేశాలలో ఉపాధి కలిగింది. ముస్లిందేశాలకు విశేషధనార్జన కలిగింది. ఆ సంపదనంతా వారూ క్రైస్తవులవలె మత ప్రచారానికి, మతవ్యాప్తికి కుమ్మరించడం మొదలుపెట్టారు.

## మతాంతరీకరణ

భారతదేశంలాంటి దేశాలలో పూర్వం మతాంతరీకరణ అధికారంద్వారా జరిగేది. ఈనాడు ప్రచారంతోను, ప్రబోధంద్వారా సాగుతుంది. ఈ మధ్య తమిళనాడులో ఒక గ్రామంలో ఒక వందమందికి పైగా దళితులు హిందూ మతాన్ని విడనాడి మహమ్మదీయ మతాన్ని స్వీకరించారు. దాంతో దేశమంతా కలవరపడ్డది. క్రైస్తవ మిషనరీలు వందల ఏండ్లుగా మతాంతరీకరణ చేస్తున్నా ఏనాడూ ఇంత రభస జరగనేలేదు. ఈ అలజడికి, ఆందోళనకు కారణమేమిటి? మూడువేల ఏండ్లనుండి హిందూసమాజ రక్కసి ఉక్కు పాదాలక్రింద నలిగిపోతున్న దళితులు గత్యంతరంలేక మతం మార్చుకున్నారు. ఇది తప్పా? మానవుడు స్వేచ్ఛాజీవి. ఆశాజీవికూడాను. ఈ మార్పిడివల్లనైనా తాము విముక్తి పొందుతామని ఆశించడం ఆశ్చర్యమూ కాదు; నేరం అంతకన్నా కాదు. అసలింతకూ వారు ఇతర మతాలనువదలి మహమ్మదీయ మతాన్ని ఎంచుకోవడం తప్పా? ఆ మాటకు వస్తే హిందూమతంలోనే ఉండి ఆ సమాజంపెట్టే యాతనలుపడుతూ, అవమానాలను భరిస్తూ కాలం వెళ్ళబుచ్చకుండా తిరుగుబాటు మనస్తత్వం వెలిబుచ్చటం తప్పా? హిందువుల దృష్టిలో అన్నింటికన్నా పెద్దతప్పు వారు మహమ్మదీయ మతంలో చేరడం. కారణం ఒకటి కాదు; అనేకం. మహమ్మదీయ సమాజంలో కులవ్యవస్థ అధికారికంగా లేదు. అది హిందువులకు

సవాలు. మహమ్మదీయులు సాధారణంగా ఉద్రిక్తులు. దురాక్రమణ మనస్తత్వాన్ని ప్రదర్శిస్తారు. మత కలహాలలో అనేక ప్రదేశాలలో మొదటి దెబ్బ వారుతీస్తారు. (చివరకు వారే నష్టపడే విషయం అందరికీ తెలిసినదే.) వీరి ఈ వైఖరి రెండవ కారణము. ముస్లింలు ఇంతవరకు పెద్దస్థాయిలో కుటుంబనియంత్రణ కార్యక్రమాన్ని చేపట్టలేదు. కనుక వారి జనాభా హిందువుల జనాభాకన్నా ఎక్కువ రేటులో పెరుగుతుంది. ఉదాహరణకు 1961 - 70 లో వారు 100 కి 33 చిల్లర పెరిగారు. ఈ లెక్కన వారి సంఖ్య గణనీయమవుతుందని భయం. అంతే కాదు. మతాంతరీకరణ తమిళనాడులోవలె సాగితే షెడ్యూలు జాతులు, షెడ్యూలు తెగలవారు ముస్లింలుగా మారితే దేశజనాభాలో ముస్లింలు 100 కి 25 మంది అవుతారు. ఒకవైపు పాకిస్తాను, మరోవైపు బంగ్లాదేశ్ ఉండగా, ఇతర ముస్లిం దేశాలు అండగా నిలిస్తే, దేశజనాభాలో 100 కి 35 మంది ముసల్మానులు ఉంటే ఎప్పటికయినా హిందూజాతి మనుగడకు ప్రమాదమని హిందూ జాతిరక్షణకు కంకణం కట్టుకున్న హిందువులకు భయంవుంది. ఇది మూడవ కారణం. ఇలాంటి కారణాలవల్ల తమిళనాడు సంఘటన హిందూ నాయకులలో కలవరం తెచ్చింది. మతమార్పిడి జాతి మనుగడకే గొడ్డలిపెట్టని ...... వాపోతున్నారు.

## స్త్రీల ప్రసక్తి

రాజకీయాలు ఎలాఉన్నా, మహమ్మదీయ మతంలోకి పోవడంవల్ల దళితులు ఉత్తరోత్తరాలాభిస్తారా అనేదే మరోప్రశ్న. ఏదైనా వారికి ఇష్టంవచ్చిన మతాన్ని స్వీకరించడానికి, ఆ మాటకువస్తే అన్ని మతాలను కాదని, ఏ మతంలో చేరకుండా ఉండడానికి దళితులకు సంపూర్ణమైన హక్కు ఉంది. దానిని ఎవరూ కాదనలేరు; కాదనరాదు. కాగా అస్పృశ్యతను తొలగించుకోవడానికి ఇస్లాం మతంలోకిపోతే, మరి ఏ ఇతర బాధలు కలగవా అనేది మరోప్రశ్న. అంటరానితనం మానవజాతికే కళంకం. నిస్సందేహంగా దానిని ఎవరూ సమర్థించరాదు; సమర్థించలేరు. అయితే ఇస్లాంలో స్త్రీల స్థితిఅన్నా మెరుగుగాఉందా? ఏ జాతిలో అయినా సగంమంది స్త్రీలు కదా? మరి వారి స్థితిని గురించి ఆలోచించ నక్కరలేదా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

## ప్రపంచంలో స్త్రీల స్థితి

మతాంతరీకరణ విషయం కాసేపు అవతలకునెట్టి ఆలోచించసాగితే స్త్రీల సమస్య తీవ్రస్వరూపం బోధపడుతున్నది. ఎంతో నాగరికత వెల్లి విరిసిన పాశ్చాత్య దేశాలలో సైతం ఆర్థిక రాజకీయరంగాలలో స్త్రీలను ముందుకు రానివ్వడంలేదు. కీలకస్థానాలలో స్త్రీలు ఇంచుమించుగా లేనట్లే లెక్క. ఇక మధ్యయుగపు పరిస్థితిలో ఉన్న దేశాలసంగతీ, అభివృద్ధి చెందని దేశాల సంగతీ చెప్పనవసరంలేదు. ప్రపంచవ్యాప్తగా స్త్రీలను గురించి పురుషులు, సమాజాలు మూడురకాలుగా ఆలోచిస్తున్నారు. స్త్రీని ప్రాణమున్న వస్తువుగా చూడటం మొదటిది. స్త్రీ పురుషులు దేవునిదృష్టిలో మతవిషయికంగా సమానులు అని చెపుతూ ఈ సమానత్వం సర్వేసర్వత్రా వర్తించరాదనడం రెండవది. సమానులే కాని వారువేరు వీరువేరు. ఎవరి హక్కులూ బాధ్యతలూ వారికి ప్రత్యేకం అని చెప్పడం ఈ పద్ధతి. అలా కాక 'శారీరక నిర్మాణంలో తప్ప తతిమ్మా విషయాలన్నింటిలో స్త్రీ పురుషుల సమానులు; వారు సమాన శక్తి సామర్థ్యాలను ప్రదర్శించగలరు' అని చెప్పేది మూడవ పద్ధతి. దీనిని ఆధునికదృక్పథం అంటాం. ఇప్పుడిప్పుడే ఈ దృక్పథం పుంజుకుంటున్నది. దీనిని వ్యాప్తిచేయడానికే, దీనికి వ్యవస్థ రూపం ఇవ్వడానికే మహిళా దశాబ్దాన్ని ప్రకటించింది ఐక్యరాజ్యసమితి.

## ముస్లిం స్త్రీల స్థితిగతుల సమీక్ష

ఆధునికభావాల ప్రాతిపదికమీద సమాజాల పురోగతిని సమీక్ష చేయడం నేడు చాలా అవసరం. జనాభాలో సగంమందిగా ఉన్న స్త్రీలు దైన్యంలో, నైచ్యంలో మునిగివుంటే సమాజప్రగతి అనే దానికి అర్థం లేదు. కనుక విశేషవ్యాప్తి, ప్రాచుర్యం కలిగిన ఇస్లాం మతాన్ని అనుసరించే వారిలో స్త్రీలస్థితి ఎలా ఉన్నదనేది విచారణీయాంశం అయింది. అంతేగాక భారతదేశంలో నూటికి పదకొండు మంది ముస్లింలు ఉన్నారు. అంటే మతదృష్ట్యా అల్పసంఖ్యాక వర్గంలో అగ్రశ్రేణిలో ఉన్నారన్నమాట. అలాంటి భారత ముస్లింలలో స్త్రీల స్థితి ఎలా ఉందో గమనించటం మహిళోద్యమ కార్యకర్తలకే కాక, మానవ సంక్షేమాన్ని ఆకాంక్షిం

వారందరికీ అవశ్యకర్తవ్యం. ఈ దృష్ట్యా ఈ గ్రంథ రచనకు పూనుకోవడం జరిగిందని భావించాలి.

## మతం : స్త్రీలు

ఒక మతంలో స్త్రీలస్థితిని అంచనా కట్టేముందు ఆ మతాన్ని అనేక దృక్కోణాలనుండి పరిశీలించాలి. అవి చారిత్రక దృష్టిఅంటే ఈ మతం ఏ దేశంలో ఏ కాలంలో పుట్టింది, ఆనాటి దేశకాల పరిస్థితులు దానిని ప్రభావితం చేశాయా లేదా, అనేవి. అంతేగాక ఈ మత వ్యాప్తికి పూనుకున్న దేశీయులు ఎవరు? వారి సామాజికాచారాలు ఈ మతస్తుల సంప్రదాయాలను మలిచాయా లేవా అనేది అందులోనే మరో అంశం. 'ఏ దేశంలో ముస్లిం సమాజాన్ని పరిశీలిస్తున్నామో ఆ సమాజపు స్తితిగతులు ఎలాంటివి? ఆ మతం ఆ దేశంలో ప్రవేశించేటప్పుడు ఎలా ఉన్నాయి అనేది మూడవ అంశం. అంటే పుట్టినచోటు, వ్యాప్తిచేసిన వారి దేశం, స్వీకరించిన ప్రాంతం, అన్నిటి సామాజిక ఆచారాలు ఆ మతంపై ప్రభావం కలిగి ఉంటాయన్న మాట. ఆ మతప్రవక్త యొక్క వ్యక్తిత్వం, అతని ఆలోచనా ధోరణి, ఆయన ప్రవచనాలు, ఆయన ఆచరణ, వారి సూక్తులు, వారి సహచరుల ప్రవర్తన నియమావళి, పండితుల వ్యాఖ్యానాలు భాష్యాలూ వీటిని పరిశీలించటం మరొక దృక్పథం. ఈనాటి అవసరాలకు, ఈనాటి ఆలోచనా ధోరణికి, ఆ మతంయొక్క పద్ధతులు సరిపోతాయా అని ఆలోచించడం మూడవ దృక్పథం. రెండవ, మూడవ తరహా దృష్టితోనే ఈ పొత్తం రాయడానికి పూనుకున్నట్లు తోస్తుంది. కాగా పూర్వరంగ పరిచయం లేకపోతే సమస్య సరిగా అవగాహన కాదు కనుక ఉపోద్ఘాతంలో కూడా దానిని స్పృశించడం జరుగుతున్నది.

## మహమ్మదు ప్రవక్త

క్రీ. శ. 6వ శతాబ్దంలో జన్మించాడు మహమ్మదు అరేబియాలో. ఆనాటి సమాజం దైవవిశ్వాసం కలిగిఉన్నా అనేక దురాచారాలకు ఆలవాలంగాఉంది. వారిదేశం ఎక్కువగా ఎడారితో నిండిఉండేది. అక్కడక్కడ సొనలు, తోటలు ఉండేవి. కనుక ప్రజలు సంచార జాతులుగా

ఉండేవారు. తెగలుగా బ్రతికేవారు; ఒకతెగ మరియొక తెగతో పోరాడుతూ ఉండేది. కనుక యుద్ధాలుచేసే మగజాతికి ప్రాధాన్యత లభించింది. స్త్రీలను హీనంగా చూసేవారు. వారు ఇంచుమించుగా వస్తువులక్రింద జమ. నిరక్షరాస్యుడయిన మహమ్మదు ఆ సమాజ సంస్కరణకు పూనుకున్నాడు. ఆనాడు ప్రజలకు దేవునిపైన నమ్మకం ఉన్నదికదా! అలాంటి రోజులలో "నేను చెప్తున్నాను" అని మహమ్మదు ఏదైనా మంచిమాట చెప్పినా ఎవరూ నమ్మరు. ఆ విషయం మహమ్మదుకు తెలుసు. కనుక తన చెవిలో దేవదూత గేబ్రియల్ చెప్పిన విషయాలనే తను చెప్తున్నానని ప్రజలకు అతడు తెలియపరిచేటప్పటికి ప్రజలలో కొందరికయినా అతనిపై విశ్వాసం కుదిరింది. అప్పటికే అతనిని కొందరు పిచ్చివాడని నిరసించారు. అతడు "సమాధి" లోకి పోయేవాడు. అతని విమర్శకులు అతనికి 'మూర్ఛరోగమని' ఎగతాళి చేశారు. కష్టనష్టాలు భరించాడు. జయాపజయాలు పొందాడు. అవమానాలు సహించాడు. చివరకు విజయం అతనిదయింది. ప్రచారబలంతో ఆయుధ సాయంతో తన మతవ్యాప్తి చేశాడు తన దేశంలో. అభిమానులు 'ప్రవక్త' అని అభివర్ణించారు. శత్రువులు 'వంచకుడు' అన్నారు పండితులు "అజ్ఞాని" అని ఈసడించారు. ఎవరు ఏమన్నా మహమ్మదు చాల తెలివి కలవాడు. అందుకే సామాజిక సంస్కరణకు మత ప్రబోధాన్ని జోడించాడు. అతడు ఒక రకంగా ఆలోచిస్తే "యుగపురుషుడు". అం ఆ కాలపు పరిస్థితుల అవసరాలు తీర్చటానికి పుట్టినవాడు. అంతేకాద ఆనాటి సామాజిక పరిస్థితులను సరిదిద్దటానికి ఆనాటి మౌలిక చింతన అధిగమించి పోలేని మానిసి, అదే అతని బలహీనత. మరొక దృక్కోణం నుంచి చూస్తే అదే అతని బలం. ప్రజాదరణను పొందటానికి సాయపడి విషయం. నిశ్చయంగా అతడు మహావ్యక్తి. కనుకనే ఎంతోమంది ప్రభావితం చేయగలిగాడు; ఎంతోమందికి నేతృత్వం వహించగలిగాడ ఈనాటికీ అతని అనుయాయులు కోట్లాదిగా ఉన్నారు. కాకపోతే ఈనాటి అతని భావాలు అనుసరణీయాలా అనేది వేరే చర్చనీయాంశం. ఈనా ఇస్లాం మతాన్ని అవుననడానికి గాని, కాదనడానికి గాని అతనిని ప్రత్యేకం నిందించవలసిన అవసరంలేదు; ఖండించవలసిన అవసరంలేదు. కా ఒక్క విషయం మాత్రం గుర్తుపెట్టుకోవాలి. మహమ్మదు 'చివరి ప్రవక్త

అనే భావం ఈనాడు అనుసరణీయం; అంగీకారయోగ్యం కాదు. దేవుని అస్తిత్వానికి ఎసరువచ్చిన ఈ రోజుల్లో, ప్రవక్తలకు చోటు ఎక్కడ ఉంటుంది ? అందులో 'ఆఖరి ప్రవక్త'కు అసలు చోటు లేదు. ఇలాంటి ప్రకటన మానవ మేధస్సుకు అపచారం. 13 వందల సంవత్సరాల నుండి తత్వశాస్త్రంలో, సైన్సులో, లలిత కళలలో, కవిత్వంలో ప్రగతి ఆగిపోయిం దనడం అసంబద్ధం; అవివేకమేమో ! ఇలా నమ్మడం అంటే మానవ సమాజాభ్యుదయం స్తంభించి పోయిందనడం అన్నమాట. మహమ్మదు నిరక్షరాస్యుడయినంత మాత్రాన అతనిని అపహాస్యం చెయ్యనక్కరలేదు. 'చివరి ప్రవక్త' అని అతని వాక్యాలను శిరోధార్యాలుగా స్వీకరించనక్కర లేదు. అతనిని సరిగా అంచనావేసి అతని భావాలకు సరిగా మదింపు వేయుటం, చరిత్రలో అతని స్థానాన్ని నిర్దేశించటం అవసరం. అందుకు అతని దేశపు ఆ కాలపు స్థితిగతులను గమనించడం అవశ్య కర్తవ్యం.

## మహమ్మదు కాలపు పరిస్థితులు :

అది తెగల సమాజం. ఆడపిల్లలను శత్రువులు ఎత్తుకొని వెళ్ళి పెళ్ళి చేసుకోవడం లేక ఉంపుడుగత్తెలుగా ఉంచుకోవటం జరిగేది. దీనిని తెగలు అవమానంగా భావించేవి. గట్టిగా రక్షించే స్థితిలో లేవు. కనుక బాలిక జననం అవమానంగా భావించేవారు అక్కరలేని ఆడపిల్లలు పుట్టగానే చంపి పూడ్చిపెట్టేవాళ్ళు. ఈ విషయాన్ని రూబిన్ లెవీ 'ఇస్లాంయొక్క' సామా జికశాస్త్రం ('Sociology of Islam' by Ruben Levy) లో వ్రాశాడు. ఇస్లాంకు పూర్వం అరేబియాలో బహు భార్యత్వం ఉండేది. (1948 వరకు మద్రాసు రాష్ట్రంలో కూడ, 1955 వరకు కొన్ని రాష్ట్రాలలో తప్ప యావ ద్భారతంలో హిందువులలో బహుభార్యత్వం ఉందనే విషయం హిందు వులు గుర్తుచేసుకోవడం అవసరం). కాగా స్త్రీలు పురుషుని ఆస్థిగా పరిగ ణింపబడేవారు. పుట్టింటివారు కావచ్చు, భర్తకావచ్చు ఆమెకు పెత్తందారులు, వివాహాలు మూడురకాలుగా ఉండేవి. 'బీనా' (BEENA) పద్ధతిలో స్త్రీ తన తను భర్తను ఎంపిక చేసుకోవచ్చును. తన ఇష్టం వచ్చినపుడు అతనిని బయటికి పంపవచ్చు. పిల్లలు మాత్రం ఆమె పుట్టింటివారి ఆస్థి. 'బాల్' (BAAL) అనేది రెండవ విధానం. భర్త ఇంట్లో భార్య కాపురం చేయాలి. పిల్లలు భర్త వంశానికి చెందుతారు. విడాకులు ఇచ్చే హక్కు భర్తది.

మూడవది మ్యూతా (MUTA) పద్ధతి. ఇంతకాలం భార్యాభర్తలుగా ఉండా మని గడువు నిర్ణయించుకొని కంట్రాక్టు ఏర్పరచుకుంటారు. కంట్రాక్టు కాలంలో భార్య భర్తకు విడాకు లివ్వరాదు. పిల్లలు ఆమె పుట్టింటి వంశానికి చెందుతారు. ఆమెకు మనవర్తి హక్కులేదు.

ఆనాడు విడాకులు రెండు రకాలుగా ఉండేవి. మొదటిది "ఖోల్". "మహర్", ఆనాడు వధువుకు చెందేది కాదు. వధువు తండ్రికి చెందేది ఆ మహర్‌ను వధువు తండ్రి అల్లుడికి తిరిగి ఇచ్చి వేస్తే వివాహం రద్దు అయినట్టే. అంటే తండ్రి తన కుమార్తెను అలుడికి అమ్మాడ మాట. తీసుకున్న ధరమళ్ళీ తిరిగి ఇచ్చి వేస్తే ఆమె తండ్రి అ అవుతుంది. రెండవరకం విడాకులను 'తలాఖ్' అంటారు. భర్తక భార్యపై సంపూర్ణ హక్కులు ఉండేవి. ఆమెను అతిథులకు ఇవ వచ్చు. ఇతరులతో కాపురం చేయమనవచ్చు. మా మూలు తన గొర్రెలను కావలాకాసేవానితో కాపురం చేయమనే ఆచారం ఉండేది సంతానకోసం కులీన వంశస్తునితో కాపురం చేయమనవచ్చును. అత మరణానంతరం అతని వారసులు ఆమెను స్వాధీనపరచుకొని ఆ పొందును స్వీకరించవచ్చు. ఇలాంటి వివాహవ్యవస్థలో భర్త తన ఇష్ట వచ్చినపుడు భార్యకు విడాకులివ్వడం 'తలాఖ్' పద్ధతి. అతడు ఎవరి ఏ కారణాలను చెప్పనవసరం లేదు. భార్యగా ఉండగా ఆమెను భ తన ఇష్టం వచ్చినట్లు శిక్షించవచ్చు.

దీనినిబట్టి తెలిందేమంటే మాతృ వారసత్వ వ్యవస్థనుండి (MATR LINEAL) పితృవారసత్వ వ్యవస్థకు మారే రోజులు (PATRILINEAL) అ మహమ్మదు చేసిన మార్పులలో ముఖ్యమైన వాటిని పేర్కొనడం అసమ జసం కాదు. (1) బీదరికంవల్లగాని ఇతరత్రాగాని పిల్లలను చంప మాన్పించాడు. దాంతో ఆడ పిల్లలు బ్రతికారు.

(2) 'జకాత్' ఏర్పాటు చేసి బీదరికాన్ని తగ్గించాడు.

(3) స్త్రీలను బలవంతాన ఎత్తుకొని వెళ్ళి పెళ్ళి చేసుకోవడాన్ని ని ధించాడు.

(4) భర్త ఆస్తిలో భార్యకు, తండ్రి ఆస్తిలో కూతురుకు వారస హక్కు కలిగించాడు.

(5) 'మహర్' స్త్రీకి చెందేటట్లు చేశాడు. అంతకు క్రితం దానిని తల్లిదండ్రులు, బంధువులు తీసుకునేవారు. ఆమె దానిని తన ఇష్టం ఇచ్చినట్లు వాడుకోవచ్చు.

(6) స్త్రీ ఇష్ట ప్రకారం వివాహం జరగాలి.

(7) కొన్ని సందర్భాలలో వివాహపు రద్దును కోరడానికి స్త్రీకి హక్కు ఏర్పరచబడింది.

(8) భర్త త్వరపడి విడాకులిచ్చి, మళ్ళీ ఆమెనే పెళ్ళి చేసుకుంటా నంటే కొన్ని ఆటంకాలు, ఆంక్షలు పెట్టాడు.

(9) బహుభార్యత్వాన్ని పూర్తిగా నిరసించలేదు కాని ఏక కాలంలో నల్గురు భార్యలకన్న ఎక్కువ కలిగి ఉండటానికి వీలులేకుండా చేశాడు. నల్గురు భార్యలను సమదృష్టితో చూడాలని ఆదేశించాడు. అంటే ప్రేమ, అభిమానం గౌరవం వీటన్నిటి విషయంలో సమానంగా చూడాలి.

ఇవన్నీ మహమ్మదు సంస్కరణ భావాలకు ప్రతీకలు. భార్య భర్త ఇంట్లోనే కాపురముండాలనే దానిని, భర్తకుగల ఏక పక్షపు విడాకుల హక్కును, స్త్రీల ఇతరత్రా హోదాను, ప్రజాకార్యక్రమాలలో ఆమెకు ప్రసక్తి లేక పోవడాన్ని ఇలాంటి వాటిని మహమ్మదు మార్చలేక పోయాడు. అందరూ అన్ని పనులూ చేయలేరు; అందులో అన్ని కాలాలలోనూ చేయలేరు. మహమ్మదుకూ ఈ ఇబ్బందులూ, సాధక బాధకాలూ ఉన్నాయి. కాగా మహమ్మదు ఆ కాలానికి అభ్యుదయవాది అని గ్రహించడం మన విధి.

ఇక పోతే ఏ సమాజంలోనన్నా స్త్రీల స్థితిగతులను సమీక్ష చేసేటప్పుడు ఈ క్రింది నమోదుచేసే అంశాలను దృష్టిలో ఉంచుకోవలసి ఉంటుంది. 1) సమాజంలో స్త్రీలకు ఉన్న విద్యావకాశాలు ఎన్ని ?

2) వృత్తులను చేపట్టటం విషయంలో వారికున్న స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు, అవకాశాలు ఎలాంటివి ?

3) ఆ సమాజం యొక్క సాంస్కృతిక స్థాయి ఎలాంటిది ?

4) సమాజంలో స్త్రీ పురుషుల సంబంధాలు సమానత్వ ప్రాతిపదికపై ఉన్నాయా లేక పెత్తందారు, పనికత్తె సంబంధాలతో ఉన్నాయా ?

5) వివాహం విషయంలో స్త్రీలకు ఎంపిక హక్కు ఉన్నదా? ఉంటే అది ఎంత వరకు వర్తిస్తుంది.

6) వివాహ వ్యవస్థలో స్త్రీ హోదా ఎలాంటిది? కుటుంబ బడ్జెటు, పిల్లల విద్య, పిల్లల పెళ్ళిళ్ళు, వస్తువుల క్రియ విక్రియాలు, కుటుంబానికి ఇళ్ళు, భూములు లాంటివి సంపాదించుట వగయిరా కుటుంబ విషయాలలో జరిగే నిర్ణయాలలో ఆమె పాత్ర ఏ మేరకు?

7) విడాకులు, మనవర్తి లాంటి విషయాలలో ఆమెకు వెసులుబాట్లు ఉన్నాయా?

8) సంతానం పొందే విషయంలో వివాహిత అయిన ఆమె మాటకు విలువ ఉందా?

9) తన సంతానం యొక్క పోషణ, సంరక్షత్వం మొదలైన అంశా సందర్భంగా ఆమెకు హక్కులు న్యాయంగా తగినట్లుగా ఉన్నాయా?

10) ఆమె ఆస్థిమీద, ఆమె సంపాదమీద, ఆమె ఆమె భర్త కల సంపాదించిన ఆస్థులపైన ఆమెకు యాజమాన్యపు హక్కు, వినియోగ హక్కు ఉన్నాయా? ఉంటే అవి ఏ మేరకు?

11) వారసత్వంగా ఆమెకు ఆస్థి సంక్రమించే విషయంలో స్త్రీ పురుషుల మధ్య వివక్ష ఉందా?

12) సమాజంయొక్క సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక రాజకీయ రంగాలలో ఆమె స్థానం ఎట్టిది? కీలక స్థానాల్లో పదవీ బాధ్యతలు నిర్వర్తించటానికి ఆమెకు అవకాశాలు ఉన్నాయా?

13) పురుషులలాగా ఆమెకు సంచారస్వాతంత్ర్యం ఉందా?

14) వేష భాషలలో, నడక తీరులో, మాట్లాడే పద్ధతిలో, పెద్దల గౌరవించవలసిన విధానాల్లో స్త్రీ పురుష వివక్ష ఉందా? ఆమెపై ఆంక్షల పరిమితులు విధించబడ్డాయా? ఆమె విధి నిషేదాల వత్తిళ్ళకు లోన తున్నదా?

15) ఇతరుల పిల్లలను దత్తు చేసుకునే సందర్భంలో ఆమె వివక్ష లోనవుతున్నదా?

16) స్త్రీ పురుష సందర్భంగా సమాజంలో ద్వంద్వనీతి చలామణి అవుతున్నదా ?

17) వివాహమాడడానికి, అవివాహితగా ఉండటానికి స్త్రీకి హక్కు ఉందా? వివాహం ఆమెకు మాత్రమే నిర్ణయింపబడిన సంస్కారమా?

18) స్త్రీ అవివాహితగా తల్లి అవటం తప్పా?

19) శ్రమకు విలువ కట్టే సందర్భంగా స్త్రీ పురుష వివక్ష చెలామణి అవుతోందా ?

20) సమాజంలో స్త్రీ పురుషుల మధ్య శారీరక నిర్మాణంలో తేడాలు ఉండవచ్చును కాని మేధస్సు, ఇతర శక్తి సామర్థ్యాల విషయంగా స్త్రీని చిన్నచూపు చూడటం సంభవిస్తున్నదా ?

ఈ పై అంశాలను సర్వదా దృష్టిలో ఉంచుకొని ముసల్మాను సమాజాన్ని పరిశీలించడం అవశ్య కర్తవ్యం.

ముస్లిం సమాజాన్ని నియంత్రణం చేసేవి అనేకం. మహమ్మదుచే 'దైవ ప్రేరితం'గా చెప్పబడిన ఖురాన్ మొదటిది. మహమ్మదు ఇతర సందర్భాలలో చెప్పిన మాటలు రెండవ కోవకు చెందినవి. వాటిని 'హదిత్' అని వ్యవహరించడం కద్దు. ఏ సందర్భంలోనయినా మహమ్మదుయొక్క ఆచరణ('సున్నా') మార్గదర్శకంగా పరిగణించబడేది; అది మూడవ అంశం. ఇవన్నీ దొరకనప్పుడు మహమ్మదుయొక్క సహచరుల ఆలోచనకు ప్రాధాన్యత వస్తుంది. దానిని 'ఇజ్మా' అంటారు. ఇది నాల్గవది. అన్నింటికన్న చివరిది దేశాచారాన్ని బట్టి నిర్ణయింపబడే విషయం. దీనిని 'ఇష్టిహాసన్' అని పిలుస్తారు. కనుక ముస్లిం సమాజంయొక్క బాగోగులను నిర్ధారణ చేయడానికి కేవలం ఖురానులో వాక్యాలు, దానికి మతగురువులు, పండితులు చేసిన వ్యాఖ్యానాలు, భాష్యాలు మాత్రమే చాలవు. ఈ నాడు మనం 20వ శతాబ్దంలో బ్రతుకుతున్నాం. ఇస్లాం మతం పుట్టిన 13 శతాబ్దాల తరువాత ఆనాడు లేనివి, ఆనాడు ఊహించటానికి కూడా అవకాశం లేనివి అనేక సందర్భాలూ సన్నివేశాలు మనకు ఎదురు అవుతుంటాయి. ముస్లిం సమాజం ఆ సమస్యను ఎదుర్కొనక తప్పదు. అప్పుడు అచ్చంగా ఖురాను మాత్రమే సహాయకారి కాదు. కాగా మహమ్మదుచే ప్రవచింపబడిన సుభాషితాలు ఉపకరించవచ్చు. కొన్ని సందర్భాలలో అవి అన్వయించక

పోవచ్చు. అపుడు మానవుడు తన స్వబుద్ధిమీద, వివేచన మీద ఆధారపడవలసి రావచ్చు. కనుక మహమ్మదును చివరి ప్రవక్తగా అభి వర్ణించుకుంటూ ముస్లింల ఆలోచన ఆయన మాటలతో, చేతలతో ఆగిపోతే ముస్లిం సమాజం పెదగజాలదు. సరిగ్గా ఆ ప్రమాదమే సంభవించింది ముసల్మాను సమాజానికి. అందువలననే ముసల్మాను మతాన్ని అంటి పెట్టు కొని యున్న దేశాలు, రాజ్యాలు ప్రగతిపథంలో ముందుకు సాగలేకుండా ఉన్నాయి. పారిశ్రామికీకరణతో వచ్చిన నాగరికతను, సంస్కృతిని జీర్ణించుకోలేక వేల సంవత్సరాలు వెనుకబడి ఉన్నాయి. ముఖ్యంగా స్త్రీల విషయం తీసుకుంటే ఆయాదేశాలలో సగంగా ఉన్న స్త్రీలను వంటఇండ్లకూ, పడకగదులకూ అంకితం చేసినయి. ప్రజాశక్తి, శ్రామికశక్తి సగం దేశానికి ఉపకరించకుండా పోయింది. ఇన్ని ఇబ్బందులు పడుతున్నా, ఇంత వెనుకబడి ఉన్నా, ఇంతగా సాంకేతిక సాంస్కృతిక రంగాలలో కుంటుపడు తున్నా తమ మతమే ఉత్కృష్టమయినదని, తమ జీవిత విధానమే ఆదర్శ ప్రాయమని గుడ్డిగా విశ్వసిస్తున్నారు ముసల్మానులు. ఇలా పురుషులు మాత్రమే నమ్మటం లేదు; స్త్రీలుకూడా విశ్వసిస్తున్నారు. ఆ మాటకువస్తే స్త్రీలకు అలాంటి అభిప్రాయాలను ముసల్మాను పురుషులు కలుగజేశారు. ముసల్మాను స్త్రీలు వాటిని తమ స్వంతం చేసుకున్నారు. అవి వారి నర నరాన జీర్ణించి పోయాయి. కనుకనే బహుళ సంఖ్యాకులైన స్త్రీలు మార్పును వాంఛించటం లేదు. అభ్యుదయ భావాలుకల మహిళలు కొందరు మాత్రం ఆందోళన చేస్తున్నారు తమ స్థితి మెరుగు పడాలని; కాని వారికి ఎక్కువగా ముసల్మాను స్త్రీ పురుషుల నుండి మద్దతు రాకపోవటం శోచనీయం.

ఈ పరిస్థితి ఇలా కొనసాగటం ముస్లింలకు, దేశానికి మంచిది కాదు. వర్తమాన సమాజంలో వచ్చిన ప్రగతిలో వారూ పాలు పంచుకోవటం న్యాయం; అవశ్యం కూడాను. ముసల్మాను సమాజంలో ఇలాంటి పరివర్తన రావటానికి ఏయే ఆటంకాలు ఉన్నాయో గమనించవలసిన తరుణం ఆసన్న మయింది. ముసల్మాను మత సూత్రాలను, మతాచారాలను ఈ సందర్భంగా క్షుణ్ణంగా పరిశీలించటం అవసరం. అందుకు ఈ పుస్తకం కొంతవరకు ఉపకరిస్తుంది.

— ఎం. వి. రామమూర్తి

# 1. పూర్వరంగం

ఇస్లాంలో స్త్రీల పరిస్థితి తెలిసికొనే ముందు ముస్లింల మతం, నాటి ఆచార వ్యవహారాలు, సాంఘిక స్థితిగతులు పరిశీలించడం ముఖ్యం. ఇస్లాం మతం దివ్యదర్శనం (REVELATION) పై ఆధారపడిన మతం. ఆ మత సూక్తులను దేవదూత మహమ్మదు చెవిలో చెప్పాడని కథ. కనుక ఇదంతా ఏ కాలంలో, ఏ పరిస్థితులలో ఎలా జరిగిందో, మతావిర్భావం, మత ధర్మాలు తప్పక తెలుసుకోవాలి. ఆ నాటి సంస్కృతి, పరిస్థితులను కూడ అవగాహన కాక తప్పదు.

ఈనాడువలె ఆనాడూ అరేబియాదేశం ఎడారి ప్రాంతం. ఒంటెలపై సామానులు వేసుకుని ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి తరలి వెళ్ళేవారు వర్తకులు. దానిలో అచ్చటచ్చట నీళ్ళూ ఫలవృక్షాలు ఉన్న చోట మజిలీలు చేసేవారు. వాటిని స్వర్గతుల్యంగా పరిగణించేవారు. ప్రజలు తెగలుగా ఉండేవారు. వంశాలకు, గోత్రాలకు విపరీతమయిన ప్రాముఖ్యత ఉండేది. తమ వారిని ఎవరైనా హత్యచేస్తే, పరిమారిస్తే, వారిని చంపేవరకు హతుని బంధువులు నిద్రపోయేవారుకారు. పగ, ద్వేషం, ప్రతీకారం ఆనాడు ప్రజల మనస్సులలో గూడు కట్టుకుని వుండేవి. స్త్రీలను చెరపట్టడం, ఉంపుడు కత్తెలుగా వాడుకోవటం, బానిసలుగా క్రయవిక్రయాలకులోను చేయడం ఆచారంగా ఉండేది. విగ్రహారాధన మిక్కుటంగా సాగేది. మక్కాలో "కాబా" దేవాలయంలో మూడు వందల అరవై దేవతా విగ్రహాలు ఉండేవట. ఆనాడు వారిలో సోదరభావం మృగ్యం. శాంతి, కరుణ బలహీనతగా ఎంచుకొనేవారు. ఆ సమాజం ఆ పరిస్థితులలో మారవలసిన తరుణం ఆసన్నమయింది. సరిగ్గా ఆ రోజుల్లోనే ॥క్రీ॥శ॥ 571 లో మహమ్మదుగా పేరు ప్రఖ్యాతులు గాంచిన రసూల్ జన్మించాడు.

రసూల్ తండ్రిప్రేమకు నోచుకోలేదు. అతడు పుట్టేనాటికి తండ్రి గతించాడు. ఆరేండ్ల ప్రాయం నిండకముందే తల్లి కూడా చనిపోయింది. రసూల్‌ను తాత పెంచాడు. తరువాత పెద తండ్రి రక్షణలో పెరిగాడు.

వ్యాపార సందర్భంగా సిరియా వెళ్ళాడు. అక్కడ అతనికి ఒక క్రైస్తవ సన్యాసి తటస్థించటం జరిగింది. మహమ్మదుకు బహుదేవతారాధనపై ఆ సన్యాసి వైముఖ్యం కలిగించాడు. శిధిలమయిన క్రైస్తవ మతాచారాలపై, విరక్తి, అసహ్యమూ, దేవుడు ఒక్కడే అనే భావమూ ఆనాడే అతనికి కలిగాయి. ధనవంతురాలైన ఖదీజా అనే మధ్య వయస్కురాలయిన స్త్రీ అతన్ని ఏరికోరి వివాహమాడింది. అప్పటికి అతనికి 25 సంవత్సరాల వయస్సు. ఆమెకు నలబది సంవత్సరాలు. ఆర్థికంగా రసూల్ జీవితం సాఫీగా నడిచిపోతున్నా సృష్టిని గురించిన ప్రశ్నలు అతన్ని తికమకచేయడం ఆరంభించాయి. అతడు నిరక్షరాస్యుడు; అయినా తెలివి కలవాడు. నిరంతర ఆలోచనా స్రవంతిలో మునిగితేలుతూ ఉండేవాడు. అప్పుడప్పుడు స్పృహకూడా కోల్పోతుండేవాడు. ఇతనికి ఏదో వ్యాధి సంభవించిందని ప్రజలు భావించేవారు. ఏకాంతాన్ని అభి షిస్తూ మక్కానగర పరిసర విజయ ప్రాంతాలలో తిరగాడ నారంభించాడు. ఒకసారి గుహలో ఒంటరిగా ఉండగా అతనికి సృష్టిరహస్యం మాటల రూపంగా వినపడిందట. దేవుడు మట్టిలోనుంచి మనిషిని సృష్టిచేశాడని, దేవుడు దయామయుడని, మనిషికి దేవుడు విజ్ఞానబోధ చేస్తాడని, ఆ బోధ నంతా చదవమని అతనికి ఎవరో చెప్పినట్లు వినపడిందట.

తను చదవలేనని అతడు విన్నవించుకున్నాడట. అపుడు దైవదూత జిబ్రేయలు ప్రత్యక్షమయి అతనిని "నీవు అల్లాహ్‌దూతవు" అని చెప్పిం దట. ఈ విషయాన్ని భార్య ఖదీజాతో చెప్తే, ఆమె తన బంధువర్గంలో గ పండితుని సంప్రదిస్తే అతడు రసూల్‌ను ప్రవక్తని చెప్పాడట. రసూలే మహ మ్మదు ప్రవక్తగా నాటి నుండి చలామణి అయ్యాడు. దీంతో ఖదీజాకు భర్త దివ్యత్వంపై విశ్వాసం కలిగింది. ఆమె అతని శిష్యురాలయింది. తరువాత అతని బంధువు అలీ, బానిస జయిదీ, అతని చిన్ననాటి స్నేహితుడు అబూ బకర్ అతని అనుయాయులయ్యారు. మొదట్లో మక్కానగరవాసుల మహమ్మదు బోధనలను పట్టించుకోలేదు. హేళనచేశారు; దూషించారు బాధలు పెట్టారు. ఓర్పుతో సహించాడు. దేవదూత జిబ్రాయేలు తనకి చెవిలో చెప్పిన విషయాలను ఇతరులకు చెప్పేవాడు. అతనికి స్పృహలేనప్పుడు జిబ్రాయేలు వచ్చిచెప్పిపోయేవాడట. ఇతంతా కట్టు

కథయని నగర వాసులు త్రోసిపుచ్చారు. క్రమేపీ శిష్యగణం పెరిగింది. మహమ్మదును వెలివేశారు మక్కా తెగలవారు. మూడు సంవత్సరాలు ఒక కుగ్రామంలో అనేక కష్టాలకు లోనగుతూ కాలం గడిపాడు. అతనిని వప్పగించవలసిందని మక్కా తెగలవారు మహమ్మదు తెగవారిని ఆదేశించారు. ఇలా ఉండగా మదీనా పురవాసులు కొంత మంది వచ్చి అతనికి శిష్యులుగా, అంతే వానులుగా అయినారు. అతనికి స్ఫురించింది మదీనాకు పారిపోదామని. దానిని దైవాజ్ఞగా చెప్తాడు మహమ్మదు. విడువలేక విడువలేక మక్కా వదలి మదీనా చేరాడు మహమ్మదు. కాని ఏ నాటికయినా కాబా గేవాలయాన్ని తన స్వాధీనంలోకి తీసుకోవాలనే ఆకాంక్ష మాత్రం అతనిని వదలలేదు ఆ కోరిక ఎనిమిది సంవత్సరాల తరువాత ఫలించడం జరిగింది. దానికి కారణం –

మక్కాకు హాజ్ సమయంలో యాత్రికులు అనేక మంది వస్తూ ఉండేవారు. వారికి దేవదూత తనకు చెప్పిన విషయాలు మహమ్మదు బోధిస్తూ ఉండేవాడు. మొదటి సంవత్సరం ఖజరజ్ వంశానికి చెందిన కొందరు వ్యక్తులకు 'ఆకబా' అనేచోట సందేశాన్ని వినిపించాడు. మరుసటి సంవత్సరం పన్నెండు మంది మదీనా పౌరులు ఇస్లాం మతాన్ని స్వీకరించారు. ఆ తరువాత సంవత్సరం 72 మంది మతంలో చేరారు. అపుడు మహమ్మదు వారిచేత ఇలా ప్రతిజ్ఞలు చేయించాడు.

ఒకే దేవునికి తప్ప మరెవరికీ దాస్యం చెయ్యం;
దొంగతనం చెయ్యం; వ్యభిచారం చెయ్యం; సంతాన హత్య చెయ్యం;
ఇతరులపై అభాండాలు మోపం. అని పలికించేవాడు దైవ సందేశహరుడు (సల్లల్లాహు అలైహివసల్లం అంటే మహమ్మదు) ఏసత్కార్యం (మారూఫ్) చెయ్యమంటే దానిని కాదనం.

ఇలా ఏకేశ్వరోపాసనను పెంపొందించటమే కాక తన ఆధ్యాత్మిక ఆధిపత్యానికి పునాదులు వేశాడు మహమ్మదు.

ఏనాడయినా సామాన్య ప్రజానీకానికి మహిమలపై మోజు ఉంటూ వస్తున్నది. ప్రకృతి ధర్మాలకు వ్యతిరేకంగా జరిగే పనిని మహిమ అంటాం. అలాంటి మహిమలు ఏసు క్రీస్తు చేసినట్లు కథలు ప్రచారంలో ఉన్నాయి.

మరి మహాప్రవక్త మహమ్మదులవారు మహిమలు చేయలేదా? చేయలే
పోయారా అనే సందేహం కలగవచ్చును. ఆ మహిమల (మోజిజా) ప్రస
వారి జీవిత కథలో రాకపోలేదు. మొదటి మహిమగా 'దివ్య' ఖుర్ ఆన్ న
పేర్కొనడం కద్దు. ఒక నిరక్షరాస్యుని నోట అంతటి కవితా ప్రవాహం క
ఖుర్ ఆన్ వెలువడటం ఆ కాలపు వారికి మహిమ కాదా మరి! చంద
భేదనం (షక్కుల్ కమర్) రెండవది. "మహాప్రవక్త" ఉన్న 'మినా' అ
ప్రాంతంలో చంద్రుడు రెండు ముక్కలవడం జరిగిందట. హజ్రత్ అబ్దుల్ల
బిన్‌మస్ ఊద్ ఈ సంఘటనను ఉల్లేఖించారట. దీని ప్రస్తావన "సహీ
బుఖారి ముస్లిం" ఇత్యాది హదీసు గ్రంథాలలో ఉందట. (చూడు/పు
104 "మహాప్రవక్త" తెలుగు ఇస్లామిక్ పబ్లికేషన్స్, హైదరాబాద్)
మూడవ మహత్తు మేరాజ్! అంటే మహమ్మదుగారి అధిరోహణ అన్
మాట. వారు ఏడు ఆకాశాలను దర్శించి తిరిగి వచ్చారట. (చూడు అ
పుస్తకం పుటలు 107-112) స్వర్గనరకాలను కూడ దర్శించారట. ఈ విషయ
మహమ్మదు శిష్యులకు చెప్పారట. ఈ విషయం "బుఖారీ ముస్లిం" హదీస
గ్రంథాల్లో రాయబడిందట. ఏ వ్యక్తి అయినా తన్మయత్వంలో ఉన్న పుడ
భ్రమలకు లోనవుతాడు. ఈ సూత్రం గురువుకూ, శిష్యునికీ ఇద్దరికీ వ
స్తుంది. తను దైవ సందేశహరుడనని (దైవం నుండి సందేశం తెచ్చిననా
నని) ఒక వ్యక్తి నమ్మినపుడు అతడు ఇలాంటి భ్రమలను నిజాయితీగ
సత్యంగా విశ్వసిస్తాడు. గురువుపై అచంచల విశ్వాసం కల శిష్యుడ
వెన్వెంటనే నమ్ముతాడు. ఇదే జరిగి ఉంటుంది మహమ్మదు విషయంలో
దీనికి ఉదాహరణలు కూడా లేకపోలేదు.

మదీనాకు వెళ్ళి స్థిరపడిన మహమ్మదు నూతన మత స్థాపకుడేకాదు
సరికొత్త సమాజానికి పునాదులు వెయ్యవలసిన బాధ్యత అతనిపై
పడింది ఆనాడు. అంతేకాదు నూతన రాజ్యస్థాపన జరిగిన తరువాత దాగి
శత్రువుల నుండి- (మదీనాలో వెలుపల నుండి దండెత్తి వచ్చేవారు, మది
నాలో ఉంటూ కపటులుగా ఉంటూ శతృత్వం నెరపేవారు)- రక్షించట
అతని కర్తవ్యం అయింది. అతడు సమాజ సంస్కరణ వాదిగా రాజనీ
జ్ఞుడుగా కూడ శాసించవలసి వచ్చింది. ఈ విషయంలో మహమ్మదు ఎ
లేని విజయం సాధించాడని అంగీకరించాలి. వివాహం, విడాకులు

మనవర్తి, వారసత్వం లాంటి లౌకిక వ్యవహారాలే కాక యుద్ధాలు, ఒడంబడికలు, శాంతిసందేశాలు, వీటన్నిటినీసమర్ధవంతంగా నిర్వహించగలిగాడుఅతని జీవిత కాలంలో-చివరి పదేండ్లలో - ఇరవై ఏడుదండయాత్రలలో, అనేక యుద్ధాల్లో అతడు స్వయంగా పాల్గొన్నాడు. అతడి సందేశాలవల్ల అతన అనుయాయులను ఉత్తేజ పరిచాడు. అనేకసార్లు పరాజయాలను విజయాలుగా మార్చ గలిగాడు. 'అంతా దేవుని దయ' అని భారము 'అల్లాహ్' మీద పెట్టేవాడు. ఇదంతా అతని ప్రత్యేక నైపుణ్యం అనక తప్పదు.

ఏ సందర్భానికి అవసరమైన సందేశాన్ని ఆయా సమయాల్లో ఉపయోగించేవాడు. అతని సమయజ్ఞత మెచ్చుకోదగినది. 'బద్రి' యుద్ధం మదీనా ప్రవాసానికి వెళ్ళిన రెండవ సంవత్సరంలో జరిగింది. షుమారు మూడువందల మంది ముస్లింలను వెయ్యమంది ఖురేషీలను పరాజితులను చేసిన యుద్ధం అది. ఆ యుద్ధ సమీక్షలో తన సహాయకులను ప్రోత్సహిస్తూ చెప్పింది 'అన్ ఫాఫా' సురా.

"విశ్వసించినవారలారా! ఏదయినా వర్గాన్ని మీరు మార్కొన్నప్పుడు స్థిరచిత్తంతో ఉండండి. అల్లాహ్‌ను అధికంగా ధ్యానించండి. మీకు విజయభాగ్యం కలుగుతుందనే ఆశ ఉంది. అల్లాహ్‌కు ఆయన ప్రవక్తకు విధేయత చూపండి. పరస్పరం కలహించకండి - సహనంతో మెలగండి !! అన్ఫాల్ 45, 46. యుద్ధఫలంకోసం కలహించుకునే తన సైన్యంలోని వారిని మందలిస్తూ అందులో అయిదవభాగం అల్లాహ్‌కు, మరియు ఆయన ప్రవక్తకు, బంధువులకు, అనాథలకు, బీదవారికి మరియు బాటసారులకు చెందుతుందని ప్రకటించాడు. (అన్ఫాల్ 41) భావోద్రేకాలపట్ల, మనో వాంఛలపట్ల నిగ్రహం చూపాలనేభావాన్ని 'సహనం' అనే పదంలో ఇమిడ్చి చెప్పాడు. (అన్ఫాల్ 46) ఉహద్ యుద్ధంలో మొదట్లో మహమ్మదు సైన్యానికి పరాజయం సంభవించింది. తరువాత అది విజయంగా మారింది. యుద్ధఫలాన్ని ఆశించి అజాగ్రత్తగా వ్యవహరించిన ముస్లిం సైన్యం దెబ్బతిన్నది. ముస్లింల ధనప్రీతి మహమ్మదును కలవర పరచింది. ధనప్రాప్తికి మార్గమయిన వడ్డీని నిరసించాడు మహమ్మదు. అహ్జాబ్ యుద్ధం (కందకయుద్ధం) సందర్భంగా 'అహ్జాబ్' సురా చెప్పడం జరిగింది.

దై వాన్ని గురించి ము స్లింలకు అనుమానం కలిగినపుడు వారికి అది పరీక్ష సమయమని చెప్పాడు మహమ్మదు. ఏదో సాకు చెప్పి యుద్ధానికి రాకుండ ఇంటివద్దవున్న కపటులను శిక్షించలేదు అతడు. కాని అదే పనిని ము స్లిం చేస్తే శిక్ష వేశాడు. తరువాత సానుభూతితో క్షమించాడు. మక్కాన జయించిన తరువాత లొంగిపోయిన ఖురేషీలను శిక్షాపాత్రులను చేయలేదు ఇలా రాజనీతిజ్ఞత ప్రదర్శించి వారి సుహృద్భావాన్ని చూరగొనుటలో ప్రత్యేకత.

ముస్లింరాజ్యాన్ని సుప్రతిష్ఠితం చేయటానికి మహమ్మదుకు 11 సం పట్టింది. మక్కా నుండి మదీనా పారిపోయిన క్రీ. శ. 622 నుం హిజ్రాశక ప్రారంభం క్రింద లెక్క.

మహమ్మదు నోట వెలువడిన అల్లాహ్ వాక్యాలే ఖురాన్‌లో పొంద పరచబడినాయి. వీటిని మహమ్మదు కాలంలోనే రాయడడేం జరిగింది. వాటి చాలామంది కంఠతా పట్టారు. మహమ్మదు క్రీ. శ. 633 లో చనిపోతే అబు బకర్ కాలిఫ్ అయ్యాడు. అపుడు ఖురాన్‌ను గ్రంథస్థం చేశారు. రెండేడ్లలో గ యుద్ధంలో ఖురాన్ కంఠతా వచ్చిన వారిలో పెక్కుమంది చనిపోయారు జరిగిన తరువాత వచ్చిన కాలిఫ్ ధేమాన్ రోజుల్లో మరల సేకరణ జరిగి అ కారరింగా ఖురాన్‌ను ప్రకటించడం జరిగింది. కాని ఆ గ్రంథంలో అంశాల కాలానుక్రమ గదికంగా లేవు. ఒకే సురా (అధ్యాయం)లో అనేక పం ర్భాలలో అనేక పమయాలలో చెప్పబడినవి పొందుపరచడం జరిగింది.

మహమ్మదు ము స్లింలకు అందించిన సందేశాలలో ముఖ్యమయినది జ్ఞానతృష్ణ. బహుశః తను నిరక్షరాస్యుడననే బాధ అతనిని పీడిస్తున్నదేమో జ్ఞానానికి విలువ ఇచ్చాడు. అందువల్లనే మధ్యయుగాలలో క్రైస్తవ ప్రపంచం అంధకార యుగంలో ఉన్నపుడు ఇటు ప్రాచ్య విజ్ఞానాన్ని అటు గ్రీకు విజ్ఞానాన్ని సంతరించి భవిష్యత్ తరాలకు అందించిన ఘనత అరబ్బులకు చెందింది. ఇది మహమ్మదు వారసత్వ మనవచ్చు.

పన్మార్గంలో నిరంతర కృషిగా చిత్రించబడిన జిహాద్‌పై మహమ్మదు నొక్కి పెట్టాడు. తన మదీనా రాజ్యం బలపడని రోజుల్లో ధర్మ రక్షణకోసం

'జిహాద్' సాగించమన్నాడు. ఇస్లాం రాజ్యం సుస్థిరం అయిన తరువాత సత్యమార్గ విస్తరణకోసం జిహాద్ చేపట్టవలెనన్నాడు. బహుశః అందువలన నేమో కత్తి చేతబూని ముసల్మాను మతవ్యాప్తి చేశారు ఆయన మతానుయాయులు నిన్నమొన్నటి వరకు. ఈనాడు ప్రపంచంలో సుమారు డెభై కోట్ల ముసల్మానులున్నారు. రెండవ మతంగా-విస్తరణ దృష్ట్యా - ఇస్లాంను పేర్కొంటున్నాం. అసియా, ఆఫ్రికా ఖండాలలో ఎక్కువగా ముసల్మాను మతాన్ని స్వీకరించారు.

"తొలి సందేశంలో మహమ్మదు ప్రకటించిన సత్యాలు ఇవి :

1) సృష్టికర్త అయిన నీ దేవుని పేరిట పఠించండి.

2) ఆయన మట్టి నుంచి మనిషిని సృష్టించినాడు.

3) నీ దైవము అత్యున్నత గౌరవార్హుడు.

4) వ్రాయుటమాయనే నేర్పించాడు.

5) మానవునికి తెలియని దానిని బోధించాడు."

(పుట 32 'ఇస్లామ్ దర్శనం' తెలుగు అకాడమీ, హైదరాబాద్)

మహమ్మదు పాత నిబంధనను (OLD TESTAMENT OF BIBLE) కాదన లేదు. ప్రవక్తల పరంపరను అంగీకరించాడు. కాగా తను చివరి ప్రవక్త అని అతని అభిప్రాయం. ఏసును ప్రవక్తగా పేర్కొంటాడు కాని "ప్రభు కుమారుని"గా చిత్రించాడు. కనుకనే క్రైస్తవులు, మహమ్మదీయులు ఇద్దరూ కితాబీయాలు; అంటే పవిత్ర గ్రంథంలో పాత నిబంధనలో-నమ్మకమున్నవారు. బహుశః అందుచేతనే కాబోలు ముస్లిం పురుషుడు కితాబియా స్త్రీని అంటే క్రైస్తవ స్త్రీని వివాహమాడవచ్చనే నిబంధన పుట్టింది. క్రైస్తవులలాగే ముస్లింలకు తీర్పు దినం (DAY OF JUDGMENT) పై విశ్వాసమున్నది. పరలోక జీవితంపై ఆసక్తి ఉన్నది. పరలోక జీవితమే శాశ్వత జీవితమట. దానికోసం ఇహలోక సౌఖ్యాలను విడనాడాలట.

మహమ్మదు నమ్మిన దేవుడు కూడా మోసెస్ దేవునివలె తిట్టాడు, శాపాలు పెడ్తాడు, బెదిరిస్తాడు; స్వర్గలోకంలో అన్ని సౌఖ్యాలు చేకూరుస్తానని

ఆశలు చూపుతాడు. అన్యులను, ఇస్లాం పరిభాషలో 'కాఫిరులను' శిక్షిం వలెనని శాసిస్తాడు. అంతటితో ఊరుకోడు. వన్నొక్కడినే నమ్మమంటాడ తనకే దాస్యం చెయ్యమంటాడు. ఇస్లాం మతంలో ప్రార్థనకు ప్రాముఖ్య జాస్తి. మహమ్మదు గగనారోహణచేసి తిరిగి వచ్చేటప్పుడు రోజు యాభై సార్లు దైవ ప్రార్థన చేయటం మంచిదని భావించాడట. కాని భ వంతుని ప్రోత్సాహంతోనే సంఖ్యను యాభై నుండి అయిదుకు తగ్గిం డట. మొదట్లో నమాజు చేసేటప్పుడు జెరూసలేము వైపుకు తిరి ప్రార్థించేవారు ముస్లింలు. తరువాత "ఖిబ్లా"ను మహమ్మదు మక్కా వై మార్చాడు. ఈ సంఘటన యూదులు మహమ్మదుపై కుట్రలు పన్నడ మొదలు పెట్టిన తరువాత జరిగింది. బహుశః తన మతం యొక్క క్రొ తనానికి నిదర్శనంగా మహమ్మదు అలా చేసాడేమో. లేక మక్కా తను పుట్టి పెరిగిన ఊరు – పై అభిమానంచేత అలా చేసాడో! ఏదై ఇపుడు ప్రపంచంలోని ముస్లింలందరూ మక్కావైపు తిరిగి నమా చేస్తారు. ఈ నమాజు అయిదు పర్యాయాలు జరగాలు. సూర్యోదయాని పూర్వం, సూర్యోదయం తర్వాత, పొద్దు తిరిగిన తర్వాత, సాయంత్రప సంధ్యవేళ, రాత్రిపూట ప్రార్థన చేయాలి ప్రతి ముసల్మాను. స్త్రీలక పురుషులకూ ఈ సూత్రం వర్తిస్తుంది. సమష్టిగా ప్రార్థన చేయటాని మసీదుల నిర్మాణం సాగింది. ప్రతి ముస్లిం దేవునికి తను దాసుడన స్పష్టంగా ప్రకటించుకోవాలి. వారికి విధించబడిన కర్తవ్యాలు అయిద

1. అల్లాహ్ తప్ప మరో దేవుడు లేడని, మహమ్మదు చివరి ప్రవక్తయ విశ్వసించాలి.

2. ఐదు వేళల ప్రార్థన చేయాలి.

3. రంజాన్ సందర్భంగా ఉపవాసం చేయాలి పగలు. 40 రోజు ఉపవాసముండుట ఉత్తమం. 30 రోజులు సాగించటం మధ్యమం.

4. తన సంవత్సర ఆదాయంలో 100 కి 2.5 వంతు దానం చెయ్యా దీనిని జకాత్ అంటారు.

5. జీవితంలో ఒక్కసారి అయినా మక్కా యాత్ర (హజ్) చెయ్యా

చివరి రెండు విధులు ఆయా వ్యక్తి యొక్క ఆర్థిక స్తోమతనుబట్టి ఉంటాయి. వాటిని పాటించనంత మాత్రాన దేవుడు ఆ ముస్లిం వ్యక్తిని శిక్షించడన్నమాట. మక్కా యాత్రచేసి వచ్చిన ప్రతి వ్యక్తి తన పేరు ముందు 'హాజీ' అని తగిలించుకుంటాడు. ఇది గౌరవ చిహ్నముగా పరిగ ణించారు ఒకనాడు; ఈనాడు ఆ గౌరవాన్ని వ్యాపార దృష్టితో వాడు కునేవారు లేకపోలేదు. ఇదంతా ఎందుకు చెప్తున్నామంటే ఇస్లాం మతంలో మానవుడు భగవంతునికి దాసానుదాసుడు. బానిసత్వం అమలులో ఉండే రోజుల్లో ఊహించబడిన మతం గనుక అలా చెప్పటం జరిగిందేమో! ముస్లిం భగవంతునికి ఆత్మార్పణ (SURRENDER) చేసుకోవాలి. అది అతని విధ్యుక్త ధర్మం. భగవంతుడు మనిషికి ప్రజ్ఞను ఇచ్చాడు; స్వాతం త్ర్యాన్ని ఇచ్చాడు. నిజమే; కాని దానిని అతడు సద్వినియోగం చేసుకోవాలి. అంటే తన స్వాతంత్ర్యాన్ని దేవునికి ధారపోయాలి; దేవునికి అర్పించాలి. ఒక రకంగా ఆలోచిస్తే ఇది బానిస మతం. అంటే మనిషిలో బానిసత్వ భావనకు ప్రేరేపించేది. ఖురాన్‌లోని దేవునికి మానవునికుండే లక్షణాలు ఆరోపింపబడినాయి. "సమస్త సామ్రాజ్యాధిపతి అయిన భగవంతుడికి కీర్తి కలుగుగాక" (6) "నా స్వహస్తాలతో సృష్టించినది" (38 : 76)- "దయా ళువైన భగవంతుడు. సింహాసనా రూఢుడాయెను" (20 : 5) వంటి వాక్యాలు పైదానికి నిదర్శనాలు. మనిషి భగవంతుడిని మనిషి రూపంలో ఊహించాడు; చీమలు ఊహిస్తే భగవంతుని చీమల రూపంలో ఊహిస్తాయి. ఇదీ వరస. ఇదీ మనో వ్యాపార ధర్మం. దానికి ఇస్లాం అతీతం లేదని మనం నిరూపించవచ్చు.

ఇస్లాం అభివృద్ధి చెందే దశలో ఆ మతంలో కూడ హేతువాద ధోర ణులు రాకపోలేదు. అట్టి శాఖగా "ముతాజిలిజం"ను పేర్కొనవచ్చు. దీనికి క్రీ. శ. 749 తరువాత ప్రభుత్వాదరణ కూడ లభించినది. దాని సూత్రాలు :

1. దైవం ఒకటే.

2. దైవం న్యాయం ప్రసక్తి పెట్టుకోడు. మానవుడు నిర్వహించలేని భారాన్ని భగవంతుడు మనిషిపై మోపడు గనుక మంచి చెడులను తన వివేచనను అనుసరించి మనిషే తెలుసుకోవాలి.

3. పాపం చేసిన మానవుడు విశ్వాసానికీ, అవిశ్వాసానికీ మధ్యలో ఉంటాడు.

4. దైవం శాశ్వతం. కాని దైవ వాక్కు అయిన ఖురాన్ శాశ్వతం కాదు.

5. దైవంలో ధర్మనిరతు వస్తువులు ఉండవలసిన పరిస్థితులు లేకపోవడంవల్ల దృశ్య విజ్ఞానాధారంగా భగవంతుని ఉనికిని రుజువు చేయటానికి గాని, దైవాన్ని దర్శించటంగాని సాధ్యంకాదు.

6. ప్రవక్త స్వర్గారోహణను భౌతిక దృష్టితో చూడరాదు. రాజ్యాధికారాన్ని వాడి ప్రజలను మంచికి పురికొల్పాలనే సిద్ధాంతాన్ని చేపట్టటంవల్ల ఈ శాఖ పతనమయింది. ప్రవక్త జీవితాన్ని అనుసరించి నమ్రభావాన్ని అలవరించుకున్నవారు, మత కర్తవ్యాలలో, నిమగ్నులయి సన్యాసులయిన వారు 'సూఫీలు'గా చలామణీ అయ్యారు. కాని నిజమయిన సూఫీ శరీరాన్ని నిర్లక్ష్యం చెయ్యడు. సామాజిక వ్యాపారాలను నిరసించడు. అన్నింటా భగవంతుని చూస్తాడు. భగవంతుని శక్తిని గమనిస్తాడు. అతని సామీప్యాన్ని, సాన్నిహిత్యాన్ని, సర్వాంతర్యామిత్వాన్ని, అంతర్వర్తిత్వాన్ని అవగాహన చేసుకుంటారు ఈ మార్మికవాదులు (MYSTICS). అయితే వీరికి ఇంత తాత్విక ప్రాతిపదిక ఉన్నా ఆచరణలో ఫకీరులుగా, తంత్రగాళ్ళుగా, గారడీ చేసేవారుగా తయారయ్యారు.

విశ్వాసులందరి మధ్యా సోదరభావాన్ని పెంచిన ఇస్లాంలో కులవ్యవస్థ చోటు చేసుకున్నది కాలక్రమేణ. సున్నీలు, షియాలుగా చీలిపోయారు. మహమ్మదు కుమార్తె ఫతీమా భర్త ఆలీ కాలిఫ్ అయితే అతడిని ప్రత్యర్థులు హత్యచేశారు. ఆలీ అనుయాయులు షియాలయ్యారు. వీరు ఇప్పుడు ఇరాన్‌లో అధిక సంఖ్యలో ఉన్నారు. భారతదేశానికి ఇస్లాం మతానుయాయులుగా వచ్చినవారు తమను అష్రాఫులని, షేక్‌లని, ఖాన్‌లని, పటాన్‌లని పిలుచుకుంటున్నారు. భారతదేశంలో అనేక మంది ఇస్లాంను స్వీకరించారు. వీరందరి మధ్య వివాహ సంబంధాలు ఉండరాదనే నియమం మత సూత్రంగా లేదు. కాని ఆచరణలో అలాంటి పెళ్ళిళ్ళు జరగటం లేదు.

ఇది ఎక్కువగా భారతదేశంలో ఉత్తరాదిన జరుగుతున్నది. దక్షిణాదిన ఈ పట్టింపులు లేవు. భారతదేశంలో అత్యధిక సంఖ్యాకులు హిందువులు కనుక వారి దురాచారమయిన కులతత్వం ఈ దేశంలో నెలకొన్న ఇతర మతాలవారికీ ప్రాకింది. ఇది కులవ్యవస్థలో ఇమిడిఉన్న దురాచారము అనక తప్పదు.

మహమ్మదు ఆచరణ (సున్నా) ఆదర్శ ప్రాయంగా ముస్లింలు పరిగణించటంతో అనేక అసంబద్ధాలు, చిక్కులు వచ్చి పడ్తున్నాయి అనేక మతాలున్న మన దేశంలాంటి దేశాలలో. వివాహాదులకు మేళతాళాలు పెట్తారు ముస్లింలు. ఊరేగింపులు చేస్తారు. కాని మసీదు ముందు మేళం వాయించరు. ఇతరులు వాయిస్తే కొట్లాటలు జరుగుతాయి. కారణం ఆలోచిస్తే మహమ్మదు జీవితంలో ఒక కథ కనిపిస్తుంది. ఆయన మశీదులో ప్రసంగిస్తుండగా మేళతాళాలతో ఒక ఊరేగింపు వచ్చిందట. ఎవరో కొద్ది మంది తప్ప "విశ్వాసులందరూ" లేచి ఊరేగింపు చూడ్డానికి బయటికి వెళ్ళి పోయారట. అప్పటి నుండి మశీదు ముందు మేళతాళాలను వాయించడం నిషేధించబడింది. ఇలా అనేక విషయాలు ఆయన జీవిత గాధల నుండి పుట్టినవే. పందియెడ ద్వేషము, ఊసరవెల్లి పై క్రౌర్యం ఇలాంటివే. మహమ్మదు ప్రవక్త కావడం తుది ప్రవక్త కావడం ఈ అరిష్టాలకు మూలం.

మహమ్మదు ఆలోచనా పరుడు. కనుక సందర్భాన్ని బట్టి తనకు అనుకూలంగా అనేక నియమాలను ఏర్పరిచాడు. స్త్రీలపై వ్యభిచారనేరము ఆరోపించడానికి కావలసిన సాక్షుల సంఖ్య, ప్రవక్త భార్యలను తదితరులు వివాహమాడరాదనే సూత్రం, ఏక కాలంలో నల్గురు భార్యలకన్న ఎక్కువ మంది ఉండరాదనే నియమం తనకు వర్తించక పోవడం ఇలాంటివన్ని ఆయన జీవితం నుండి ఉదాహరణలుగా మనం తీసుకోవచ్చు.

"కాబా" దేవాలయంలో పూజలందుకునేది ఒక నల్ల బండరాయి. దానిని మోషే పూజించాడని కథ. మరి మక్కాకుపోయి ఆ కాబాను దర్శించటం ఎందుకు ? ఇది ఒక పద్ధతి విగ్రహారాధన కాదా ? ఈ సంశయాలు పోవాలంటే ఆ కాలపు పరిస్థితులను గమనించాలి. అరేబియాలోని తెగలన్నీ మక్కాలోని కాబా దర్శనంకోసం హజ్ యాత్ర చేస్తాయి. ఒక్క

సారిగా దానిని కాదంటే తన మతం వ్యాప్తి చెందదు. కనుక కాబా దేః
లయంలోని దేవతా విగ్రహాల ఉనికిపై దాడి చేశాడు మహమ్మదు. మకా
విజయం తర్వాత వాటిని తొలగించాడు. కాని హజ్‌యాత్రను నిరసించట
అతనికి అలవికాని పని అయింది. ఏకేశ్వరోపాసన పేరుతో కాబా దర్శనాని
సమర్థించుకుంటున్నారు ముస్లింలు. ఈ సందర్భంలో ఉటంకించవలసి
మరో విషయం సాధువుల, మహాత్ముల దర్గాలు. విగ్రహారాధన నిరసిం
ముసల్మానులు సాధువులు, మహాత్ములు సమాధి చేయబడిన ప్రాంతాలః
దివ్య స్థలాలుగా ఎంచినప్పటికీ పూజాపునస్కారాలు చేస్తున్నారు. విగ్రః
లను కాదని శవాలను పూజించటం ఏ మంత వివేకమో! ఏ మతమయినః
బహుళ వ్యాప్తి చెందినపుడు ఆయా దేశాలలోని అలవాట్లు, ఆచారాః
దానిని కూడా ప్రభావితం చేస్తాయి ప్రత్యక్షంగానో, పరోక్షంగానో. అ
జరిగింది ఇస్లాం పట్ల కూడా.

ఇస్లాం మతంలో సంస్కరణకు అవకాశం ఉందా? హిందూమతాన్ని
ఆచారాలను సరిదిద్దటానికి భావవికాసోద్యమ మూలపురుషుడుగా రాజారాః
మోహనరాయ్ అవతరించినట్లుగా ముస్లిం సమాజంలో మహత్తర వ్య_
ఉద్భవించగలడా అనే ప్రశ్న అనేక మందిని ఇప్పటికీ కలవర పరుస్తూః
వున్నది. మొగలాయీ సామ్రాజ్య పతనానంతరం బ్రిటిషు ప్రభుత్వం
ద్వేషం పెంచుకుని ముసల్మానులు ఇంగ్లీషువారికి, వారి భాషకు దూరంగ
ఉన్నారు. ఆ సమయంలో సయ్యద్ అహ్మద్‌ఖాన్ (1817-90) అలిఘ
రులో ఆంగ్లో ఓరియంటల్ కాలేజీని స్థాపించాడు. ముస్లింలకు ఇంగ్లీష
విద్య నేర్పించటం, ఇస్లాం సూత్రాలను హేతుబద్ధంగా అవగాహన చేస
కొనుట ఈ రెండూ ఆ కాలేజీ లక్ష్యాలు. మొదట్లో వారి మాటలు, చేతల
స్వేచ్ఛా ప్రియులలో, సత్యాన్వేషకులలో ఎంతో ఆశను రేకెత్తించాయి.
కాని తర్వాత అది అలీఘరు విశ్వవిద్యాలయంగా మారి ముస్లిం సనాతః
త్వానికి కూడలి అయింది. ముస్లింలను, హిందువులను వేరుచేసింది.
ఈ పరిణామం శోచనీయంగా కన్పడినా తీవ్రంగా ఆలోచిస్తే ఇది అనివార్యః
మనే భావన కలుగుతుంది. ఇటీవల ఖుర్‌ఆన్‌లోని ప్రవచనాలను హేతు
బద్ధంగా సమర్థించే ప్రయత్నాలు విపరీతంగా జరుగుతున్నాయి. ఖుర్‌ఆన్
లోని సార్వకాలిక సత్యాలనే అనుసరించాలనే వారు లేకపోలేదు.

ప్రముఖ గ్రంథకర్త అమీర్ అలీ మొదలైనవారు ఆ కోవకు చెందినవారు. అలాకాక ఖుర్ఆన్‌లోని అన్ని విషయాలను తు. చ. తప్పకుండా పాటించాలని, అనుసరించాలని మౌలానా మౌదూది లాంటి వాళ్ళు రెండవకోవవారు. భారతదేశంలోని జమాఅతె ఇస్లామీ సంస్థ ముస్లిం సంప్రదాయాన్ని స్థిరంగా నెలకొల్పే ప్రయత్నం అమోఘంగా చేస్తూనే వున్నది. ఇటీవల ప్రపంచమంతటా క్రైస్తవంలో, ఇస్లాములో, హిందూమతంలో కరుడుకట్టిన సనాతనత్వం (FUNDAMENTALISM) ప్రబలుతున్నది. ప్రపంచానికి ఈ ఉద్యమాలు ముప్పుతెచ్చి పెడ్తాయి వాటిని నిరోధించకపోతే అంధ. విశ్వాసం ప్రాతిపదికగా ఉండటమే. ఆ ఉద్యమాలలోని చెడుగుగా మనం పేర్కొనక తప్పదు.

ముస్లింలు అధిక సంఖ్యాకులుగా ఉన్న పెక్కు దేశాలలో ముస్లిం సామాజిక సూత్రాలను- బహుభార్యాత్వము, విడాకులు, మనవర్తి, పిల్లల సంరక్షత్వంలాంటి విషయాలలో-కొద్దోగొప్పో మారుస్తున్నారు. ట్యునీసియా, టర్కీ, ఈజిప్టులాంటి దేశాలలో గుణాత్మకమయిన మార్పులు వస్తే పాకిస్తాను, ఇండొనీషియా లాంటిదేశాలలో కొద్దిపాటి సవరణలు వచ్చాయి. 1939 సంవత్సరం నుండి ఏ సవరణ లేకుండా ఉన్నది ఒక్క భారతదేశంలోనే అనేది గమనార్హం. కాగా మొదటిసారిగా ముస్లిం స్త్రీలకు కోర్టులో దావా వేయుటం ద్వారా విడాకులుపొందేహక్కును 1939 ముస్లిం లా సవరణ చట్టం ప్రసాదించింది. అంతే అంతటితో ఆగిపోయింది సంస్కరణల ప్రయత్నం. దీనికి కారణాలు అనేకం. (1) రాజకీయం. భారతదేశం రెండుగా అంటే పాకిస్తానుగా, ఇండియాగా చీలిపోవడంతో ఇండియాలో ముస్లింలు శాశ్వతంగా అల్ప సంఖ్యాకులుగా ఉండి పోయారు. తమ సంస్కృతి రక్షణ పేరుతో ఉలేమాలు, మౌల్వీలు ఏ మాత్రపు మార్పును సహించలేని స్థితి కలిగింది. (2) ఇస్లాం సామాజిక వ్యవస్థ నిర్మాణం యొక్క ప్రత్యేకత వల్ల సంస్కరణ వాదులు దానిలోనుండి ఉద్భవించటం కష్టతరమేకాక అసాధ్యమయింది. (3) పాశ్చాత్య సంస్కృతి ప్రభావానికి, ఆధునిక విజ్ఞానానికి దగ్గరయిన కొలదిమంది ముస్లింలు సంకల్పబలంలేకనో, లేక అశక్తతవల్లనో తమ సమాజాన్ని ప్రభావితం చేయలేక పోయారు. మార్పు కోసం అలజడులు జరగలేదు. (4) స్వరాజ్యానికి పూర్వం అంటే

1947 కు పూర్వం భారతదేశ మతాలను మన్నిస్తామనే విక్టోరియా ప్రకటనను ఉటంకిస్తూ బ్రిటిషువారు ముస్లిం సామాజిక జీవిత శాసనం ద్వారా సంస్కరించటానికి పూనుకోక పోవటం మరో మ విషయం. (5) ముస్లింలలో అధిక సంఖ్యాకులు నిరక్షరాస్యులు కా కూడా దానికి దోహదం చేసింది. అందులో ముస్లిం స్త్రీలలో విద్యావ్యా చాల తక్కువగా ఉండటం. వారికి సామాజిక స్పృహ లోపించటం ఏ మార్పుకైనా వారికి చాలా భయం. (6) రాజకీయ కారణాలను పు రించుకొని వెనుకబడిఉన్న అరేబియాదేశపు ముస్లిం రాజ్యాలు ము మత ప్రచారం పేరుతో సనాతన ముస్లిం శక్తులను బలపరచడం క జరిగింది.

దేశ పరిస్థితులు మారుతూఉన్నాయి. అన్ని మతాలవారూ సామాజిక వ్యవస్థను మార్చుకుంటున్నారు. ఖచ్చితంగా చెప్పాలంటే మ మనిషికి దైవానికి ఉన్న సంబంధాన్ని నిర్దేశించాలి. అంతేకాని లౌ వ్యవహారాలను శాసించటం తగదు. ఒక దేశంలోని ప్రజలందరికీ మానవ సూత్రాలను అనుసరించి ఒకే ఒక వ్యవహార సంహిత ఏర్పడ అంతవరకు ఒక మతం వారు మరొక మతం వారిని అన్యులని, కాఫిరు యవనులని పేర్కొని ద్వేషం పెంచుకుంటారు. అలాంటి భావాలు పెర తున్నపుడు సహజీవనం అసాధ్యమవుతుంది. "పవిత్ర యుద్ధాల పేరు మత గురువులు తమ అనుయాయులను ఇతరులపై ఎగసన తోస్తా దాంతో మత కలహాలు, కొట్లాటలు, హత్యలు, దోపిడీలు, గృహదహనా మానభంగాలు, సజీవ దహనాలు పెచ్చుపెరుగుతయి; ఇది మన దేశా కాక ప్రపంచానికి కూడ ప్రమాదకారిగా పరిణమించగల పరిస్థితి. దైవం విశ్వాసం కలిగి ఉండడం తప్పా, ఒప్పా అనేది వేరు విషయం. ప వ్యక్తి తనుగా నిర్ణయించుకోవలసిన విషయం. తన ఇచ్ఛవచ్చిన తన ఇష్టదైవాన్ని - ఇతరులకు ఇబ్బంది, కష్టము, బాధ, అపాయం-ఏ విధంగా ధ్యానించుకోవచ్చు, ప్రార్థించనూవచ్చు; ఆరాధించవచ్చు. పూర్తిగా వ్యక్తిగత విషయంగా మాత్రమే ఉండాలి. అలా రాజ్యాని మతాన్ని వేరుగా చూడగల దృష్టి దేశప్రజలకు కల్గిననాడు మన దే పురోగమిస్తుందనుటలో సందేహం లేదు.

ఇస్లాం మతం స్త్రీలకు ఏ హోదాను ఇచ్చిందో, వారికి ఏ బాధ్యతలు, హక్కులు కేటాయించిందో, వారికి ఎలాంటి వెసులుబాట్లు, సౌకర్యాలు సమకూర్చిందో, వారి ఇక్కట్లను ఎంత వరకు తొలగించ గలిగిందో అధ్యయనం చేయుటం భారత మహిళోద్యమ కార్యకర్తలకే కాక సమస్తనారీలోకానికి అత్యవసరం. అందుకే ఈ చిరుపొత్తంలో ముస్లిం స్త్రీల స్థాయి, స్థానం గురించి, ముఖ్యమైన సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో వారి పరిస్థితి ఎలా వున్నదో వివరించ పూనుకోవడం జరిగింది.

# 2. స్త్రీల హోదా

ఏ దేశంలోనైనా, ఏ కాలంలోనైనా స్త్రీల హోదా ఆయా స: పరిణామ దశనుబట్టి ఉంటుందని అభిజ్ఞుల అభిప్రాయం. నాగలితో : సాయం చేసేచోట పురుషులు వ్యవసాయం సాగిస్తారని అందువల్ల అల సమాజంలో పురుషాధిక్యత ఉంటుందని, అలాగే యురేషియా, ఆసి లలో మగవారి పెత్తనం సాగే సమాజాలు ఉన్నాయని ఒక వర్గంవారి ప్రాయం. పారతో (HOE) వ్యయసాయం జరిగే ప్రాంతాలలో అ ఆఫ్రికా ఖండంలో స్త్రీలకు పురుషులతోపాటు సమానహోదా ఉంటున్న సిద్ధాంతీకరించడం జరిగింది. (చూడుము GOODAY PRODUCT & REPRODUCTION 1976 Quoted in "FROGS in a WELL-In women in Purdah" by PATRICIA JEFFERY, Vikas 1979).

స్త్రీలు విత్తనాలు చల్లి వ్యవసాయం సాగించే ప్రాంతాలలో స్త్రీ ఎక్కువ స్వేచ్ఛ ఉంటుందని మరో సిద్ధాంతం. అందువల్లనే ఇండియ: కొండజాతుల్లో స్త్రీలకు ఎక్కువ స్వేచ్ఛ ఉంటున్నదని వ్యాఖ్య. అ వ్యవసాయ రంగంలో స్త్రీలు ప్రాధాన్యత వహించే ప్రాంతాలలో పరిస్థితి మెరుగుగా ఉంటుందని భావం - బహుభార్యాత్వం, కన్యాశుల్ కొంతగా కొంత స్త్రీలకు స్వేచ్ఛ, ఆర్థిక స్వాతంత్ర్యం ఉంటాయని ఎ బోస్ రప్ అనే గ్రంధ రచయిత (Women's Role in Econon Development 1970) భావప్రకటన చేశారు.

చేపలు, కందమూలాలు ఆహారంగా సంపాదించుకొని బ్రతికే రో స్త్రీలు పురుషులతోపాటు సైపుణ్యాన్ని ప్రదర్శిస్తారు కనుక వారి హో పెరుగుతుందని వేటద్వారా ఆహార సముపార్జన చేసుకునే సమాజాలలో, పశుపాలన చేసుకుని జీవితం సాగించే సమాజాలలోను స్త్రీల హో తగ్గుతుందని వెస్టర్ మార్కు అనే సామాజిక శాస్త్రజ్ఞుని సిద్ధాంతం.

ఇస్లాం మతం ఉద్భవించిన అరేబియా ఎడారి ప్రాంతమయి ఎ వగా వ్యాపారం మీద ఆధారపడిన దేశం. ఒంటెలపై సామాన్లు వేసు

వర్తకులు ఇతర దేశాలకు వెళ్ళి వస్తువుల క్రియ విక్రియాలు చేసే సమాజం. తెగల సమాజం. బానిస వ్యవస్థ ఉన్న సమాజం. ఆ సంఘంలో స్త్రీ ప్రాణం గల వస్తువు. ఆ స్థితినుండి ఆమెకు మరి కొంచెం మెరుగయిన హోదాను కల్పించాడు మహమ్మదు. ఆమెను ద్వితీయ శ్రేణి మానవిగా పరిగణించాడు. ఆమెకు పురుషులతోపాటు సరిసమాన హోదా కల్పించ లేక పోయాడు. వారికి అనేకవిధులు, బాధ్యతలు విధించాడు.

“పురుషులు స్త్రీలకు సంరక్షకులు, అధికారులు (ఖవ్వామ్). అల్లాహ్ వారిలో ఒకరికొకరిపై ఆధిక్యతను ప్రసాదించినందుకు, ఇంకా పురుషులు తమ సంపదను వారికొరకు ఖర్చుచేస్తున్నందుకు. సుగుణవంతులైన స్త్రీలు విధేయతా స్వభావులు. మగవారు లేనప్పుడు అల్లాహ్ రక్షణలో ఉంటూ వారి హక్కుల్ని కాపాడేవారు. తిరగబడతారనే భయం మీకు ఏ స్త్రీల విషయంలోనైతే కలుగుతుందో వారికి నచ్చ జెప్పండి, పడక గదుల్లో వారికి దూరంగా ఉండండి, ఇంకా కొట్టండి. తరువాత వారు మీకు విధేయులైతే అకారణంగా వారిని వేధించటానికి సాకులు వెతక్కండి.” (ఖురాన్: సురా ‘అన్‌నిసా’ 4-34, 35 ఆయతులు పుట 229 దివ్య ఖురాన్ తెలుగు ఇస్లామిక్ పబ్లికేషన్స్, హైదరాబాద్). ఋతుస్రావపు రోజుల్లో స్త్రీ సంగమాన్ని నిషేధిస్తూ చెప్పిన వాక్యాలలో “వారు ‘స్త్రీలు’ పరిశుద్ధులు అయిన తరువాత, అల్లాహ్ ఆదేశించిన విధంగా మీరు వారి వద్దకు పోవచ్చు .... మీ స్త్రీలు మీ యొక్క సేద్యపు భూములు. మీ పొలాలకు మీరు కోరిన విధంగా పోవుటకు మీకు అధికారం ఉంది....” (‘అల్‌బఖర’ సురా 2-222, 223).

“మగవారికి మహిళలపై ఎలాంటి హక్కులైతే ఉన్నయో, అలాంటి హక్కులే ధర్మంప్రకారం మహిళలకు కూడ ఉన్నాయి. కాని పురుషులకు స్త్రీలపై కొంచెం ఆధిక్యత కలదు. అందరిపై అల్లాహ్‌కు ఆధిక్యత కలదు.” (“అల్‌బఖర” సురా 2-228)

“స్త్రీలు, సంతానం, వెండి, బంగారు రాసులు, మేలుజాతి గుర్రాలు, పశువులు, సేద్యపు భూముల వంటి వ్యామోహాల ప్రేమ ఆకర్షవంతం చెయ్య

బడింది. కాని ఇవన్నీ అనిత్యమైన ఐహిక జీవన సంపదలు మాత్ర
అసలైన ఉత్తమ నివాసం అల్లాహ్‌వద్ద ఉన్నదే - చెప్పండి. వీటి
ప్రశస్తమైనదేదో నేను మీకు తెలిపేదా ? భయభక్తులు కలవారి క
వారి ప్రభువువద్ద ఉద్యానవనాలు ఉన్నయ్. వాటి క్రిందుగా కాల
ప్రవహిస్తూ ఉంటాయి. అక్కడ వారికి శాశ్వత జీవితం లభిస్తుంది. ప
భార్యల సాంగత్యం లభిస్తుంది." (సురా "అలి ఇమ్రాన్." 3-14

దీనినిబట్టి తేలిన విషయాలు :

1. స్త్రీ పురుషులందరూ అల్లాహ్‌దాసులు.
2. స్త్రీలు పురుషుల ఆధిక్యానికి లోబడి ఉండాలి.
3. లైంగిక జీవితము విషయంలో పురుషునికి స్వేచ్ఛ ఉన్న
   అతను కోరితే విధిగా అంగీకరించాలి.
4. భార్యను శిక్షించటానికి భర్తకు అధికారం ఉన్నది.
5. భార్యను పోషించేవాడు కనుక భర్తకు ఆధిక్యత వు
   అతని ఆజ్ఞ ఆమె పాటించాలి.
6. స్త్రీలు వ్యామోహాన్ని రేకెత్తించే వస్తువులతో సమానం.
   వారిని కనిపెట్టి వుండాలి.
7. స్వర్గంలో పురుషులకు పవిత్ర భార్యలు లభిస్తారు. (పవిత్ర భర్తలు లభిస్తారని చెప్పలేదు సుమండీ.)
8. స్త్రీలు సర్వదా సంరక్షణలో ఉండవలసినవారే.

ఇలాంటి సూత్రాలను 'ప్రవచించిన' మహమ్మదును ఈ కా
విశ్వమానవ హక్కుల ప్రకటనను సభ్యతకల దేశాలు ఆమో
ఈ రోజులో, చంద్రుణ్ణి గోళంగా గుర్తించి, చంద్రుడి నెత్తిపై
నప్పుడు మనం ఎందుకు అనుసరించాలి ? ఎలా ఆమోదించాలి ?
పట్టుకొని వ్రేలాడేవారు మధ్యయుగపు మనస్తత్వంతో కొట్టుమిట్టా
నని గ్రహించక తప్పదు. మహమ్మదు వాడిన తర్కం నిరుపయో
తేలటం లేదా ? భార్యలుగా ఉన్న స్త్రీలు తమ స్వశక్తితో సంపా
కుంటూ ఆర్థిక స్తోమతు కలిగి ఉన్న ఈ శతాబ్దంలో 'ప్రవక్త'వాడ

హూష్‌కాకీ అంటూ ఎగిరిపోదా ? ఆ వాదననే అంగీకరిస్తే భార్యలచేత పోషింపబడే పురుషులు భార్యలకు విధేయులుగా ఉండాల్సిందే కదా ! వాస్తవానికి స్త్రీ పురుషులలో ఎవరూ ఎవరికీ లోబడి వుండనవసరం లేదు. ఇరువురూ సమానులు. సమాన హోదాతో పరస్పర గౌరవంతో వ్యవహరించుకోవటం జరగాలి.

స్త్రీలు వచ్చినపుడు మహమ్మదు లేచినిలబడేవాడని చెప్తారు. ముస్లిం పురుషులు తమ భార్యలను "జీ" (అండీ) అని సంభోధిస్తారని వింటున్నాం. అంతవరకూ మంచిదే. కాని సమగ్రంగా చూస్తే, సమ్యక్ దృక్పథంతో చూస్తే ముసల్మాను పురుషులు స్త్రీలను చిన్నచూపు చూస్తారనేది నగ్నసత్యం.

# 3. వివాహము : ఆచారపరమైన విధులు

ఇంచుమించుగా అన్నిమతాలు స్త్రీలకు వివాహాన్ని ఒక
సంస్కారంగా నిర్ణయించాయి. ముసల్మాను మతంలో వివాహం స్త్రీ
షుల మధ్య ఒక ఒడంబడిక (ఖరారు). బాల్య వివాహం నిషేధిం
లేదు. సంరక్షకుడు బాలికను పురుషునికిచ్చి వివాహం చేయవచ్చు
ఆమె వ్యక్తురాలయిన తర్వాత, 15 సంవత్సరములు నిండిన తరువాత
తన భర్తతో దాంపత్య జీవితం ప్రారంభించక ముందు ఈ వివాహ
కాదని రద్దు చేయవచ్చు. ఇది అనాడు అభ్యుదయకరమైన హక్కు
పరిగణించవచ్చు. 1978 తర్వాత వరునికి 21 సంవత్సరాలు నిండాలి,
వుకు 18 సంవత్సరాలు నిండాలి అనే శాసనం అమలులోకి వచ్చింది.

ఇస్లాం మత స్థాపనకు పూర్వం వివాహానికి వావివరుసల పట్ల
చాల తక్కువగా ఉండేది. ఉదాహరణకు ఒక వ్యక్తి చనిపోతే, అ
అనేక మంది భార్యలుంటే, అతని కుమారుడు తన తల్లిని తప్ప తరి
వారిని అంటే సవతి తల్లులను తన భార్యలుగా స్వీకరించే ఆచ
ఉండేది. మహమ్మదు దానిని 'హరాము' (నిషేధం) చేశాడు. "అన్ని
సురాలో 4-23, 24 అయతులలో ఈ విషయం స్పష్టీకరించబడింది.

"మీ కొరకు 'హరాము' చెయ్యబడ్డారు : మీ తల్లులు, కుమార్తె
సోదరీమణులు, మీ తండ్రి సోదరీమణులు, తల్లి సోదరీమణులు, మీ
రుల కుమార్తెలు, మీ సోదరీమణుల కుమార్తెలు, మీకు పాలిచ్చిన తల్లు
మీతోపాటు పాలు తాగిన సోదరీమణులు, మీ భార్యల తల్లులు, మీ భా
కుమార్తెలు, ఎవరైతే మీ సంరక్షణలో పెరిగారో/-అంటే మీరు సంభోగిం
భార్యల కుమార్తెలు: అయితే ఒక వేళ (కేవలం వివాహం అం
సంభోగించడం జరిగి ఉండకపోతే (వారికి విడాకులిచ్చి వారి కుమ
లను వివాహమాడటం) మీకు దోషంకాదు- మీ జఘనం నుండి ప
మీ కుమారుల భార్యలు, ఇంకా ఏక కాలంలో ఇద్దరు సోదరీమణుల్ని క
భార్యలుగా ఉండటం కూడా నిషిద్ధం (హరామ్) చెయ్యబడింది. పూ

జరిగిందేదో జరిగిపోయింది. అల్లాహ్ క్షమించేవాడు కరుణించేవాడూను. ఇంకా ఇతరుల వివాహబంధంలో వుండే స్త్రీల కూడా మీకు హరామ్. మీ చేతికి (యుద్ధంలో) లభించిన స్త్రీలు తప్ప. ఇది అల్లాహ శాసనం. దీనిని మీరు విధిగా పాటించాలి".

పిల్లలను దత్తు చేసుకోవటం అనేది ఇస్లాంలో లేదు (33-4). కనుక పెంపుడు కుమారుని భార్యను ఏ పురుషుడైనా వివాహం చేసుకోవచ్చునన్న మాట. మహమ్మదు వద్ద ఒక బానిస ఉండేవాడు. అతని పేరు జయ్యాద్. అతనిని కుమారునిలా పెంచాడు. అతనికి ఒక అమ్మాయిని ఇచ్చి పెండ్లి చేశాడు. వారి దాంపత్య జీవితం దుఃఖ భాజనమయింది. అంత జయ్యాద్ చేత ఆమెకు విడాకులిప్పించి మహమ్మదు ఆమెను-జీనాబ్‌ను-వివాహ మాడాడు. దీనిని సురా 33-37 ఆయత్‌లో సమర్థించుకున్నాడు. అందువలన జఘనంలోనుండి పుట్టిన కుమారుని భార్యను మాత్రమే వివాహమాడరాదని శాసించాడు. ఇది మహమ్మదు తెలివితేటలకు నిదర్శనం కావచ్చును. కాని అరాజకవ్యవస్థలో ఉన్న అరేబియాదేశ సమాజాన్ని సంస్కరించిన ఘనత మహమ్మదుది.

అతడు ఏర్పరచిన వివాహవ్యవస్థ పురుషులకు అనుకూలంగా ఉన్నా, వివాహ వ్యవస్థ ప్రాశస్త్యాన్ని నొక్కి చెప్పాడు. "విశృంఖల కామ క్రీడ లకు ఒడికట్టరాదు" అని 4వ సురా 24-25 ఆయతులలోనే చెప్పాడు. ఎవరికైనా వివాహానికి ముస్లిం వనితలభ్యం కాకపోతే ముస్లింలైన బానిస స్త్రీలలో ఎవరినైనా వివాహం చేసుకోమన్నాడు. ఇస్లాం మతాన్ని అంగీక రించిన బానిస స్త్రీ మతాన్ని స్వీకరించని కులీన స్త్రీ కన్న ఎంతో మేలు. అని 2-221 లో చెప్పబడింది.

**వితంతు వివాహం :–** సనాతన హిందూమతం విధించిన వైధవ్యాన్ని స్త్రీలపై ఇస్లాం విధించలేదు. 1856 బ్రిటీషువారి ధర్మమా అని హిందూ వితంతు వివాహశాసనం వచ్చింది. అలాంటి అవసరం ఇస్లాంకు లేదు. వితం తువు, ఎవరి సమ్మతితో నిమిత్తం లేకుండా, స్వేచ్ఛగా తన ఇచ్ఛ వచ్చిన పురుషుని వివాహమాడవచ్చు ముసల్మాను మత ధర్మం ప్రకారం.

72549

మహమ్మదు ఖదీజా అనే వితంతువును వివాహమాడి సుమారు 25 సంవ
రాలు ఏకపత్నీవ్రతుడుగా ఉన్నాడు. ఆమె క్రీ. శ. 619 లో చని
యింది. తరువాత మహమ్మదు పది మంది స్త్రీలను వివాహమాడా
అందులో 8 మంది విధవలు, ఇరువురు కన్యలు. అనాధ స్త్రీలను అనేకమ
సంరక్షకులైన పురుషులు, ఇస్లాం మతవ్యాప్తికి పూర్వం, దుర్మార్గంగా వ
కునేవారు. ఆ పద్ధతిని నిరసించాడు మహమ్మదు. "అన్‌నిసా" 48-
సురాలో అనాధుల ప్రసక్తి ఉంది.

"అనాధల ఆస్తిని వారికి వాపసు ఇవ్వండి." (4-2)

"అనాధలకు న్యాయం కలుగజేయలేమని మీకు భయం కలిగి
మీకునచ్చిన స్త్రీలను ఇద్దరేసిగాని, ముగ్గురేసిగాని, నలుగురేసి
వివాహం చేసుకోండి. అయితే వారితో న్యాయంగా వ్యవహరించలే
సంశయం మీకుంటే అప్పుడు ఒకామెనే చేసుకోండి. లేదా మీ స్వాధీ
లోకి వచ్చిన స్త్రీలను దాంపత్యంలోకి తీసుకోండి. అన్యాయానికి దూరం
ఉండేందుకు ఇది అత్యుత్తమ మార్గం." (4-3.)

"అనాధలు పెళ్ళి ఈడుకు వచ్చేవరకు వారిని పరీక్షిస్తూ వుండం
వారు యోగ్యులయ్యారని మీరు భావించినపుడు వారి ఆస్థివారికి అ
చెప్పండి. (ఖురాను 4-6)

ఆనాడు యుద్ధాలు జరిగేవి కదా! అనేక మంది పురుషులు
పోయేవారు. వారి భార్యలు అనాధలయితే వారి రక్షణకోసం ఈ నియ
లను ఏర్పరిచాడు మహమ్మదు.

మహర్ (ఓలి) : ఇస్లాంకు పూర్వం ఓలి పద్ధతి ఉండేది. హిం
వులలో ఒకనాడు కన్యాశుల్కమున్నట్లే అక్కడా సాగింది. ఆ శు
ధనాన్ని వధువు తండ్రి తీసుకునేవాడు. అది వధువుకు దక్కేది కా
ఆ ధనం ఆమెకే చెందాలని మహమ్మదు కట్టడి చేశాడు. ఇది గొప్ప చర్య
మనం అభివర్ణించవచ్చు.

మహర్ చెల్లించటం భర్తకు ముఖ్య విధిగా మహమ్మదు పేర్కొన్నాడు. ఆ అంశాన్ని పదే పదే నొక్కి చెప్పడం జరిగింది. బానిస స్త్రీని వివాహం చేసుకున్నా మహర్ చెల్లించమన్నాడు. (ఖురాన్ 4-24, 25)

"మీరు ముట్టుకోక పూర్వమే మీ స్త్రీలకు విడాకులిస్తే ఒక వేళ అప్పటికేవారి మహర్ నిర్ణయింపబడితే అప్పుడు సగం మహరును చెల్లించవలసి వుంటుంది." (2-236, 237) వివాహం ఒప్పందం కనుక కొంత ధనం తీసుకోటానికి అంగీకరించి స్త్రీ పురుషుడి ఆధీనంలోకి పోతున్నది. ఇస్లాం రాజ్యస్థాపనకుపూర్వం ఆమె తండ్రి ఆమెను విక్రయించేవాడు; ఇపుడు ఆమె తనను విక్రియించుకుంటున్నది. అరేబియా బేహారుల క్రియ విక్రియాల భాషలో ఇది సమ్మతం కావచ్చును కాని నేడు ఇది ఆమోదయోగ్యం కానే కాదు.

మహమ్మదు ఎంత సద్బుద్ధితో శాసించినా ఒక పొరపాటు జరిగింది. "స్త్రీ ఉదారబుద్ధితో వ్యవహరించి (మహర్‌ను క్షమించి విడిచిపెట్టి) నట్లయితే లేక నికాహ్ అధికారం కలిగి ఉన్న పురుషుడు ఔదార్యం వ్యక్తంచేసి (పూర్తిగా మహర్ చెల్లించి) నట్లయితే అది అభ్యంతరకరం కాదు......" అని అదే ఆయతులో చెప్పబడింది. ఇలాంటి ఏర్పాటే కాపురం చేసిన స్త్రీ విషయంలోనూ జరిగింది. తనకు రావలసిన మహర్‌ను ఆమె ఔదార్యంతో వదులుకోవచ్చును. ఈ పద్ధతివల్ల వచ్చిన పరిణామాలను అధ్యయనం చేయుటం ఆసక్తిదాయకం. మహర్ రెండురకాలు - మహర్ ముూజ్జల్ (PROMPT DOWER) మహర్ మువజ్జల్ (DEFERRED DOWER). ఆమె కోరినపుడు చెల్లించవలసినది మొదటిది. విడాకులవల్లగాని భర్త మరణంవల్లగాని వివాహం రద్దు అయినపుడు చెల్లించవలసినది రెండవది. పది దిర్హాములు (అరేబియా నాణెము)కు మహర్ తగ్గరాదు. ఎంతయినా ఉండవచ్చును. తెలుగునాట 125, 250, 525, ఇలా 5250 రూపాయల వరకూ మహర్ చలామణీలో ఉంటున్నది. భర్తకు విడాకులిచ్చే అధికార ఏక పక్షంగా ఇస్లాం మతంలో (తలాక్ ద్వారా) ఉన్నది కనుక ఈ మహర్ ఎక్కువగా ఉంటే భర్త త్వరపడి భార్యకు విడాకులివ్వజాలడని కొందరు వాదించవచ్చు. సిద్ధాంతరీత్యా ఇది సరిగానే కన్పట్టుతుంది. కాని ఆచరణలో ఇది వక్రీకరించింది. కారణాలు ఒకటి కాదు అనేకం.

1. పరిహారం (CONSIDERATION) లేక ప్రతిఫలం లేకుండ భార్య మహరును వదులుకోవచ్చును. శోభనపు గదిలోకి వెళ్ళేముం వధువుచేత మహరును వదులుకున్నట్లు వ్రాయిస్తున్నారు ఆమె అత్త, అ బిడ్డలు. కాకపోయినా సంతానం కలిగిన తర్వాత ఏ భార్య తన సంతాన రక్షణను పోషణను విస్మరించి ఆ కొద్దిపాటి మహరును అడుగుతుంది ఆమె అడగటం లేదు. ఎక్కడో ఒకచోట పది లక్షల కుటుంబాల కొక మహరును భర్త దగ్గర వసూలు చేయడం జరుగుతున్నది.

2. పురుషుడు ఏకకాలంలో నలుగురు భార్యలను కలిగి ఉం వచ్చు. కనుక మరొక స్త్రీని వివాహమాడి ఆమెతో కులుకుతూ మొ భార్యను బాధించవచ్చును; ఆమెకు విడాకులివ్వ నిరాకరించవచ్చు 1939 చట్టం ప్రకారం ఆమె విడాకులను కోర్టుద్వారా పొందవచ్చును. క అది వ్యయప్రయాసలతో కూడిన పని. కనుక ఆమె మహరును వదులుక (పరిస్థితుల వత్తిడివల్ల) భర్తచేత 'తలాక్' (విడాకులు) పొందుతు ఇది వాస్తవంగా అనేక కుటుంబాలలో జరుగుతున్న మామూలు సంఘట

3. మహర్ మొత్తాన్ని లాంఛన ప్రాయంగా తక్కువగా నిర్ణయి చటం జరుగుతున్నది. ఇలా మహరు ఏర్పాటువల్ల ఆచరణలో ఏమీ లాభ కలగటం లేదు. పురుషుడి నిర్నిబంధ అధికారానికి నిరంకుశత్వానికి ఇ అడ్డుగోడగా ఉండటం లేదు.

4. ఒకవేళ భార్య ఎపుడుకోరితే అపుడు చెల్లించవలసిన మహ ఏర్పాటయినదనుకుందాం. కాని ఆమె ఆ మహర్ అడిగితే భర్తకు కో వచ్చి వెన్వెంట మూడు పర్యాయాలు 'తలాఖ్' అని ఉచ్చరిస్తే వివాహ రద్దు అవుతుంది కదా! తెలిసి ఏ భార్య ఆ పరిస్థితిని కోరితెచ్చ కుంటుంది ?

5. మహరును కోరి వసూలు చేసిన స్త్రీని సాటి స్త్రీలు చులకన చూస్తారు. ఈ మహర్ యొక్క గొప్పతనాన్ని గురించి గానంచేసే ఇస్లా మతాభిమానులు పై ప్రశ్నలకు జవాబులు చెప్పవలసి ఉంటుంది. 

ఏమయినా ఇచ్చే మహర్ చాలా కొద్ది. అది పుచ్చుకున్న వారిని సాంఘికంగా హీగరుబోతుగా వర్ణిస్తారు. అందువల్ల ఆ హక్కు నమ్ముఅవుతోంది.

దాంపత్య జీవితంలో భార్య బాధ్యతలు, విధులు :-

1) వివాహము అయినప్పటి నుండి భార్య భర్తయెడ విశ్వాసంతో ప్రవర్తించవలెను.

2) ఆమె ఆరోగ్యానికి, సభ్యతకు భంగం లేకుండా ఆమె సహేతుకమైన సమయాలలో, ప్రదేశాలలో భర్తకు తన లైంగిక సాంగత్యాన్ని అందించవలెను.

3) విడాకులు ఇవ్వబడిన తరువాత లేక భర్త మరణానంతరం ఆమె 'ఇద్దత్' గడువును పాటించవలెను.

4) భర్తయొక్క సహేతుకమైన ఆజ్ఞలను పాలించవలెను.

5) సహేతుకమయిన కారణం ఉంటే తప్ప భర్త ఎచ్చట కాపురముంటే అచ్చట కాపురముండవలెను లేక భర్త వెన్వెంట పోవలెను.

6) భర్తయొక్క సంచార స్వాతంత్ర్యాన్ని భర్త సహేతుకమైన అదుపులో ఉంచవచ్చును. ఇలాంటివింకా కోకొల్లలుగా ముస్లిం గృహిణుల విధులుగా నిర్వచించారు.

ఆమె హక్కులు :-

1) తనకు నిర్ణయింపబడిన మహర్‌ను కోరవచ్చును.

2) తన పోషణ బాధ్యతను భర్తను స్వీకరించమని కోరవచ్చును.

3) తనకూ, తన భర్తకూ అలాయిదాగా ఒక గది వాడుకకు కావలెనని ఆమె అడగవచ్చును.

4) ప్రతి శుక్రవారం తన తల్లి దండ్రులను చూడవచ్చును లేక వారువచ్చి ఆమెను చూచి పోవచ్చును. దగ్గర బంధువులు సంవత్సరానికి ఒకసారి వచ్చి ఆమెను చూడవచ్చు లేక ఆమె వెళ్ళిరావచ్చు. పూర్వపు భర్తవల్ల కలిగిన సంతానం సహేతుకమయిన వ్యవధిలో వస్తూపోతూ ఉండవచ్చును.

5) తన సవత్నులతో సమానంగా అన్ని విషయాలలో ఆమె భ
సాంగత్యాన్ని, అమె భర్త ఆదరాన్ని పొందడానికి అ
అర్హురాలు.

6) 1939 సంవత్సరపు వివాహరద్దు శాసనం ప్రకారం ఆ పరిస్థి
లుంటే ఆమె వివాహపు రద్దును ఆశించవచ్చును. ముస్లిం
ప్రకారం వివాహం కాంట్రాక్టు కనుక ఈ క్రింది అంశాలను
యిస్తూ వివాహమపుడుకాని తరువాతకాని ఆమె భర్త
ఒప్పందం చేసుకోవచ్చును.

1) ఆమె మైనారిటీ దశలో ఆమె పుట్టింటిలో మూడు సంవత్సరా
మించకుండా భర్త కాపురముండవలెను.

2) ఆమె తప్పులేకుండా భర్త ఆమెను కొట్టరాదు, ఆమెను కష
రాదు. ఆమె కోరినప్పుడు ఆమెకు మహర్ చెల్లించవలెను.

3) భర్త గౌరవప్రదమైన జీవితము గడుపుతూ, ఆమెను పోషిస
ఆమె, ఆమె తల్లిదండ్రులు ఆమోదించిన ఇంట కాపురముండవలెను.

4) తగాదాలువస్తే విడాకులిచ్చుటకు ఆమెకు హక్కుకలదు.

5) ఆమెకు మానసిక వ్యధ కలుగచేయరాదు. దుర్నీతితో సంచ
చరాదు.

6) కొంత నిర్ణీతమైన గడువుకు ఆమెకు వేరే భరణం ఇవ్వవలెను.

7) భర్త ఆమె ఆభరణాలను తిరిగి ఇవ్వవలెను.

8) భర్త మతం మారరాదు.

ఈ షరతులకు భిన్నంగా అతడునడిస్తే ఆమె అతనికి తలాక్ ఇ
వచ్చును. దానిని 'తలాక్ తఫ్వీజ్' అంటారు.

ఇదంతా చదివితే భార్యకు చాల హక్కులున్నట్లు అనిపిస్తుంది. 'ఆ
వేరు. ఆచరణ వేరు. ధర్మశాస్త్రాలలో, చట్టాలలో రాయబడ్డ హక్కుల
ఆచరణలో మృగ్యమవుతున్నాయనేది అందరికీ తెలిసిన విషయమే కదా

బహుభార్యాత్వం :- ఈ అంశాన్ని గురించి వాదోపవాదాలు తర్క వితర్కాలు అనేకంగా ఉన్నాయి. ఇస్లాం ప్రకారం ముసల్మాను పురుషుడు ఏక కాలంలో నలుగురు భార్యలను కలిగి యుండవచ్చును. కాని అందరిని సమదృష్టితో చూడాలి. "అయితే వారితో న్యాయంగా వ్యవహరించలేమనే సంశయం మీకు ఉంటే, అప్పుడు ఒకామెనే చేసుకోండి" (ఖురాన్ 4-4) ఇది న్యాయమా; సాధ్యమా అనేది చర్చనీయాంశం. "భార్యల మధ్య పూర్తి న్యాయం చెయ్యటం శక్తికి మించిన పని. మీరు ఎంతకోరినా దీనిని సాధించ లేరు. కనుక ఒక భార్యవైపుకు ఎక్కువగా మొగ్గి ఇంకొకామెను అనిశ్చిత స్థితికిలోను చెయ్యకండి." (4-128-134) ఖురాన్‌లోనే ఇది దుస్సాధ్యమని తెలుతోంది.

ముస్లింలకు ఏక పత్నీత్వం ఆదర్శమని, బహుభార్యాత్వం విశేష ధర్మ మని కొందరు ఇస్లాంను సమర్థిస్తారు. ఖుర్‌ఆన్‌ను ఇంగ్లీషులోకి తర్జుమాచేసిన పిక్‌థాల్ అలాంటి వ్యక్తి. ముస్లింకు నలుగురు భార్యలకన్న ఉండరాదు. మరి మహమ్మదుకు పది మంది భార్యలు. రాజ్యాధినేతగా, స్త్రీల రక్షకుడుగా మహమ్మదుకు ప్రత్యేకమైన వెసులుబాటును దైవం కల్పించాదట. ఇది ఒక సమర్ధన. మరియొకటి ముసల్మానులు ఏక పత్నీవ్రతులని సిద్ధాంతీక రించటం. ఈ వ్యాఖ్యానికి వ్యతిరేకంగా సనాతన ముస్లింల ప్రతినిధి మౌలానా సయ్యిద్ అబుల్ ఆలామౌదూది (రహ్మలై) ప్రకటిస్తున్నారు. "పాశ్చాత్యుల దృక్పథాల ప్రాబల్యానికి, బానిసత్వానికి గురిఅయిన కొందరు, బహు భార్యాత్వపు పద్ధతిని (ఇది పాశ్చాత్యుల దృష్టికోణంలో మౌలికంగా తప్పుడు పద్ధతి) రూపుమాపటమే ఖురాన్ ఉద్దేశ్యం అని నిరూ పించడానికి ప్రయత్నం చేస్తారు. అయితే ఇటువంటి మాటలు మానసిక బానిసత్వంవల్ల ఉత్పన్నమవుతాయి. స్వతహా బహుభార్యాత్వం ఒక చెడు అనటమే అసలు ఒప్పుకోదగ్గ విషయం కాదు; ఎందుకంటే కొన్ని పరిస్థి తుల్లో ఇది ఒక నాగరిక, నైతిక అవసరం అవుతుంది. ఖురాన్ స్పష్టమైన మాటల్లో దీన్ని ధర్మసమ్మతం చేసింది. మరియు సూచన ప్రాయంగా నైనాసరే దాన్ని నిరసిస్తూ ఏ పదాన్ని ఉపయోగించలేదు అది దాన్ని నిజంగానే వారిస్తుందని తెలుసుకోవటానికి. (చూడుడు పుటలు 214, 215

ఖురాన్ (తెలుగు) తెలుగు ఇస్లామియా పబ్లికేషన్స్, హైదరాబాద్ 1981)
(ఇందులో వక్కాణింపు మాది).

సురా (4-128-134 ఆయతులలో బహుభార్యాత్వానికిచ్చిన అనుమ తిని ఆచరణాత్మకంగా ఖురాన్ రద్దుచేసిందని కొందరుచేసే వాదనన తిరస్కరిస్తూ తెలుగు ఖురాన్ పుట 275 లో క్రింద వ్యాఖ్య వ్రాయబడింది ఆ వాదనకు అవకాశంలేదట. దానిని క్రైస్తవ యూరోపియనులను అన సరించే మహానుభావులే ఆ వాదనను లేవతియ్యదలచుకున్నారట. దీనినిబట్ తెలుతున్నదేమంటే భారతదేశ ముస్లింలు బహుభార్యాత్వపు హక్కును పట్ట కొని వ్రేలాడదల్చుకున్నారన్నమాట. ఇది ఇస్లాం దృష్టిలో పవిత్ర కావచ్చు కాని మానవత్వ దృష్టితో చూస్తే ముస్లింస్త్రీలపై విషం క్రక్కటమే నని స్థిరీకరించాలి. బహుభార్యాత్వాన్ని పూర్తిగా రూపుమాప లేకపోయా డని మహమ్మదును నిందించి ప్రయోజనం లేదు. ఆనాటి పరిస్థితుల వేరు. అతని కాలంనాటికి ఒక్కొక్క పురుషునికి వందల వేల భార్యలు ఉంపుడు కత్తెలు వుండేవారు. అంతవరకు మహమ్మదు సంస్కరణ తేగ గాడు సంతోషము. ఆ సూత్రం సర్వకాలాలకూ వర్తిస్తుందనడము హాస్యా స్పదం అనక తప్పదు. రెండవది, సనాతన మత గురువుల వ్యాఖ్యాన లోనే ఉన్నదానిని పూర్తిగా తార్కికంగా కొనసాగించక పోవటం. "బహ భార్యాత్వం, కొన్ని పరిస్థితుల్లో ఒక నాగరిక నైతిక అవసరం" అని చెపి ఇపుడు ఆ పరిస్థితులు ఉన్నాయా లేదా అనే విషయాన్ని చర్చించ సమస్యను దాటవేయపూనడం మోసం; అనాగరికతకు చిహ్నం. ఆనా స్త్రీల సంఖ్య ఎక్కువ. పురుషులు యుద్ధాలలో ఎక్కువగా చనిపోం నందున వారి సంఖ్య తక్కువ కనుక అలాంటి ఏర్పాటు అవసరమ భావిస్తే స్త్రీల సంఖ్య పురుషుల సంఖ్యకన్న తక్కువగా ఉన్న పాకిస్తాన లోని పరిహద్దు రాష్ట్రంలోనూ, బెలూచిస్థానులోనూ బహు భర్తృత్వాన్ని ఆమోదిస్తారా మౌలానా మౌదూదిగారు ? ఆమోదించరు. కారణం ఒక ఒకటి. వారి వాదంలో వారికే నమ్మకం లేదు. పురుషాధిపత్యాని నిలబెట్టుకోవడానికి చేసే వాదన అదనీ, చివర దాకా లాగితే నిలవదనీ వార తెలుసు. శారీరక బలానికి ప్రాధాన్యత తగ్గి మేధస్సుకు ప్రాముఖ్య ఉన్న ఈ శతాబ్దంలో పురుషాధిక్యతను నిలబెట్టాలని ప్రయత్నించడ

హాస్యాస్పదం. అన్ని రంగాలలోనూ, క్షేత్రాలలోనూ స్త్రీలు పురుషులతో పాటు సమఉజ్జీగా ఉంటున్నారు. ఈనాటి లైంగికశాస్త్ర విజ్ఞానాన్ని, మనో విజ్ఞానాన్ని పరిశీలించినా ఉద్వేగ స్థాయిలో స్త్రీ పురుషులు సమదీటులుగా ఉన్నారనే అంశం తెలుస్తుంది. అంధవిశ్వాసమే చుక్కానిగా జీవితనౌకలను నడిపించదలచుకున్న సనాతన చాంధస పండితులు స్త్రీ విమోచనోద్యమాన్ని అరికట్టలేరు సరికదా వారి తిరుగుబాటు ఎదుర్కోక తప్పదు.

భారతదేశ జనాభాలో ఈనాడు ముస్లింలు 100 కి 12 మంది వున్నారు. ముసల్మాను పురుషులలో ఈనాడు 100 కి 90 మంది ఒకే భార్యను కలిగి ఉన్నారు. చాల కొద్దిమంది మాత్రమే బహుభార్యలను కలిగి ఉన్నా రన్నమాట నిజం. ఇది ఎలా సంభవించింది ? అధిక సంఖ్యాకులయిన ముసల్మానులు బీదవారు కావటం, 'జనానాకు' (ఇంట్లో స్త్రీలుండేచోటు), 'మర్దానాకు' (పురుషులు తిరుగాడే ఇంటి భాగం) రెంటికి గృహవసతి లేక పోవటం. అనేకమంది భార్యలుంటే బహు సంతానం కల్గటం, కూర్చొని తినేవారు ఇంట్లో ఎక్కువ మంది కావడంతో కాస్త తెలివి తేటలున్నవారు అందరూ ఏకపత్నీ వ్రతాన్ని అనుసరిస్తున్నారు. ఈ పరిణామం ముదా వహం. కాగా ఒంటెత్తు పోకడగా భారత ముస్లింలు బహుభార్యాత్వ సిద్ధాంతాన్ని సమర్థించ ప్రయత్నించటం కొరివితో తలగోక్కోవటం అవు తోంది. సోదర రాజ్యాలైన పాకిస్తాను, ఈజిప్టు, ట్యునీషియా, ఇండొనీషియా పురోగమిస్తుంటే భారత ముస్లింలు ఉష్ట్రపక్షి వైఖరిని ప్రదర్శించటం అనుచితం.

ముస్లింలు అధికంగా ఉన్న టర్కీలో బహుభార్యాత్వాన్ని ఏనాడో నిషేధించారు. టర్కీలో పౌరులందరికి ఒకే ఒక వ్యవహార సంహిత (COMMON CIVIL CODE) ఉన్నది. మరణము, విడాకులు, లేక వివాహం కోర్టు ద్వారా రద్దు అయినట్లు ప్రకటన (NULLITY) జరిగి పెండ్లి రద్దు అయినపుడే ఎవరయినా మరల వివాహమాడవచ్చు. ట్యునీషి యాలో 18వ ఆర్టికల్ ప్రకారం బహుభార్యాత్వం నిషేధింపబడింది. వివాహ దశలో మరియొక వివాహం చేసుకుంటే ఆ దేశంలో 2,40,000 ఫ్రాంకుల జరిమానాయున్నూ, ఒక సంవత్సరము కఠిన శిక్ష విధిస్తారు. పోవియద

రష్యాలో, కమ్యూనిస్టు చైనాలో ముసల్మానులు ఏక భర్తృత్వ ఏకపత్నీత్వ వివాహాన్ని పాటించాలి. ట్యునీషియాలో ఈ శాసనం రావడానికి కారణ ఇస్లాముకు ధర్మశాస్త్రులకు వారు ఇచ్చిన భాష్యం. I) బానిసత్వం, బహు భార్యాత్వం కొరాను పుట్టిన కాలంలో చెల్లుతవేమోకాని ఈనాడు నింద్యము. II) బహుభార్యాత్వములో అందరు భార్యలను సమదృష్టితో (EQUITY) చూడటం కష్టమని ప్రవక్తయే సెలవిచ్చి యున్నాడు. అట్టి చర్య – సమ దృష్టితో చూడటం – ఒక్క ప్రవక్తకే చెల్లుతుంది. ఇతరులకు అది వర్తిం చదు. ఈ రెండవ దృక్పథంవల్ల ఒక పరిణామం సంభవించింది. ఇరాన్, ఇరాక్, సింగపూర్, సిరియాలలో భర్త పునర్వివాహం చెసుకోవాలంటే కోర్టుల అనుమతి కావాలని నిబంధనలు పుట్టాయి. పాకిస్తాను, శ్రీలంక ఇండోనీషియాలలో అనుమతి ఇచ్చే అధికారం మామూలు న్యాయస్థానాలకు గక ఇతర సంస్థలకు ఇచ్చారు. ఉదాహరణకు పాకిస్తాన్‌లో 1961 లో పుట్టిన ముస్లిం కుటుంబ ఆర్డినెన్సు ప్రకారం 'మధ్యవర్తి సమితి' అనుమతి లభించాలి. అలాంటి వివాహము అవసరమని, న్యాయమని ఆ సమితికి తోస్తే అనుమతి లభిస్తుంది. అనుమతి లేకుండా మరో పెళ్ళి చేసుకుంటే ఒక సంవత్సరము జైలు శిక్ష, ఐదువేల రూపాయల జరిమానా లేక రెండునూ. ఇలా చుట్టూ ఉన్న దేశాలు మారుతూ ఉంటే భారత ముస్లింలు మాత్రం మార్పును 'ససేమిరా' అంటూ వ్యతిరేకిస్తున్నారు.

బహుభార్యాత్వం భారత ముస్లింలలో వ్యాప్తిలో ఉండడానికి కారణాలు నాలుగు. (i) చాల సందర్భాలలో భర్తలు భార్యలను వదలివేసి వారికి తెలియకుండా మరొక స్త్రీని వివాహమాడటం. (ii) కుటుంబంలో కాపురం చేయుడం దుస్సహమైనపుడు భార్య భర్తను వదిలివెళ్తుంది ఆమెకు విడాకులిస్తే మహరు చెల్లించవలసి వస్తుందని అతడు ఆమెకు విడాకులు ఇవ్వడు; మరియొక స్త్రీని భార్యగా స్వీకరిస్తాడు. (iii) ఆర్థికంగా భర్తల పై భార్యలు ఆధారపడి ఉంటున్నారు కనుక అతని ద్వితీయ వివాహానికి ఆమె సమ్మతించటం. (iv) ఇతర మతాలలో బహు భార్యాత్వం అనే వెసులుబాటు లేనందువల్ల పురుషులు ఇతరమతాలనుండి మారి ఇస్లాంను స్వీకరించి ఒకరికన్నా ఎక్కువ మంది భార్యలను పెండ్లాడడము (పుట 107 : **Towards Equality, Report of the committee on status of women in India 1974.**)

వివక్ష :- ఇస్లాంకు చెందిన పురుషుడు కితాబియా స్త్రీని "సాహి" ALID) వివాహం చేసుకోవచ్చును. కితాబియా అంటే బైబిలు పాత ంధనలో విశ్వాసమున్న యూదులు, క్రైస్తవులు. అలాగే ముసల్మాను ుషుడు తాత్కాలికమైన ఒక గడువు మేరకు అగ్నిని ఆరాధించే మతానికి ందిన స్త్రీని కూడా "ముత్యా" వివాహ పద్ధతిన పెండ్లాడవచ్చును. కాని ుసల్మానుస్త్రీ ఇస్లామేతర పురుషుని వివాహమాడరాదు. ఇది ద్వంద ుకి నిదర్శనం.

పురుషుడు ఏకకాలంలో నలుగురు భార్యలను కలిగి ఉండవచ్చును. మాత్రం ఏక భర్తృత్వ పద్ధతిని అవలంబించవలెను. ఇది పురుషాధి క్యానికి ఉదాహరణ.

పెండ్లికి ఇద్దరు పురుషులు కాని, ఒక పురుషుడు మరియు ఇద్దరు స్త్రీలు క్షులుగా ఉండవలెను. అంటే ఇద్దరు స్త్రీలు ఒక పురుషునితో సమాన న్నమాట.

అలాయిదా ఒప్పందం ఉంటే తప్ప భార్యభర్త ఇంట్లో నివసించాలి. మె రాకపోకలపై అతడు ఆంక్ష పెట్టవచ్చును. అతని రాకపోకలపై మె ఆంక్షలు విధించే ప్రసక్తి లేదు.

భర్త భార్యను దండించవచ్చును. భార్య తప్పుచేసిన భర్తను ండించే అవకాశం లేనే లేదు.

ఖురాన్ చదివితే పురుషులను ఎక్కువగా ఉద్దేశించి చెప్పినట్లు స్తుంది. మతవిషయంలో సమానత్వం ప్రతిపాదించినట్లు కన్పడినా ఖురాన్‌లో వర్ణింపబడిన స్వర్గం పురుషులకొరకే నిర్మింపబడిందా అనే సంశయం ఉద్భవిస్తుంది. అంటే స్త్రీలు స్వర్గానికి పోరాదా అనే ప్రశ్న రావచ్చును. సురా 66-11 ఆయితులో ఫారోభార్య ఫారో సాంగత్యం లేకుండా స్వర్గంలో ఉంటున్నట్లు చెప్పబడింది. అయితే ముఖ్యంగా స్వర్గంలో వుండేవి ఏమిటి ? అంటే ఉద్యానవనాలు, సొనలు, సిల్కు దుస్తులు, విశాలాక్షులు, సౌందర్యవంతులైన స్త్రీలు (వివాహమాడటానికి), చావులేని స్థితి. (44-52) మరోచోట ఖురాన్‌లో ఇలా చెప్పడం జరిగింది:

తోటలు, ఆరోగ్యంగా తినడం, తాగ్రిగడం, ఫలాలు, వివిధ మాంసముల సోఫాలలో ఆసీనులు కావడం, విశాలాక్షులు, సుందర నేత్రిలు, ఆయ అందాల బరిబెత్తైన స్త్రీలతో వివాహం. (సురా 52 : 17 నుండి 20 వర ఆయుతులు).

అల్లాహ్‌వద్ద ఉద్యానవనాలు. కాలువలు, శాశ్వతజీవితం, పవిత భార్యల సాంగత్యం ఉంటాయుట (3 : 14-1.) సురా 55 : 46-78 ల మరో సందర్భంలో స్వర్గాన్ని వర్ణించడం జరిగింది. అంతా మామూ కథే. తోటలు, నీటిని వెదజల్లే కుళాయిలు, ఫలవృక్షాలు, సోఫాల సిల్కువసనాలు, పురుషులచేత దేవతలచేత తాకబడని సుందరాంగుల వగైరా ఉంటాయుట. స్త్రీల చేత తాకబడని పురుషులు, అందమ చేత భాసిల్లే పురుషులు వీరిని గురించి ఖురాన్ చెప్పదు. మరి పా స్వర్గానికి పోయిన స్త్రీల గతేమిటి. వారికి తోడు అక్కరలేదా? వా వివాహమాడటానికి సుందరాకారులైన పురుషులు అవసరం లేదా స్వర్గంల ముఖ్యంగా, ప్రిముఖంగా పురుషుల భోగలాలసత్వం కోసం స్వర్గం ఏర్పడి దని తెలుతున్నది.

వివాహోద్దేశము :- విభిన్న లింగాలకు చెందిన వ్యక్తుల మధ్య పరస్పర ఆనందంకోసం, సంతానోత్పత్తి కోసం, సంతానానికి సక్రిమ స్థాయి నిచ్చే నిమిత్తం వివాహవ్యవస్థ ఇస్లాంలో ఏర్పరచబడింది. వ్యభిచారంలాం దుర్మార్గుల నుండి మనస్సును మళ్ళించుకునే నిమిత్తం, ఉద్వేగాలన అదుపులో పెట్టుకోవడానికి నిర్మింపబడిన వ్యవస్థ అది. కనుక ప్రతి వ్యక్తి వివాహం విధిగా భావించాలి. అంతేగాక పరస్పర సుఖసంతోషాలకోస ఉద్దేశించబడింది. కనుక వివాహానికి వయస్సు అడ్డురాదు. సంతానోత్ దనశక్తి లేమి ఆటంకం కాదు. ఇస్లాం బ్రిహ్మచర్యాన్ని ప్రోత్సహించదు వృద్ధులు, కాటికి కాలుజాచుకున్న వాళ్ళుకూడా వివాహమాడ వచ్చును అలాంటి పెండ్లిడ్లను ఎవరూ ఎగతాళి చేయురు; నిరసించరు కూడాను.

దాంపత్య జీవితం :- స్త్రీని దాంపత్య జీవిత సందర్భంగా కరుణత చూడకపోతే ఆమెవల్ల పురుషునికి సుఖప్రాప్తి ఉండదని మహమ్మదుక

లుసు. అందుకే గౌరవప్రదంగా సంసారం చెయ్యమని "అన్‌నిసా" సురాలో 4 : 19-21) లో చెప్పాడు. ఎప్పడైనా పురుషుడు తన భార్యకు దూరంగా ంటానని ప్రమాణంచేసినా వారు నాలుగుమాసాల వ్యవధిలో దాంపత్య వితాన్ని మళ్ళీ ప్రారంభించవచ్చన్నాడు మహమ్మదు. (సురా అల్‌బఖర : 224-225). లైంగిక సంపర్కానికి అధిక ప్రాముఖ్యత నిచ్చాడు. వాహ వ్యవస్థలో దానికున్న ప్రాధాన్యతను గుర్తించాడు.

స్త్రీలను భార్యలుగా ఎపుడు స్వీకరించవచ్చు ? మతానికి, విశ్వా సానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చాడా 'దైవ సందేశహరుడు' అని తోస్తుంది.

"ముష్రిక్ మహిళలు విశ్వసించనంతవరకు మీరు వారికి ఎట్టి పరిస్థి తుల్లోనూ వివాహమాడరాదు. ముష్రిక్ కులీన స్త్రీ మీకు ఎంత పసందయినా, ఆమెకంటే విశ్వసించిన ఒక బానిస స్త్రీ ఎంతో మేలు. (అదే విధంగా) ముష్రిక్ పురుషులు విశ్వసించనంత వరకు మీరు మీ మహిళలను వారికిచ్చి ఎన్నటికీ వివాహం చెయ్యకూడదు. ముష్రిక్ కులీనుడు మీకు ఎంత నచ్చినా, అతని కంటె ఒక విశ్వసించిన బానిస ఎంతో మేలు.... "(అల్‌బఖర 2:221)

"విగ్రహారాధకులనుండి పారిపోయి వచ్చిన స్త్రీలను పరీక్షించండి, వారు నిజమైన విశ్వాసులైతే వారిని తిరిగి పంపవద్దు. వారిని మీరు వివాహమాడవచ్చు. అవిశ్వాసులు ఆ స్త్రీలపై ఖర్చుపెట్టిన సొమ్ము వారికి ఇవ్వండి. అవిశ్వాస స్త్రీలతో బంధాలు, సంబంధాలు తెంచుకోండి. వారిపై మీరు ఖర్చుపెట్టినది తీసుకోండి." (60 : 10)

"మీ భార్యలు అవిశ్వాసులవద్దకు పోతే (యుద్ధంలో పరాజయంవల్ల) వారు తిరిగి యుద్ధంలో విజయంపొందితే, విశ్వాసులైన మీ భార్యలుతిరిగి మీ వద్దకుచేరితే అవిశ్వాసులువారిపై ఖర్చు పెట్టిన పైకం వారికి ఇవ్వండి" (60 : 11).

"విశ్వాసులైన స్త్రీలు మీ వద్దకు వచ్చి మీతో ఉంటామంటే, దొంగ తనము చేయమని ప్రమాణం చేస్తే, వ్యభిచరించమని ఒట్టుపెట్టుకుంటే, పిల్లలను చంపము అంటే, అసత్యము పలకమని నమ్మకంగా చెప్తే, మంచి విషయాలలో మీకు విధేయులుగా ఉంటామంటే వారిని మీరు స్వీకరించ వచ్చును." (33 : 12)

"యుద్ధంలో బందీలుగా దొరికిన స్త్రీలను వివాహమాడవచ్చు. (33 : 50) దీనినిబట్టి తేలిందేమిటి ? స్త్రీ ఇంచుమించుగా వస్తువు అనే భావం ఇంకా పోలేదు ఇస్లాంలో కూడ. కనుక పెంపుడు జంతువుపై యజమాని పెట్టిన ఖర్చుకు అతడు హక్కుదారు అయినట్లు స్త్రీలపై పెట్టిన ఖర్చుకు వారిని పోషించినవారు హక్కుదారులవుతున్నారు. ఈ భావం పై ఆయతులలో కన్పిస్తుంది.

స్త్రీలు : పరిశుద్ధత :– "ఋతుస్రావం (అదొక) అపరిశుద్ధా వ్యాధి కనుక ఋతుకాలంలో భార్యలకు దూరంగా ఉండండి. వారు పరిశుద్ధులు కానంతవరకు వారివద్దకు పోకండి. వారు పరిశుద్ధులు అయిన తరువాత అల్లాహ్ ఆదేశించిన విధంగా మీరు వారి వద్దకు పోవచ్చు." (అల్ బఖర 2 : 222, 223). ఆదిమ తెగలలో ఋతుస్రావాన్ని చూచి భయపడేవారు మనుష్యులు. దేహ ధర్మం వారికి అర్థమయ్యేది కాదు. అందువలన దానిని అపరిశుద్ధ స్థితిగా భావించటం జరిగింది. అదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నాడు మహమ్మదు.

"విశ్వసించిన ఓ ప్రజలారా ! మీరు నమాజ్ కొరకు లేచినపుడు మీ ముఖాలను, మోచేతులువరకు చేతుల్ని కడుక్కోండి; .... ............ మీరు స్త్రీలను ముట్టుకుంటే, అప్పుడు నీరు లభించని పక్షంలో పరిశుభ్రమైన మట్టితో అవసరం తీర్చుకోండి ..............." (అల్ మాఇద 5 : 6) దీని అర్థమేమిటంటే స్త్రీలు మట్టికంటే హీనులన్న భావం ఇందులో ఇమిడివుంది. నమాజ్ నియమాన్ని గురించి సురా అన్‌నిసా 4 : 43లో "మీరు స్త్రీలను ముట్టుకుంటే మీకు నీరు లభ్యం కాని పక్షంలో పరిశుభ్రమైన మట్టిని ఉపయోగించండి" అని చెప్పాడు మహమ్మదు. దీనిని గురించి తెలుగు ఇస్లామిక్ పబ్లికేషన్స్‌వారు ప్రచురించిన మౌలానా మౌదూది తర్జుమా ఖురాన్‌లో ఇలా వ్యాఖ్య చేయబడింది. "లమ్స్" (తాకటం) అంటే భావం ఏమిటి అనే విషయంలో భేదాభిప్రాయం ఉంది. దీని భావం సంభోగం అని అనేక మంది విద్వాంసులు అభిప్రాయ పడ్డారు. ఇమామ్ అబూ హనీఫా (రహ్మ అలై) మరియు ఆయన సహచరులు ఈ అభిప్రాయాన్ని స్వీకరించారు. దీనికి భిన్నంగా, కొందరు ఇతర షరియత్ వేత్తలవద్ద దీనిభావం

తాకటం లేక చెయ్యివెయ్యటం. ఇదే అభిప్రాయాన్ని ఇమామ్ షా ఫయీ (రహ్మఅలై) స్వీకరించారు. ఇమామ్‌మాలిక్ (రహ్మఅలై) అభిప్రాయమేమంటే, ఒక వేళ స్త్రీ గాని, పురుషుడుగాని, ఒకరినొకరు కామోద్రేకంతో చేత్తో తాకితే, అప్పుడు వారి వుజూ భంగమవుతుంది. కాని కామోద్రేకం లేకుండా ఒకరి శరీరం మరొకరిని తాకితే, అందులో ఏ దోషమూ లేదు."

స్త్రీ పురుష సంగమం ఆనంద హేతువుగా అంగీకరించిన మహమ్మదు నమాజుకు ముందు స్త్రీ స్పర్శ పనికిరాదని నిషేధించారు. స్త్రీని వ్యామోహ వస్తువుగ జాబితాలో పేర్కొన్న మనస్తత్వమే ఇచ్చట ప్రదర్శితమవుతున్నది. ఎంత అయినా స్త్రీని చిన్నచూపు చూడటం ఆనాటి పద్ధతి. దానిని అధిగమించలేక పోయాడు మహమ్మదు, ఇది మతదృష్టిలో మహిళ స్థానానికి నిదర్శనం.

# 4. విడాకులు

ఇస్లాం మతంలో విడాకులకు అవకాశం ఉన్నది. 1948 కి పూర్వ హిందూ మతంలో విడాకుల సౌకర్యం లేదు. రోమను కాథలిక కై్రస్తవానికి విడాకులలో విశ్వాసం లేదు. కనుక ఒక రకంగా ఇస్లాం మత ఈ విషయంలో ముందంజ వేసిందనే చెప్పాలి.

ముసల్మాను వివాహం ఈ క్రింది పరిస్థితుల్లో రద్దు అవుతుంది.

i) భర్త మరో మతాన్ని స్వీకరిస్తే

ii) 1939 ముస్లిం వివాహ రద్దుశాసనం క్రిందికి వచ్చే పద్ధతిల భార్య మరోమతాన్ని స్వీకరిస్తే

iii) విడాకులవల్ల

iv) 15 సంవత్సరాల లోపల స్త్రీకి వివాహం చేయబడితే, 18 సంవత రాలు నిండే లోగా ఈ లోగా, భర్తతో దాంపత్య జీవితం గడపని పరి తిలో ఈ వివాహం తనకు అక్కరలేదని ఆమె తృఢీకరిస్తే,

v) ఆ వివాహం నిషిద్ధమైనపుడు వారి వివాహం రద్దుఅవుతోంది. మొదటి నుండీ మతాన్ని గురించి ఇస్లాం ఎంతో పట్టుదలగా ఉంది. ముస్లిం పురుషుడు మతం మారితే అతనిని సంహరించాలి. స్త్రీ వేరొక మతాన్ని స్వీకరిస్తే ఆమె మరల ఇస్లాంను స్వీకరించేవరకు జైల్లో పెట్టాలి. తరువాత ఉధృతం తగ్గింది. ముసల్మాను స్త్రీ ముసల్మానేతర పురుషుని వివాహమాడ రాదు. కనుక భర్త వేరొక మతంలోకి పోతే వివాహం వెన్వెంటనే రద్దు అవుతుంది. కాగా స్త్రీ విషయంలో కొంత తేడా ఉంది. ఆమె మతం మారినా వివాహం రద్దుకాదు. ఆమె ఆ రద్దును కోరవచ్చును. అప్పుడు కోర్టు ఆ వివాహాన్ని రద్దు చేస్తుంది.

విడాకులు ఈ దిగువ నమోదు అయిన రకాలుగా ఉంటాయి.

(i) "తలాఖ్" - భర్త వివాహాన్ని రద్దుచేయుటంవల్ల

II) "ఈలా" 'నీతో సంగమించను' అని భర్త భార్యతో చెప్పి నాలుగు నెలలకు తగ్గకుండా ఆమెకు దూరంగా ఉండటం.

(సురా 2: 226, 227)

III) 'జహార్' భర్త భార్యను "నీవు నా తల్లివి లేక చెల్లెలివి" అనటం అంటే ఎవరినైతే అతడు వివాహమాడరాదో వారితో ఆమెను పోల్చటం.

IV) 'లియాన్' భర్త భార్యను వ్యభిచారిణిగా నిందించుట.

అపుడు ఆమె విడాకులు కోరవచ్చును.

V) 'ఖులా' వివాహబంధం నుండి విడిపడటానికి భార్య భర్తకు పరిహారం చెల్లించి అతని సమ్మతి పొందితే.

VI) 'ముబారత్' భార్యా భర్తల సమ్మతిపై విడాకులు.

VII) 'ఫక్' కోర్టు ద్వారా విడాకులు.

1939 శాసనం ద్వారా లభించేవి ఇవి.

ముస్లిం పురుషుడు తనుగా గాని, లేక ఏజంటు ద్వారాగాని భార్యకు విడాకులివ్వ వచ్చును. ఏదో ఒక సంఘటన జరిగినపుడు విడాకులు ఇవ్వటానికి ఏజంటుకు అధికారం ఇవ్వవచ్చును. పెండ్లి అపుడు కాని తరువాత గాని చేసుకున్న ఒప్పందం ప్రకారం తలాఖ్ ఇచ్చే తన అధికారాన్ని తన భార్యకు దత్తం చేయవచ్చును. దానిని భార్య వినియోగించ వచ్చును. ఈ అధికారాన్ని 'తలాఖ్-ఇ-తఫ్వీజ్' అంటారు. ఇపుడు కొందరు స్త్రీలు ఈ హక్కును ప్రసాదించే షరతును నికా అగ్రిమెంటులో వ్రాయిస్తున్నారు. తలాఖ్ నోటిమాటతో గాని వ్రాతపూర్వకంగానీ ఉండవచ్చును.

తలాఖ్ అనేక రకాలుగా ఇవ్వవచ్చును.

ఒకసారి తలాఖ్ ఇచ్చి 'ఇద్దత్' గడువు కాలంలో ఆమెకు లైంగికంగా దూరంగా ఉండటం. ఆమె బహిష్టు అయ్యే స్త్రీ అయితే తలాఖ్ ఇచ్చిన ఆమె 'తుహుర్' ఆమెతో అతడు సంపర్కం లేనివాడై ఉండాలి. దీనిని 'తలాఖ్ అహసన్' అంటారు. (తుహుర్ అంటే బహిష్టుకు బహిష్టుకు మధ్య ఉండే గడువు.)

2) a) భార్యా భర్తలు అసలు దాంపత్యజీవితం ప్రారంభిం
ఆమె తుహుర్‌లో ఒక్కసారే తలాఖ్ అనుటవల్ల.

b) భార్యా భర్తలు దాంపత్యజీవితం ప్రారంభించిన వా

i) బహిష్టు అయ్యే భార్య అయితే, వరుసగా మూడు త
తలాఖ్‌ను ఒక్కొక్కసారిగా మొత్తం మూడుసార్లు ప్రకటి

ii) ముట్లుడిగిన స్త్రీ అయితే, ముప్పైరోజుల వ్యవధిలో
తలాఖ్ ప్రకటించి ఆమెతో లైంగిక సంపర్కం లేకుండు
స్త్రీ అయితే ప్రసవించువరకు ఆమెకు దూరంగా ఉండుట. ఈ
'తలాఖ్ హసన్' అంటారు.

3) a) ఒక్కసారిగా తలాఖ్ ఈ దిగువ విధంగా ప్రకటించి

i) వివాహాన్ని తిరుగులేనివిధంగా రద్దుచేసే సంకల్పం తె

ii) లైంగిక సంపర్కం ఉన్న తుహర్ కాలంలో

iii) దాంపత్య జీవితం గడిపిన భార్య ఋతుకాలంలో

b) ఒక్క వాక్యంలో కాని ఇతరత్రా కాని తలాఖ్‌ను మ
ప్రకటించి

ఈ రకపు తలాఖ్‌ను 'తలాఖ్ ఉల్ బిద్దత్' అంటారు.

తలాఖ్ ఎప్పుడు తిరుగులేని దవుతుంది?

1) దాంపత్య జీవితం సాగించని భార్యా భర్తలలో ప
వెన్వెంటనే

2) ఇద్దతు కాలం — నిరీక్షణ వ్యవధి — ముగిసిన
తలాఖ్ అహసన్ ఖాయమవుతుంది.

3) మూడవసారి తలాఖ్ అనగానే తలాఖ్ హసన్ ఖాయమ

4) తలాఖ్ – ఉల్‌బిద్దత్ ప్రకటించిన వెంటనే ఖాయమ

గమనిక :- మనవర్తి విషయంగాను, పునర్వివాహం చేసుకునే
నిర్ణయించటంలోనూ ఈ నిరీక్షణా వ్యవధి 'ఇద్దత్'
ప్రాముఖ్యత ఉన్నది.

తలాఖ్ తిరుగులేనిదయ్యేలోగా భర్త తన పొరపాటును సవరించుకో వచ్చును. "నీతో సంగమించను" అని దేవుని పై ప్రమాణం చేసినా నాలుగు నెలలలోపల మళ్ళీ దాంపత్య జీవితం ఆరంభిస్తే విడాకులు అమలు లోనికి రావు. అలాగే రెండు 'తుహర్' లలో తలాఖ్ అని మూడవసారి అనకుండా దాంపత్య జీవితం ప్రారంభిస్తే విడాకులు ఇచ్చినట్లు లెక్కకాదు. అయితే విడాకులు ఖాయమయిన తరువాత మరల లెంపలు వేసుకొని ఆ భార్యనే మరల వివాహం చేసుకుంటానంటే ఒక ఆటంకం ఏర్పరిచాడు మహమ్మదు. అదేమంటే విడాకుల తదనంతరం ఆమె పదేండ్ల పైన వయస్సుగల మరొక పురుషుని వివాహమాడి, అతనితో దాంపత్య జీవితం గడిపి మరల విడాకులు తీసుకుంటేనే అది సాధ్యం (ఖుర్‌ఆన్ 2-230). కనుక త్వరపడి తలాఖ్ అనడానికి పురుషుడు జంకుతాడని 'ప్రవక్త' ఉద్దేశం. కాని ఆచరణలో ముస్లిం పురుషులు అలాంటి భయ సందేహాలకు లోనుకావటం లేదు.

తలాఖ్ ఇప్పిస్తానని అత్త, తలాఖ్ ఇస్తానని భర్త క్రొత్తగా కాపురానికి వచ్చిన కోడలును బెదిరిస్తూ, నానా హింసలు పెడ్తూ, చాకిరీ చేయిస్తున్న ముస్లిం కుటుంబాలు చాల హెచ్చుస్థాయిలో వున్నాయి.

ఇక భార్యలకున్న హక్కు — విడాకులు కోరే హక్కును - గురించి కొంత తెలిసికోవటం చాలా అవసరం.

1939 లో శాసనం రాకపూర్వం భర్త నపుంసకుడయితే భార్య విడాకులు కోరవచ్చును. 1939 ముసల్మాను వివాహరద్దు శాసనం తర్వాత ఆమె ఈ దిగువ పరిస్థితుల్లో విడాకులు కోరుతూ కోర్టులో దావావేసి డిక్రీ పొంద వచ్చును.

1) 4 సంవత్సరముల నుండి భర్తజాడ తెలియకపోవటం;

2) 2 సంవత్సరాలు భర్త ఆమెను పోషించకపోవుట, లేక పోషణ విషయంలో నిర్లక్ష్యం చేయుట;

3) 7 సంవత్సరాలు కాని అంతకు పై కాలానికి గాని భర్తకు జైలు శిక్షపడుట;

4) సహేతుకమయిన కారణములు లేకుండానే 3 సం:
భర్త తనతో దాంపత్య జీవితం గడపకుండుట ;

5) పెండ్లినాడు భర్త నపుంసకుడయి దావా నాటికి అట్లే

6) రెండు సంవత్సరముల కాలము భర్త మనశ్చాంచ
ఉండుట లేక కుష్టు వ్యాధివల్ల గాని లేక సుఖవ్యాధి వల్లగ
సంవత్సరముల కాలము బాధ పడుచుండుట ;

7) 15 సంవత్సరాల లోపల ఆమెకు గార్డియను వి
ఆమెకు 18 సం॥ నిండేలోగా భర్తతో దాంపత్య జీవితం ప్రా
ముందే వివాహాన్ని నిరసించుట ;

8) భర్త ఆమెను క్రూరంగా హింసించినపుడు ;

9) ముస్లిం లా గుర్తించిన ఇతర పరిస్థితుల్లో, అనగా
భర్త వ్యభిచార ఆరోపణచేసినపుడు, ఖులా, ముభారత్, తలాఖ్ - ఇ
లకు వప్పందం ప్రకారం ఏర్పాటు ఉన్నపుడు.

భార్యను క్రూరంగా హింసించటం అంటే :-

i) ఆమెను శారీరకంగా హింసించడం, శారీరక హి
పోయినా భర్త తన దుర్మార్గమైన నడతవల్ల ఆమెజీవితాన్ని దుఃఖభ
చేయటం,

ii) చెడ్డ పేరుగల స్త్రీలతో సహవాసం లేక అపకీర్తి
జీవితం గడపటం,

iii) ఆమె ఆస్థిని విక్రయాదులు చేయుటం లేక దానిపై
తనకున్న లా ప్రకారం ఉన్న హక్కులను అనుభవించనీయక వి

iv) ఆమెను అవినీతికర జీవితం గడపమని బలవంతం చే
ప్రయత్నించటం,

v) ఆమె మతాన్ని ఆమె అనుసరించటానికి, ఆచరిం
ఆటంకపరచటం,

vi) అతనికి ఒకరికన్నా ఎక్కువ మంది భార్యలుంటే ఖుర్‌ఆన్ ఆదేశాలకు భిన్నంగా అందరినీ సమదృష్టితో చూడకపోవటం.

ఈ శాసనం ముసల్మాను స్త్రీల స్థితిని కొంత మెరుగు పరిచింది. ప్రఖ్యాత ముసల్మాను న్యాయ శాస్త్రవేత్త అమీరాలీ అభిప్రాయాలకు అనుగుణంగా ఈ శాసనం రూపొందించబడింది. ఈ కాలానికి చూచుకుంటే ఇది హిందూ వివాహశాసనానికి, ప్రత్యేక వివాహశాసనానికి వెనుకబడి ఉంది. భార్యా భర్తల ఇద్దరి మనస్తత్వాలు కుదిరికలవలేనే కారణంమీద, పరస్పర సమ్మతిమీద విడాకులకు అవకాశంలేదు ఈ శాసనంలో. భార్యా భర్తలలో ఏ ఒకరు కోరినా, కోర్టులో వారు తమ బాదామయుగాధ వినిపించ నవసరం లేకుండానే, వారికి విడాకుల నివ్వవలసిన ఈ 20వ శతాబ్దంలో ముసల్మాను భర్తకు ఏకపక్షంగా తలాఖ్ విషయంలో సర్వ హక్కులిచ్చి భార్యను కోర్టుల పాలు చేయటం ఏమి న్యాయం? ఈ విషయంలో అరేబియా దేశపు ఆనాటి ఆచారాలను కాదనలేక పోయాడు మహమ్మదు. కాకపోతే స్త్రీలను దయతో చూడమన్నాడు.

"విడాకులివ్వబడిన స్త్రీని సాగనంపేటప్పుడు మీరు వారికి పూర్వం ఇచ్చిన వాటినుండి దేన్నయినా వాపసు తీసుకోవటం ధర్మ సమ్మతం కాదు" (2 : 229)

"మీరు మీ స్త్రీలకు విడాకులిచ్చినపుడు వారికొరకు నిర్ణయింపబడిన గడువు (ఇద్దత్) దగ్గర పడగానే, వారిని సహృదయంతో మీ వద్ద ఉంచుకోవాలి లేదా మంచితనంతో సాగనంపాలి. కేవలం పీడించే ఉద్దేశ్యంతో వారిని మీతో ఉంచుకోవటం అన్యాయం" (2 : 231)

భార్యల హక్కులు లిఖితంగా బాగానేవున్నా ఆచరణలో అవి నెరవేరడం కల్ల.

## విడాకుల ఫలితం :-

1) ఇద్దరూ పునర్వివాహానికి అర్హులు.

i) వివాహంలో దాంపత్య జీవితం ప్రారంభింప బడకపోతే విడాకులు అయిన వెన్వెంటనే,

ii) దాంపత్య జీవితం సాగించి ఉంటె నిరీక్షణ వ్యవధి (ఇద్ద
ముగిసిన తర్వాత)

పురుషుడు మరొక స్త్రీని, భార్య మరియొక పురుషుని వివాహమా
వచ్చును. (2 : 231 ఖుర్ఆ

2) ఇంతకు క్రితం ఉటంకించబడిన అంశకు లోనయినవా
మరల ఒకరినొకరు వివాహం చేసుకోవచ్చును.

3) మహర్ వెంటనే చెల్లించవలసి ఉంటుంది.

4) భర్తకు మరణమాసన్నమయిన సందర్భంలో ఇవ్వబడే విడా
సందర్భంలో తప్ప ఇతరత్రా ఒకరి ఆస్తికి మరియొకరు వారసులు కార

5) విడాకుల తదనంతరం వారిద్దరు కలసి కాపురం చేయరా
చేస్తే కలిగే సంతానం అక్రమ సంతానంగా పరిగణింపబడ్తారు.

6) ఇద్దతు కాలానికి, ఇతరత్రా కొన్ని సందర్భాలలో ఆమె భర
పొందడానికి అర్హురాలు.

ఇద్దతు (నిరీక్షణ వ్యవధి.) :-

"విడాకులివ్వబడిన అతివ మూడు ఋతువులు (తుహుర్‌లు) అం
వరకు వేచి ఉండాలి" (ఖురాన్ 2 : 2

"మీలో ఎవరైనా మరణించి వారి భార్యలు సజీవంగా ఉం
వారు నాలుగు నెలల పది రోజులవరకు తమను తామునిగ్రహించు కోవా
ఈ గడువు (ఇద్దత్) పూర్తిఅయిన పిదప, వారు తమకొరకు ఏది ఉచితమ
దాన్ని ధర్మ సమ్మతంగా చేసుకోవటానికి స్వేచ్ఛకలిగి ఉన్నారు. ....
.... .... ఈ వితంతువులను వివాహం చేసుకోవాలనే అభిప్రాయాన్ని మీ
వారి నిరీక్షణ కాలంలో పరోక్షంగా తెలిపినా లేక దాన్ని మీ మనస్సు
గోప్యంగా ఉంచినా అది దోషంకాదు. .... .... .... కాని రహస్యంగా వ
ఒప్పందం చేసుకోరాదు. .... .... .... నిరీక్షణా వ్యవధి పూర్తి కానంతవర
వివాహ నిర్ణయం తీసుకోకూడదు." (2 : 234, 23

"మీరు మీ స్త్రీలకు విడాకులిచ్చిన పిదప, వారు తమ నిరీక్షణావ్యవధి (ఇద్దత్) ని పూర్తిచేసి తమ కాబోయే భర్తలతో ధర్మ సమ్మతంగా పరస్పరం ఇష్టపడి, వివాహం చేసుకోదలిస్తే, మీరు వారిని ఆటంక పరచకూడదు. (2 : 223)

ముట్లుడిగిన స్త్రీకి విడాకుల పిదప ఇద్దతు కాలము చాంద్రమాసపు లెక్కన 3 నెలలు. విడాకుల సమయంలో భార్య గర్భిణీగా ఉంటే ప్రసవ మయ్యేవరకు లేక గర్భ విచిత్తి అయ్యేవరకు ఇద్దతు కాలం ఉంటుంది (65 : 4). ఒకవేళ విడాకులివ్వబడిన పరిస్థితిలో ఇద్దతు కాలంలోనే ప్రసవ మయినా లేక గర్భవిచ్ఛిత్తి అయినా ఇద్దతు ముగుస్తుంది. కాని భర్త మరణం వల్ల వివాహబంధం రద్దుఅయితే ఇద్దతు గడువు పూర్తిగా జరగవలసినదే.

'ఇద్దతు' ఏర్పరచటంలో ఉద్దేశ్యము :-

ఇద్దతు యొక్క ముఖ్య లక్ష్యం సంతానం యొక్క తండ్రిని నిర్ధారించటం. ఆ విషయంలో గందరగోళాన్ని అయోమయాన్ని నివారించటం. అక్రమ సంతానం అంటే ఇస్లాము మతానికి అసహ్యం. అంతేకాదు 'ఇద్దతు' అనేది భర్తయెడ గౌరవానికి చిహ్నంకూడాను. వివాహబంధం విధించే బాధ్యతలలో అది ఒకటి.

భార్యపై వ్యభిచార ఆరోపణ :-

'ప్రవక్త' భార్య అయేషా ఒకసారి ఒక మజిలీలో దిగబడి ఉండి పోయింది. మరునాడు ఆమెను ఒక యోధుడు తీసుకొని వచ్చాడు ఆమె భర్తవద్దకు. గుసగుసలు బయలుదేరాయి ఆమె శీలాన్ని గురించి. అపుడు మహమ్మదుగారు ఈ విషయమై ప్రసంగించారు.

"వ్యభిచారిణికి, వ్యభిచార పురుషుడికి చెరి వంద కొరడాదెబ్బలు కొట్టండి" (ఖుర్ఆన్ 24 : 2)

"వ్యభిచార పురుషుడు వ్యభిచారిణిని, లేక విగ్రహారాధకురాలిని మాత్రమే వివాహమాడాలి. వ్యభిచారిణి వ్యభిచార పురుషునికి, విగ్రహారాధకుని మాత్రమే పెండ్లాడాలి. వారిరువురు విశ్వాసులకు నిషేధము." (24 : 3)

"గౌరవనీయులయిన స్త్రీలపై వ్యభిచార నేరాన్ని ఆరోపించేవార నల్గురు సాక్షులను తేలేకపోతే వారికి 80 కొరడాదెబ్బల శిక్ష" (24 : 4

"భార్యను వ్యభిచారి అని నిందించేవాడు సాక్ష్యాలను తేలేకపోయినా అతని సాక్ష్యం నలుగురు సాక్ష్యంతో సమానం. అయితే అది అతడు అల్లాహ్ పై ప్రమాణం చేస్తున్నాననడం." (24 : 6

భార్య అల్లాహ్ పై ప్రమాణంచేసి భర్త అసత్య మాడుతున్నాడని అంటే, అంతేగాక భర్త నిజంచెప్తే అల్లాహ్ యొక్క క్రోధం తనపై ప్రసరించుగాక అని అంటే ఆమెకు శిక్షలేదు. (24 : 6-9

"నలుగురు సాక్షులను తేలేకపోతే నిందారోపణచేసేవారు అబద్ధీకులన్న మాట." (24 : 13)

వ్యభిచారులను రాళ్ళతో కొట్టేపద్ధతి ఇప్పటికీ అరేబియాలో ఉందంటే ఇస్లాం పాతకాలపు పద్ధతులను మార్చలేక పోయిందని విదితమవుతున్నది షరియతు పేరుతో క్రూరాతి క్రూరమైన శిక్షలపాలు చేస్తున్నారు ముస్లిం రాజ్యాల పాలకులు. దీనికి బాధ్యత వహించాల్సి ఉంటుంది ఇస్లాం మతం

స్త్రీ పురుష సంబంధాలయొక్క వైశిష్ట్యాన్ని, సున్నిత స్వభావాన్ని అర్థం చేసుకోలేని అనాగరిక భావాలకు బలం చేకూరుస్తోంది ఇస్లాం ఈనాడు

తలాఖ్ అనేది ముస్లిం స్త్రీల తలలపై వ్రేలాడే కత్తికాగా, అనాగరిక పురుషాధిక్యతా సమాజపు భావాలను తమలో జీర్ణింపచేసుకొని, స్త్రీ పట్ల అతి పరమ పవిత్రమని; అది అల్లా ఆదేశమని తమ బానిస జీవితమే పరమోత్కృష్టమని తలుస్తున్నారు అధిక సంఖ్యాక ముసల్మాను స్త్రీలు. కాని ఆధునిక సంస్కృతీస్పర్శ చవిచూచిన స్త్రీలు తిరుగుబాటు చేయాలని సంకల్పిస్తున్నారు. సనాతన ఇస్లాం మతానుసరణ పేర అజ్ఞానులూ, ఛాందసులూ అందరూ కలసి వారి ప్రయత్నాలను వమ్ము చేయాలని చూస్తున్నారు. మహారాష్ట్రలో ముస్లిం సత్యశోధక మండలి ఆధ్వర్యంలో ఆనాడు ఎ. బి. షా. ఇచ్చిన ఉత్తేజంతో ముందుకుసాగాడు మిత్రుడు హమీద్ దల్వాయి. అతనిని తూర్పారపట్టారు సనాతనులు. అతని

మరణానంతరం అతని భార్య మెహరున్నీసా దల్వాయ్ ఆ ఉద్యమాన్ని కొన సాగిస్తున్నారు. ఆ ఉద్యమ ఆధ్వర్యంలో అనేకమంది స్త్రీలు – అకారణంగా విడాకులకు లోనయి ముస్లిం స్త్రీలు — ఈనాడు సభలు, మహాసభలు, ఊరేగింపులు జరిపి తమ హక్కుల కోసం, ముసల్మాను సమాజ సంస్కరణ కోసం ఆందోళన చేస్తున్నారు. అలీఘరులో, లక్నోలో, ఇంకా కొన్ని విశ్వవిద్యాలయ ప్రాంగణాల్లో కొన్ని అభ్యుదయ భావ వీచికలు వస్తున్నాయి. కాని ఈ సనాతన పెనుకొండను కదిలించగల స్థాయి వాటికి ఇంకా రాలేదు. ఇరాన్‌లాంటి దేశాలలో ఏ మాత్రం స్త్రీ ఉద్యమాలు తల ఎత్తినా విధ్వంసం చేయిస్తున్నారు మౌల్వీలు, ముల్లాలు. ఆ స్త్రీలను చిత్రహింసలపాలు చేస్తున్నారు.

# 5. మనవర్తి (MAINTENANCE)

మనవర్తి అనగానే స్త్రీకి భార్యగా పోషణ, విడాకుల తరువాత భరణం రెండూ స్ఫురణకు వస్తాయి.

ముసల్మాను భార్యకు మనవర్తి పొందటానికి 3 రకాలుగా వీలుంది.

1) ఇస్లాం ధర్మశాస్త్రం ప్రకారం.

2) స్త్రీలు కాని, వారి సంరక్షకులు కాని భర్తలతో చేసుకున్న ఒప్పందము ప్రకారం ఆ అగ్రిమెంటు ప్రకారం నీతికి, ముసల్మాను ధర్మ సూత్రాలకు వ్యతిరేకంగా ఉండరాదు.

3) క్రిమినలు ప్రొసీజరుకోడు సెక్షను 125 క్రింద ఈ దిగువ సూత్రాల ప్రకారం ఇస్లాం భార్యను పోషించమని భర్తను ఆదేశిస్తుంది.

i) భార్య వ్యక్తురాలై దాంపత్య జీవితానికి అర్హత గల వయస్సును చేరింది.

ii) సహేతుకమైన కారణాలకు తప్ప ఆమె భర్తతో లైంగిక సంపర్కానికి అందుబాటులో ఉంది.

iii) సహేతుకమైన కారణాలు ఉంటేతప్ప ఆమె భర్తతో కాపురము చేస్తూ అతనితో కలిసి నివసించాలి. అతని సహేతుకమైన ఉత్తరువులను అనుసరించాలి.

ఈ పరిస్థితులున్నపుడు, ఆమెకు వేరే ఆస్తి ఉన్నా, భర్త ఆమెను పోషించాలి.

విడాకుల తదనంతరం ఇద్దతు కాలంలో భర్త ఆమెను పోషించాలి. ప్రసవమయ్యే వరకు గర్భిణీ స్త్రీని ఆదరించాలి. (65 : 6)

విధవరాలికి భరణం :-

"మీలోని వారెవరైనా మరణించి వారి భార్యలు సజీవంగా ఉంటే, వారు తమ భార్యలకు ఒక సంవత్సరం వరకు భరణపు ఖర్చులు ఇవ్వాలని, వారిని ఇంటినుండి బహిష్కరించరాదని ఒక వీలునామా వ్రాయాలి."

(2 : 240, 241)

విడాకులివ్వబడిన స్త్రీ :- ఇద్దతు కాలంవరకు మాత్రమే ఆమెకు భర్తవల్ల భరణం రాగలదు. "సంతానంయొక్క పాలువట్టే గడువు పూర్తికావాలని తండ్రులు కోరినపక్షంలో తల్లులు తమ బిడ్డలకు పూర్తిగా రెండు సంవత్సరాలు పాలు పట్టాలి. అప్పుడు ఆమెకు పిల్లల తండ్రి తగురీతిన భోజన వస్త్రాలను ఇచ్చి పోషించవలసి ఉంటుంది. కాని శక్తికి మించిన భారం ఎవరిమీదా మోపకూడదు .... .... ...." (2 : 233) ఇదంతా విడాకులివ్వబడిన స్త్రీని ఉద్దేశించి చెప్పబడింది.

ఇక ఒప్పందాన్నిబట్టి మనవర్తిని పొందే అర్హతగల స్త్రీల విషయం సరేసరి. ముస్లిం లా ప్రకారం వివాహం కంట్రాక్టు కనుక అన్ని ఒప్పందాల వలె అదికూడా ఇరుపార్టీలు అంగీకరించే షరతులకులోనయి ఉంటుంది.

## క్రిమినల్ ప్రొజసీరు కోడు క్రింద మనవర్తి

భారత పౌరులలో అనేక మతాలకు చెందినవారున్నారు. ఏ మతానికి చెందనివారూ వున్నారు. మతస్తులకు వర్తించే శాసనాలలో నిరాదరణ చేయబడిన భార్యలకు భర్త మనవర్తి చెల్లించాలని వ్రాయబడి వుంది. అదనంగా ఆమెకు క్రిమినల్ ప్రొసీజర్‌కోడ్ 125వ సెక్షన్ క్రింద అలాంటి హక్కు ఇవ్వబడింది. ఆ మొత్తం నెలకు రూ. 500 లకు మించరాదు. భార్య మనవర్తికి దావావేస్తే, భర్త విడాకులిచ్చి మనవర్తి చెల్లించే బాధ్యతను వదిలించు కుంటున్నాడు. ఈ బాధను అలాంటి స్త్రీలకు తప్పించే నిమిత్తం భార్య అంటే విడాకులివ్వబడి మరల వివాహమాడనిస్త్రీ అనికూడ వివరించ బడింది. క్రిమినల్ ప్రొసీజరు కోడ్ అన్ని మతాల వారికి, భారత పౌరు లందరికీ వర్తిస్తుంది.

కనుక క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లో కొత్తగా ప్రవేశ పెట్టబడిన పై వివరణవల్ల ముస్లిం పురుషులకు అన్యాయం జరుగుతున్నదని ఆందోళన జరిగింది. దాని ఫలితంగా 127వ సెక్షన్‌ను సవరించి అదనంగా మూడవ క్లాజును చేర్చారు. దీని ఫలితంగా ఒక స్త్రీ మతశాసనం ప్రకారం విడాకుల సమయంలో పరిహారం పొందితే భర్త మరల మనవర్తి చెల్లించాల్సిన అవసరంలేదు. కాగా మతపరమైన శాసనాలు నిర్ణయించిన పరిహారం సహేతుకం కాకపోతే, తగినంత మొత్తంలో లేకపోతే క్రిమినల్ కోర్టు

మనవర్తి ని ఇప్పించ వచ్చునా లేదా అనేది తగాదా అంశమయింది. బొంబాయి, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, కేరళ హైకోర్టులు మహర్ చెల్లించిన ముస్లిం భర్తచేత విడాకులివ్వబడిన భార్యకు మనవర్తి ఇప్పించనక్కరలేదని తీర్పు చెప్పాయి. తరువాత మద్రాసు, బొంబాయి, కేరళ, గుజరాత్ హైకోర్టులలో కొన్ని తీర్పులు ముస్లిం స్త్రీకి అనుకూలంగా ఇవ్వబడినాయి. ఈ వివాదం 1977 లో బాయితహీరా ఎదిరి, అలీహుస్సేన్ అనే కేసులో సుప్రింకోర్టు తీర్పుద్వారా పరిష్కారమయింది. ఆ కేసులో విడాకులిచ్చిన భర్త మహర్ మొత్తమూ, ఇద్దత్ పైకమూ (మూడు నెలల మనవర్తి) చెల్లించాడు. అయినా క్రిమినల్ కోర్టు ఆమెకు, ఆమె బిడ్డకూ మనవర్తి ఇచ్చింది. అపీలులో సెషన్సు జడ్జి మనవర్తి రద్దుచేశాడు. బొంబాయి హైకోర్టు ఆ తీర్పును ధృవపర్చింది. సుప్రింకోర్టు హైకోర్టు తీర్పును రద్దు చేసి ఆమెకూ, ఆమె కుమారునికి మనవర్తి ఇప్పించింది. ఆ తీర్పును న్యాయమూర్తి కృష్ణ అయ్యర్ వ్రాశారు. అందులోని ముఖ్యాంశాలు ఇవి.

i) క్రిమినల్ ప్రొసిజర్ కోడ్ 125 వ సెక్షన్ క్రింద స్త్రీలకు సామాజిక న్యాయం చేకూర్చాలి.

ii) భర్త చెల్లించేపైకం క్రిమినల్ కోర్టు ఇచ్చే మనవర్తి రేటు నిర్ణయించే సమయంలో పరిగణనలోనికి వస్తుంది.

iii) ఆ మొత్తాలు సహేతుకమైనవై, తగినంతవిగా వుంటే తప్ప క్రిమినల్ కోర్టు ఇచ్చే మనవర్తి రద్దుకాదు.

iv) భర్త కొన్ని సందర్భాలలో రెండుసార్లు మనవర్తి చెల్లించాల్సి రాకుండుటే సెక్షన్ 127 (3) (బి) యొక్క ముఖ్యలక్ష్యం.

1979 లోని సుప్రింకోర్టు తీర్పులోని భావాలనే 1980 తో బొంబాయి హైకోర్టు మరో కేసులో వెలిబుచ్చింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టునుండి వెళ్ళిన అప్పీలుతో ఫజులున్ బీ ఎదిరి. ఖాదర్ వలీ అనే కేసులో సుప్రింకోర్టు తన పాత తీర్పును ధృవపర్చింది. ఆ కేసులో మొదట్లో మేజస్ట్రేటు స్త్రీకి మనవర్తి ఇప్పిస్తే ఆం. ప్ర హైకోర్టుతో సహా అపీలు నిరాకరించాయి. ఆం. ప్ర. హైకోర్టు సుప్రింకోర్టు తీర్పును శిరసావహించాల్సిందే అన్నది

సుప్రీంకోర్టు – అంతేకాక మనవర్తి తగిన మొత్తంలో ఇవ్వబడాలి అనే అంశాన్ని కేరళ ఫుల్ బెంచి విమర్శించిందని విస్మరించడం జరిగింది. మహర్ అనేది వివాహానికి గాని, తలాఖ్‌కి గాని ప్రత్యామ్నాయం కాదు. మహర్ చెల్లిస్తాననడం స్త్రీని గౌరవించడం. దానిని వివాహానికి ముందుగాని, తర్వాత గాని విడాకుల సమయంలో గానీ చెల్లించవచ్చును. మరొక న్యాయసూత్రాన్ని కూడా సుప్రీంకోర్టు ప్రకటించింది. అదేమంటే, విడాకులివ్వడం, పైకం చెల్లించడం రెండూ ఒకదానికొకటి పరిహారంగా వుండాలి. కాని మహర్ అలాంటిదికాదు; విడాకులకు మాత్రమే సంబంధించింది కాదు. గనుక ముస్లిం భర్త విడాకులిచ్చి మహర్ చెల్లించినా ఆ మొత్తం ఆవిడ మనుగడ సాగించడానికి చాలనిదయితే, అది సహేతుకం కాకపోతే క్రిమినల్ కోర్టు ఆమెకు మనవర్తి ఇప్పించవచ్చు.

సుప్రీం కోర్టు తీర్పువల్ల విడాకులు పొందిన ముస్లిం స్త్రీలకు వచ్చిన సదుపాయాలను వమ్ము చేయుడానికి పార్లమెంటు మెంబరు షాబుద్దీన్ ఒక ప్రయివేటు బిల్లుకు నోటీసు ఇచ్చాడు. ఆ బిల్లు శాసనమయితే మహర్‌ను ఇద్దతు మొత్తాన్ని చెల్లించిన ముస్లిం భర్త విడాకులు ఇవ్వబడిన భార్యకు క్రిమినల్ కోర్టులో మనవర్తి ఇవ్వనక్కరలేదు. ఈ బిల్లుకు సామాజిక, రాజ్యాంగ, మతపరమైన కారణాలు చెప్పబడినాయి. అనేక ఆరోపణలు చేయబడ్డాయి. సుప్రీంకోర్టు ముస్లిం ధర్మశాస్త్రాన్ని త్రోసి రాజన్నది అనే ఆరోపణ నిరాధారమయింది. భర్త రెండు పర్యాయాలు మనవర్తి చెల్లించవక్కర లేదు అనే న్యాయసూత్రాన్ని కోర్టు పాటించింది. కాకపోతే మనవర్తి మొత్తం తగినంతదిగా వుండాలని నిర్ణయించింది. విడాకులివ్వబడిన భార్యలను ఇద్దతుగడువు తర్వాతకూడ ముస్లిం షురుషులు భరించాల్సి వస్తుందని, అది అన్యాయమని షాబుద్దీన్ వాదిస్తున్నాడు.

మహర్ మొత్తం చాలా స్వల్పమయినప్పుడు విడాకులివ్వబడిన స్త్రీ ఎలా బ్రతకాలి? మహర్ మొత్తం సహేతుకంగా వుండాలనే అంశాన్ని షాబుద్దీన్ విస్మరిస్తున్నాడు. ముస్లిం పురుషుడు భార్యకు తేలిగ్గా విడాకులివ్వవచ్చు. సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగపు 15(3), 37,39 అధికరణలను బట్టి సహజ న్యాయ సూత్రాలను, సామాజిక న్యాయాన్ని పాటిస్తోంది.

ముస్లిం స్త్రీల యెడ మానవతా దృక్పథాన్ని ప్రదర్శిస్తోంది. అ
కాదు, భారత పౌరులందరికి ఒకేఒక వ్యవహార సంహిత (Uniform C
Code) ఏర్పడటానికి సుప్రీంకోర్టు తీర్పు ఉపకరిస్తుంది. షాబుద్దీన్
ముస్లిం స్త్రీల శ్రేయస్సుకు గొడ్డలిపెట్టు.

షాబుద్దీన్ వాదనను ఈ క్రింది అంశాలలో పొందుపరచవచ్చు.

1) సుప్రీంకోర్టు తీర్పు శాసనానికి వక్రభాష్యం చెప్తున్నది.

2) మహర్‌ను న్యాయ శాస్త్రజ్ఞులు సరిగా అర్థం చేసుకో
మహర్‌కు విడాకులకు సంబంధం లేదు. ఒక్కొక్కప్పుడు దానిని
ముందుగాని, తర్వాత గానీ చెల్లించవచ్చు. విడాకులు పొందిన స్త్రీ
గడువు వరకు మనోవర్తిని పొందవచ్చు. అంతేకాక కాపురంచేసిన రో
భర్త ఇచ్చిన బహుమానాలను, తల్లిదండ్రులు ఇచ్చిన ఆస్తులను,
సంపాదనతో కొన్న ఆస్తులను ఆమె తిరిగి స్వాధీనం చేసుకోవ
ఈ అంశం ఇప్పుడున్న క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ లెక్కలోనికి తీసుకో
లేదు.

3) విడాకులు పొందిన స్త్రీ గతి ఏమిటి? ఆమె భౌతిక,
సంక్షేమాన్ని గూర్చి ఏంచెయ్యాలి? అనే ప్రశ్నలు ఉదయిస్తున్నా
చుట్టూ హిందూ సమాజం వున్నందువల్ల ఇలాంటి ప్రశ్నలుదయించ
సహజమే. హిందూమత నీతి ప్రకారం పునర్వివాహం నింద్యం. కాని ఇ
పద్ధతి వేరు. ఆమె మరల వివాహమాడవచ్చు; విధిగా వివాహమాడాలి కూ
ఆమె మోడుగా జీవించరాదు. అదీకాక ఆమెకు తల్లిదండ్రులనుండీ,
నుండీ, తన సంపాదన నుండీ వచ్చిన ఆస్తి వుండనేవుంది. తన పుట్టింటి
కుటుంబంనుండి కూడా ఆమెకు వారసత్వరీత్యా ఆస్తివస్తుంది. పైగా ఆమె
నేర్పరితనాన్ని, అనుభవాన్ని, విజ్ఞానాన్ని వినియోగించి సంపాది
కోవచ్చుకూడా. అయినా ఎప్పుడూ పురుషుడిమీద ఆధారపడివుండా
విధంగా స్త్రీ వుండాలని అభ్యుదయ కాముకులు ఎందుకు కోరుకోవాలి?

4) అదీకాక వివాహం చేసుకోకుండా వ్యభిచార జీవితంగడిపే
మాజీ భర్త ఎందుకు మనోవర్తి చెల్లించాలి?

5) భార్యలను ముస్లిం పురుషులు విడాకులద్వారా తేలిగ్గా వొదిలించుకుంటున్నారని భావిస్తే, విడాకులు ఇవ్వడం లేక పొందటం కష్టతరం చేయవచ్చు.

6) మహర్ అత్యల్పంగా వుందనిభావిస్తే మహర్ భారీఎత్తున వుండేలా చూడడానికి ఒక ఉద్యమాన్ని లేవనెత్తవచ్చు. పెళ్ళి మార్కెట్‌లో మగవాళ్ళ సంఖ్యనుబట్టి మహర్ నిర్ణయింపబడుతుంది అనే మాట మరచిపోరాదు.

7) అన్నింటికన్నా ముఖ్యమయింది ఇస్లాంలో వివాహానికి వున్న స్థానం. అది పరస్పర అంగీకారం మీద ఆధారపడే కంట్రాక్టు. కనుక వివాహం రద్దు అయితే కంట్రాక్టు ప్రకారమే మనవర్తి చెల్లించాలిగాని ఇతరత్రా ఇప్పించరాదు.

ఈ వాదనలకు భిన్నంగా జయానగాడే అనే పూనా కాలేజీ అధ్యాపకురాలు సెక్యులరిస్టు పత్రికలో అభిప్రాయ ప్రకటన చేసింది. ఆమె వాదన ఏ మంటే :-

1) ముస్లిం వివాహం కంట్రాక్టుకు, మామూలు వ్యాపార కంట్రాక్టుకు తేడావుంది. వివాహ కాంట్రాక్టువల్ల స్త్రీ పురుషులకు హోదా ఏర్పడుతుంది. కనుక సర్వులకూ వర్తించే క్రిమినల్ ప్రొసీజరు కోడు సెక్షన్లు ముస్లింలకు ఎందుకు వర్తించరాదో అర్థం కావటం లేదు.

2) సుప్రీంకోర్టు అన్ని కేసుల్లోనూ క్రిమినల్ కోర్టులో మనవర్తి ఇచ్చి తీరాలని ప్రకటించటం లేదు. మతశాసనం ప్రకారం, కంట్రాక్టు ప్రకారం భర్త చెల్లించిన మొత్తం చాలకపోతేనే క్రిమినల్ కోర్టు మనవర్తి ఇప్పిస్తుంది.

3) విడాకులు పొందిన ముస్లిం స్త్రీ వ్యభిచార జీవితం గడుపుతుంటే ఆమెకు మనవర్తి ఇవ్వరాదని 125 సెక్షన్‌లో 4,5 క్లాజులు స్పష్టీకరిస్తున్నాయి. స్త్రీలు పురుషులపై ఆధారపడకూడదు అనే మాట నిజమే కాని వాస్తవాన్ని గుర్తించాలి కదా! ఆమెను నిరాధారిగా వొదిలి వేయడం ఏమంత న్యాయం?

A C. No.

4) మనవర్తి ఇవ్వాల్సొస్తుందనయినా భయపడి త్వరపడి విడ
లివ్వరు ముసల్మాను భర్తలు. ఈ సుప్రీంకోర్టు తీర్పు కొనసాగితే, అది
విడాకులు తేలిగ్గా స్త్రీ పురుషులు పొందగలిగి వుండాలని, ఇష్టంలేని కాపుర
ఇద్దర్నీ బంధించడం అన్యాయమని ప్రపంచమంతా ఘోషిస్తోంది. ముస్
పురుషుడు తలాక్ అనే పదాన్ని మూడుసార్లు వుచ్చరించి భార్యకు విడ
లివ్వవచ్చు. ఈ హక్కును తీసెయ్యటానికి ముస్లిం సాంప్రదాయ వాదు
అంగీకరిస్తారా ? అనేది మరో ప్రశ్న.

5) సుప్రీం కోర్టు తీర్పు శాసనానికి వక్రభాష్యం చెప్తుందనే ప
చాలా పొరపాటు. కాలాని కనుగుణంగా శాసనానికి భాష్యంచెప్పి శా
లక్షాన్ని సాధించటం సుప్రీంకోర్టు కర్తవ్యం.

షాబుద్దీన్ బిల్లు మతఛాందస వాదులకు బలాన్ని చేకూరుస్తు
ముస్లిం స్త్రీలకు తీరని ద్రోహం చేస్తుంది. మతశక్తుల విజృంభణకు సా
పడుతోంది. ఒకేఒక వ్యవహార సంహిత ప్రవేశపెట్టాలనే భారత రాజ్యా
44 వ అధికరణంలో చెప్పిన దాని కోసం ఏ ప్రయత్నమూ జరగలేదు. ప
లకూ వర్తించే క్రిమినల్ ప్రొసీజర్ కోడు 125, 127 సెక్షన్‌లను ముస్లిం
వర్తింప చేయకుండా షాబుద్దీన్ బిల్లు ఉపకరిస్తుంది. ఇది తిరోగ
ప్రయత్నం. విశ్వమానవ హక్కులను దృష్టిలో పెట్టుకుంటే ముస్లిం
యెడ జరిగే అన్యాయాన్ని ఎదుర్కొనక తప్పదు. అందువల్ల ప్ర
కాములైన స్త్రీ పురుషులెల్లరూ ఈ బిల్లును వ్యతిరేకించటం అవశ్యకర్త

ఈనాటి స్థితి :- ఇపుడున్న ముస్లిం సమాజపు పరిస్థితిలో ఇస్లాం
సూత్రాల ప్రకారం ఇద్దతు కాలం వరకే మనవర్తి విడాకులివ్వబడిన భా
లభిస్తుంది. ప్రత్యేకంగా మనవర్తిని గురించి పెండ్లినాడుకాని తరు
కాని భర్తతో వేరే అగ్రిమెంటు వ్రాయించుకోగల సామాజిక చైత
ముస్లిం స్త్రీలకు లేదు భర్త ఎంత ఆస్తిపరుడయినా క్రిమినలు ప్రొసీ
కోడుక్రింద వచ్చే భరణం నెలకు 500 రూపాయలకు మించదు. ము
స్త్రీల ఇక్కట్లు వర్ణనాతీతం. వాటిని వారు అధిగమించటానికి కృషి జర
లేదు. వారు ఆజన్మాంతం హద్దులుదాటి ప్రవర్తించరాదు. ఖుర్

ప్రకారం, ఆచారాల ప్రకారం జీవించాలి. అధిగమిస్తే కొరడా దెబ్బలు, ఎదురు తిరిగితే శిక్షలు, చిత్రహింసలు. అనార్కలిలాంటి సజీవ సమాధులు. మతం, పురుషుడు ఈ రెండూ ఆమె వ్యక్తిత్వాన్ని వమ్ము చేస్తున్నాయి. శక్తి సామర్థ్యాలను కుంచించి వేస్తున్నాయి. నఖ శిఖ పర్యంతం బురఖాతో కప్పి వేస్తున్నారామెను. నోరెత్తి ఏమాట అనరాదు; ఏ హక్కు కోరరాదు. ఏ పరపురుషునిముందూ కష్ట గాధలను వ్యక్త పరచరాదు. ఇక సాటి స్త్రీలతో చెప్పే అవ్వత అసలే పనికిరాదు. సాటి వారితో పంఘూలు పెట్టరాదు. ఏ మాత్రం తలఎత్తి తిరిగినా ఆమెను విధ్వంసం చేస్తారు. హతమారుస్తారు. అందువల్ల మత ప్రవచనాలు సైతం అమల్లో లేవనేది నగ్నసత్యం. ఏ కొద్ది మందో తప్ప స్త్రీలు సాక్షాత్ దున్నబడే భూమితో సమానంగా జీవిస్తున్నారు. కేవలం పిల్లల్ని కనడానికి, భర్త సంతృప్తికే ఆమె బ్రతకాలి.

# 6. దత్తు (ADOPTION)

అరబ్బు దేశంలో మహమ్మదులకు పూర్వం దత్తు ఉండేది. మహమ్మదు జయీద్‌ను దత్తు చేసుకున్నాడనే కథ ప్రచారంలో ఉంది. కాగా ఒకచోట ఖుర్ఆన్‌లో దత్తు కుమారుడు జారజ పుత్రుడు (జఘనం నుండి పుట్టినవాడు) కానేరడని మహమ్మదు చెప్పాడు.

"భార్యను తల్లి అంటే ఆమె అతనికి తల్లి కావటం లేదు. అలాగే నీవు ఎవరినైనా నీ కుమారులని చెప్పినా వారు నీ కుమారులు కానేరరు."

(సురా 33 : 4)

"జయ్యద్ తన భార్యకు విడాకులిచ్చినపుడు, మేము ఆమెను నీకు ఇచ్చినాము ; ఎందుకంటే ఇక ముందు దత్తు కుమారుల భార్యలు - విడాకులివ్వబడినవారు - వివాహం చేసుకోవడానికి నిషిద్ధంకారని చెప్పడానికి అల్లాహ్ ఆజ్ఞ పాలింపబడవలెను." (33 : 37)

ఈ ఆయతు దైవదూత 'ప్రవక్త' ను ఉద్దేశించి చెప్పాడట. దీనిలో దత్తు కుమారుడు అనే పదం వాడబడింది. కనుక ఇస్లాం దత్తును ఆమోదించింది అని కొందరి వాదన.

ఏదైనా ఆచారంగా ముస్లిం సమాజంలో దత్తులేదు ఈనాడు. పెంచుకుంటున్నారు. ప్రేమమీద ఆస్తులిస్తున్నారు అంతే. హిందువులలోలాగ దత్తత విధానం లేదు.

1972 లో రాజ్యసభలో దత్తత బిల్లు ప్రవేశ పెట్టబడింది. 1976 లో పార్లమెంటు సెలెక్టు కమిటీ సిఫారసు చేసింది. దాంతో సనాతన చాంధస ముసల్మానులు విజృంభించి వ్యతిరేకించారు. ముస్లిం బాలబాలికలను ఇతర మతాలవారు దత్తు తీసుకొని వారివారి మతాల పద్ధతిలో పెంచుతారని, అది తమకు తీరని అపచారమని ప్రచారం చేశారు. బీదలుగా, అనాథలుగా ముస్లిం బాలబాలికలు ఆకలి బాధకు తాళజాలక చనిపోయినా ఫరవాలేదు కాని ఇతర మతాలవారు ఆ బాలబాలికలను పెంచుకోరాదు.

అసలు అభ్యంతరం అదికాదు. అన్ని మతాలవారికి వర్తించే దత్తత బిల్లు ఆమోదించబడితే మెల్లమెల్లగా మతపరమైన ధర్మశాస్త్రాల పాలన నశిస్తుందని విపరీతమైన భయం. ఈ సందర్భంలో ముస్లిం దేశాలతీరును పరిశీలించటం అవసరం. ట్యునీసియాలో దత్తు చెల్లుతుంది. అంటే ట్యునీసియా ఆధునిక ప్రపంచంలో భాగస్వామ్యం పొందుతున్నదన్నమాట. మరి భారత ముస్లింల స్థితియో ! ఎక్కడేసిన గొంగళి అక్కడే ఉన్నది.

1956 వరకు దేవదాసీలలో తప్ప తక్కిన హిందువులలో బాలికలను దత్తు చేసుకోవడానికి వీలులేదు. ఇప్పుడు శాసనం ఆ సౌకర్యం కలిగిస్తున్నది ముసల్మానులలో బాలురను గాని, బాలికలను గాని దత్తు చేసుకునే పద్ధతి లేదు. కనుక ఈ సందర్భంగా స్త్రీ పురుష వివక్ష ఉందని చెప్పలేము.

—(०)—

# 7. పిల్లల సంరక్షకత్వం (GUARDIAN SHIP

పిల్లల సంరక్షకత్వం రెండు రకాలు: ఒకటి పిల్లల స్వాధీనాని సంబంధించినది 'హిజ్నత్'. రెండవది పిల్లల ఆస్తులకు సంబంధించినది

పిల్లల పెంపకం విషయం (హిజ్నత్) :- I) i) బాలుడు 7 సంవత్సరా వయస్సునిండే వరకు, బాలిక వ్యక్తురాలయ్యే వరకు (వివాహిత అయినా లేక అవివాహిత అయినా) తల్లి, ఇతర స్త్రీ బంధుగుల అధీనంలో ఉంటారు. ఈ దిగువ వరుసక్రమం ప్రకారం పోషణ బాధ్యతను స్వీకరించేవారు ఉంటారు.

1] తల్లి 2] తల్లి తల్లి 3] తండ్రి తల్లి 4] సోదః 5] సోదరి కుమార్తె 6] పినతల్లులు, పెదతల్లులు 7] మేనత్తలు 8] తల్లి దండ్రుల మేనత్తలు.

వీరు లేక పోతే

1] తండ్రి 2] తండ్రి తండ్రి 3] సోదరుడు 4] తండ్రి కుమారుడు (సవతి సోదరుడు) 5] సోదరుని కుమారుడు 6] సవతి సోదరుని కుమారుడు 7] పెదతండ్రి, పినతండ్రి 8] తండ్రి సవతి సోదరుని కుమారుడు. 9] తండ్రి సోదరుని కుమారుడు 10] తండ్రి సవతి సోదరుని కుమారుడు. తరువాత ఇతర బంధుగులు.

ii) బాలుడు 7 సంవత్సరములు దాటిన వాడయినప్పుడు, వ్యక్తురాలయిన అవివాహిత కుమార్తెకు పోషణ బాధ్యత పైనచెప్పిన తండ్రి తండ్రి తాలూకు బంధుగులు.

iii) ఈడేరిన బాలిక వివాహిత అయితే భర్త ఆమె పోషణకర్త

iv) అక్రమ సంతానం విషయంలో

7 ఏండ్లవరకు తల్లి 7 సంవత్సరాలు దాటిన బాల బాలికలకు మైనరు కోరిక ననుసరించి తల్లి దండ్రులలో ఎవరో ఒకరు.

II) పైన పేర్కొన్న గార్డియనులు ఎవరూ లేకపోతే కోర్టు నియమించిన వారు పెంపకపు బాధ్యత స్వీకరిస్తారు.

షియా ' లా ':-

1. రెండేండ్లలోపు వయస్సుకల బాలుడు, ఏడేండ్ల లోపుగల బాలిక తల్లి అధీనంలో ఉంటుంది. ఆమె లేకపోతే తండ్రి. అతడూ లేక పోతే తండ్రి తండ్రి.

2. రెండు సంవత్సరాల వయస్సుదాటిన బాలునికి, ఏడు సంవత్స రాల వయస్సుకల బాలికకు పెంపకపు బాధ్యత, హక్కు తండ్రివి. అతడు లేకపోతే తండ్రి తండ్రివి. తరువాత కోర్టు నియామకం.

పైన పేర్కొనబడిన స్త్రీలు కొన్ని సందర్భాలలో పిల్లలను తమ అధీ నంలో ఉంచుకునే హక్కును కోల్పోతారు. అవి ఏమంటే:

1) తల్లి విడాకులు పొందిన తరువాత రెండో పెండ్లి చేసుకుంటే పిల్లలు తండ్రి అధీనంలోకి పోతారు.

2) పిల్లకు దగ్గరబంధువు కానివానిని, అంటే పిల్లను వివాహమాడరాని వర్గంలో లేనివానిని వివాహమాడితే.

3) పిల్ల పిల్లవాని తండ్రియొక్క నివాసగృహానికి దూరంగా ఆమె తన భర్తతో కాపురం ఉంటే.

4) ఆమె అవినీతికర జీవితం సాగిస్తుంటే, అంటే వ్యభిచారిణి అయితే.

5) ఆమె పిల్ల పిల్లవాడిని గురించి తగు శ్రద్ధ జాగ్రత్త తీసుకోక పోతే.

మైనరు బాలిక ఈడేరక పోయినా లేక దాంపత్యజీవితం సాగించ టానికి అనువైన వయస్సును పొందక పోయినా భర్త సంరక్షకుడుగా ఉండ టానికి అంటే ఆమెను అధీనంలో ఉంచుకోటానికి అనర్హుడు. అపుడు ఆమె తల్లి అధీనంలో ఉండాలి. అలాగే బాలికను అధీనంలో ఉంచుకోటానికి హక్కున్న పురుషుడు ఆమెకు దగ్గర బంధువు కాకపోతే అంటే వివాహ నిషేధపు వర్గంలోనివాడు కాకపోతే అతడు ఆ హక్కును కోల్పోతాడు.

పిల్లల ఆస్తి విషయమై సంరక్షక కర్తలు:

వీరు మూడురకాలుగా ఉంటారు.

1) లా ప్రకారం సంరక్షకులు.
2) కోర్టుచే నియమింపబడినవారు.
3) వాస్తవానికి గార్డియనులు.

1. లా ప్రకారం సంరక్షకులు రెండు రకాలవారు.
ఎ) సహజ సంరక్షకులు.
బి) వీలునామాద్వారా నియమింపబడినవారు.

ఈ క్రింది వరుసక్రమంలో వారు బాలబాలికల ఆస్తికి లా ప్రకారం సంరక్షకులు.

1) తండ్రి
2) తండ్రి వీలునామాలో సంరక్షకునిగా పేర్కొనబడిన వ్యక్తి.
3) తండ్రి తండ్రి
4) తండ్రి తండ్రిచేత వీలునామాద్వారా సంరక్షకుడిగా నియమింపబడిన వ్యక్తి.

వీరు లేనప్పుడు కోర్టువారు మైనరు శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని గార్డియనును నియమిస్తారు ఇదంతా చదివినతరువాత గ్రహించే విషయాలు ఏమిటి ? స్త్రీలు తమ సంతానపు ఆస్తికి సంరక్షకులుగా ఉండటానికి అసలు (కోర్టు నియమిస్తే తప్ప) వీలులేదు. చిన్నవయస్సులో ఉన్నపుడే పిల్లలను పెంచేనిమిత్తం, తమ ఆధీనంలో ఉంచుకోవచ్చును. తరువాత తండ్రుల అధీనంలో ఉంటారు పిల్లలు. అంటే నవమాసాలు గర్భానమోసి నానా కష్టాలూపడే కన్నతల్లికి చాకిరీ హక్కుతప్ప మరేమీలేదు. ఈ 'హిజ్నత్' ను గొప్పగా వర్ణిస్తూ ఇస్లాము మతాభిమానులు గ్రంథాలు వ్రాస్తున్నారు. (చూడుడు "The Woman" by M. H. KIDWA; Light & Life Publishers 1978.) ఇంతకన్నా పచ్చిమోసం మరొకటిలేదు. స్త్రీలను చిన్నచూపు చూసే క్రీ.శ. 7వ శతాబ్దపు పరిస్థితులు ఈనాడులేవు.

ప్రపంచం మారుతున్నది. అయినా ఆ ధర్మసూత్రాలే ఉత్కృష్టాలని వాదించటం అజ్ఞానం అన్నా కావాలి, అంధవిశ్వాస ఫలితమన్నా కావాలి, లేక పిచ్చిదిగా అన్నా అయి ఉండాలి. ఒకటి మాత్రం సత్యం. ఏదో ఒకటి కాకపోదు. కన్నతల్లి బిడ్డలఆస్తికి సంరక్షకురాలు కాదు. వారికి గార్డియనుగా అంతకన్నా పనికిరాదు. ఇది ఇస్లాంలో తల్లికిచ్చిన స్థానం!!!

ముస్లిం దేశాలు ఉత్తర ఆఫ్రికానుండి సింగపూరు ఇండోనీషియా దాకా ఉన్నాయి. ఈజిప్టు, సిరియా, లెబనాన్, జోర్డాన్, ఇరాక్, ఇరాన్‌లలో స్త్రీలు వివాహం కాకముందు, అయిన తర్వాతకూడా ఉద్యోగాలు చేస్తున్నారు. ఈజిప్టు, లెబనాన్, ఇరాన్‌లలో ఉద్యోగాలుచేసే స్త్రీల సంఖ్య పెరిగింది. వ్యాపార సంస్థలకు అధిపతులుగా ఉన్నారు. పత్రికా రచయితలుగా ఉన్నారు. ఇరాక్‌లో ఒక స్త్రీ మంత్రిగా ఉన్నది. బంగ్లాదేశ్‌లో ప్రధాన ప్రతిపక్షమైన అవామీలీగ్‌కు ముజబుర్ రహమాన్ కుమార్తె నాయకత్వం వహిస్తున్నారు. పాకిస్తానులో పెద్ద ప్రతిపక్షమైన పీపుల్సు పార్టీకి భుట్టో భార్య, కూతురు నాయకత్వం వహిస్తున్నారు. ఈనాడు ఇరాన్‌లో ఖుమేనీతో గెరిల్లాలుగా అనేకమంది స్త్రీలు పోరాడుతున్నారు. అనేక దేశాల పార్లమెంట్లలో సభ్యులుగా ఉన్నారు. అవి అన్నీ వదిలివేయండి. మరొక రకంగా ఆలోచిద్దాం. ఇజ్రాయిల్ దేశానికి ప్రధానమంత్రిగా గోల్డుమియర్ పనిచేసింది. శ్రీలంకకు బండారునాయకే ముఖ్యమంత్రిగా వ్యవహరించింది. 1966నుండి (మధ్యలో 3ఏండ్లు తప్ప) ఇండియాలో ఇందిరాగాంధీ ప్రధాన మంత్రి పదవి నిర్వహిస్తున్నది. నాలుగేండ్లనుండి బ్రిటనుకు ప్రధానమంత్రిగా అధికారం చలాయిస్తున్నది మార్గరెట్ థాచర్. వాదన కోసం అనుకుందాం కాసేపు. వీరంతా ఇస్లాం మతాన్ని స్వీకరించారనుకోండి. వీరు తమ కుమారులకు, కుమార్తెలకు గార్డియనులుగా ఉండే అర్హత కోల్పోవాలన్నమాట. అహా! ఇస్లాం మత మౌఢ్యమా, ఎన్ని వెర్రితలలు వేస్తున్నావు! ఇస్లామేతరుల సంగతి వదలివేయండి. మనదేశంలో ఎంతోమంది ముస్లింవనితలు గొప్పగొప్ప చదువులు చదివి, ఉన్నత డిగ్రీలు సంపాదించి, ఉన్నతోన్నత పదవులను నిర్వహిస్తున్నారు ప్రభుత్వ కార్యాలయాలలో, విశ్వవిద్యాలయాలలో. అటువంటివారుకూడ తమపిల్లల ఆస్తికి,

కొంచెం ఎదిగిన పిల్లలకు సంరక్షకులుగా ఉండరాదంటుంది ఇస్లాం. మార్చరాదు ధర్మసూత్రాన్ని అంటారు పురుషాధిక్యత నిలబెట్టాలనిచూచే మౌల్వీలు. ఉలేమాలు. ప్రపంచం శరవేగంతో పరుగెడుతున్నా వెనక్కు వెనక్కు జరిగే ఈ ముస్లిం సమాజాన్ని ఎలా సంస్కరించాలి ? ఏం చేయాలి ? జిజ్ఞాసువులకు ఇది తీరని ప్రశ్న. స్వేచ్ఛా కాముకులకు ఇది ఎడతెగని సవాలు. ఇది ముస్లిం స్త్రీల వ్యక్తిత్వానికే గొడ్డలిపెట్టు. తాము పురుషుల భోగ్యవస్తువులుగా, ఇంటికి, పిల్లలకు వెట్టిచాకిరీచేసే పనిముట్లుగా మాత్రమే చలామణీ అగుట శోచనీయం కాదా ? ఖుర్‌ఆన్‌లో, షరియా చట్టంలో కూడా స్త్రీల అణచివేతకు ఇలా ఎన్నో మరెన్నో దాఖలాలు తెలిశాయి కదా ? ఇక స్త్రీలు తమ బంధ విముక్తికి వారే ప్రయత్నించక తప్పదు.

# 8. వారసత్వం

మహమ్మదు ఇస్లాం మతాన్ని స్థాపించకముందు ముస్లింలు బాలిక లను చంపేవారు. ఖురాన్ "అన్‌నహ్ల" అనే పేరుగల సురాలో 57-60 ఆయతులలో ఇలా ఉంది.

"వీరిలో ఎవరికైనా కూతురు పుట్టిన శుభవార్తను అందిస్తే అతని ముఖాన్ని నల్లనిఛాయలు ఆవరిస్తాయి. అతడు లోలోన కుమిలిపోతాడు. ఈ దుర్వార్త తరువాత ఎవరికైనా ఎలా ముఖం చూపాలని, అతడు మనుషులకు నక్కి తిరుగుతూ ఉంటాడు. అవమానాన్ని భరిస్తూ కూతుర్ని ఉంచుకోవాలా లేక ఆమెను మట్టిలో పాతిపెట్టాలా? అని ఆలో చిస్తాడు-చూడండి! వీరు దైవం విషయంలో చేసే తీర్పులు ఎంత దుర్మార్గ మైనవో!"

ఆడపిల్లలను చంపేసే ఆచారం ఉన్నది. దానిని 'హరాము' చేశాడు మహమ్మదు.

అంతటితో ఆగలేదు. వారసత్వం విషయంలో స్త్రీలకు ఆయన గొప్ప మేలుచేశాడు అనాడు.

ఒక పురుషుడు చనిపోయాడనుకోండి. అతని ఆస్తి పంపిణీని గురించి అనేక రకాలుగా ధర్మసూత్రాలను చెప్పాడు. ముఖ్యమైనవి మనకు గమనార్హాలు.

నిశ్చితమైన భాగాన్ని పొందేవారిని 'భాగస్తులు' (Sharers) అని పేర్కొన్నాడు.

మిగతావారిని రెండు రకాలుగా విభజించాడు. 1) మిగతాది పుచ్చు కునేవారు 2) దూరపు బంధువులు.

నిర్ణీతమయినన వాటాలు పొందేవారిలో కొందరు:-

1\. ఎ) కుమారుడుకాని కుమార్తెకాని ఉన్నా లేక కుమారునికి, కుమారుని కుమారునికి బాలబాలికలు ఉన్నా భార్యకు ⅛ వంతు. అలాంటివారు

లేనపుడు భార్యకు $\frac{1}{4}$ వంతు. అనేకమంది భార్యలుంటే పై పరిస్థితులన బట్టి వారందరికి కలిసి $\frac{1}{8}$ లేక $\frac{1}{4}$ వంతు.

ఒక స్త్రీ చనిపోయింది అనుకోండి. భర్తవాటా ఎంతో పరిశీలిద్దాం కుమారుడుగాని కుమార్తెగాని ఉన్నా లేక కుమారుడు, మనుమడు వీళ సంతానం ఉన్నా భర్తకు $\frac{1}{4}$ వాటా.

అలాకాక పై చెప్పినవారు లేకపోతే భర్తకు $\frac{1}{2}$ వాటా. ఇది సున్నీ లకు వర్తించే ధర్మసూత్రం. షియా ధర్మసూత్రం ప్రకారం వాటాల మారవు. కాగా చనిపోయిన మనిషి సంతానం, వాని సంతానం ఉంటే భర్తకు $\frac{1}{4}$ వాటా. వారు లేకపోతే $\frac{1}{2}$ వాటా.

అలాగే

చనిపోయిన పురుషుడికి సంతానం, సంతానానికి సంతానం ఉంటే భార్యకు $\frac{1}{8}$ అలాంటి వారు లేకపోతే $\frac{1}{4}$.

అనేకమంది భార్యలున్నా అందరికీకలిపి $\frac{1}{8}$వాటా, లేక $\frac{1}{4}$ వాటాయే. ఇందులో గమనించదగిన తేడా ఏమంటే—

సంతానం వారి సంతానం ఉంటే భార్యకు $\frac{1}{8}$ వంతు భర్త ఆస్తిలో అలాంటి సంతానం లేకపోతే భార్యకు $\frac{1}{4}$ వంతు భర్త ఆస్తిలో.

మరి భార్యకు భర్త ఆస్తిలోనో సంతానం, వారిసంతానం ఉంటే $\frac{1}{4}$ వంతు భార్య ఆస్తిలో.

అలాంటి సంతానం లేకపోతే $\frac{1}{2}$ వంతు భార్య ఆస్తిలో. అంటే భర్త ఆస్తిలో భార్యకువచ్చే వాటా భార్య ఆస్తిలో భర్త వాటాలో సగం అన్న మాట. మరోరకంగా చెప్పాలంటే భర్తవాటా = 2 × భార్యవాటా.

2. కూతుళ్ళు, కుమారులు.

1) కుమారుడు లేనపుడు ఒక కూతురుఉంటే ఆమెకు $\frac{1}{2}$ వంతు కూతుళ్ళుఉంటే అందరికీ కలిపి $\frac{2}{3}$ వంతు.

2) కుమారుడు లేక కుమారులు ఉంటే వారితో కలిసి నిర్దిష్టమైన వాటాలు రావలసినవి తీసివేసి మిగతా ఆస్తిని పంచుకుంటారు కుమార్తెలు.

ఈ సూత్రం హనాఫీ, షియా శాఖలకు రెంటికీ వర్తిస్తుంది. ఇక కుమార్తెలు కుమారులు ఎలా పంచుకుంటారో చూద్దాము.

ఒక ముసల్మాను పురుషుడు చనిపోయాడు అనుకుందాము. అతనికి భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. అపుడు భార్యకు $\frac{1}{8}$ వంతు మిగతాది $1 - \frac{1}{8} = \frac{7}{8}$

అందులో కుమారునికి $\frac{2}{3} \times \frac{7}{8} = \frac{7}{12}$; కుమార్తెకు $\frac{1}{3} \times \frac{7}{8} = \frac{7}{24}$
అంటే కుమారునికి కుమార్తెకన్న రెట్టింపు వాటా.

ఒక కుమారుడు = ఇద్దరు కుమార్తెలు (వాటాల విషయంగా). అంటే ఒక పురుషుడు = ఇద్దరు స్త్రీలతో సమానం.

ఇదే సూత్రం అన్న తమ్ముళ్ళు, అక్క చెల్లెళ్ళకూ వర్తిస్తుంది. కుమారుని కుమారులకు, కుమారుని కూతుళ్ళకూ వర్తిస్తుంది.

మొత్తంమీద తేలిందేమంటే ఒక్క తల్లితండ్రి విషయంలో తప్ప (అవయినా చనిపోయిన వ్యక్తికి సంతానం, కుమారునికి సంతానం ఉంటే) వాటాల విషయంలో వివక్షలేదు. ఇద్దరికీ $\frac{1}{6}$ వంతు వస్తుంది.

కాగా, చనిపోయిన వ్యక్తికి సంతానం, కుమారునికి సంతానం లేకపోతే తల్లికి $\frac{1}{3}$ వంతు మాత్రమే వస్తుంది. (దానికి కొన్ని షరతులు ఉన్నాయనుకోండి.)

చనిపోయిన వ్యక్తికి సంతానం, కుమారుని సంతానం లేకపోతే తండ్రి వాటాదారుల (Sharers) వాటా పోను మిగతాదానికి ఇతరులతో కలిసి పంచుకునే హక్కు పొందుతాడు.

ఉ॥ ఒకవ్యక్తి చనిపోయాడు అని భావిద్దాము. అతనికి భార్య, తల్లి, తండ్రి ఉన్నారు. అంటే సంతానం లేదు.

భార్యకు $\frac{1}{4}$.

అప్పుడు భార్యకు $\frac{1}{4}$, తల్లికి $\frac{1}{3} \times (1 - \frac{1}{4}) = \frac{1}{3} \times \frac{3}{4} = \frac{1}{4}$; తండ్రికి $1 - (\frac{1}{4} + \frac{1}{4}) = 1 - \frac{1}{2} = \frac{1}{2}$ అంటే తల్లికన్నా ఎక్కువే తండ్రికి వస్తుంది.

అలాకాక తల్లి తండ్రిమాత్రమే అతనికి వున్నప్పుడు భార్యలు లేరు సంతానం లేదు, అప్పుడు తల్లికి 1 వంతు.

మిగతాది తండ్రికి అంటే 1 - 1 = $\frac{2}{3}$ వంతు.

ఇలా సర్వేసర్వత్రా పురుషుడు ఇద్దరు స్త్రీలతో సమానము అనే సూత్రం (పై చెప్పిన ఒక్క సందర్భంలో తప్ప) వర్తిస్తుంది.

"పురుషుని భాగం ఇద్దరు స్త్రీల భాగానికి సమానం" (ఖుర్ఆన్ 4:11) ఇదే వైఖరిని మహమ్మదు దస్తావేజులపై సాక్షిసంతకాల విషయంతో కూడ ప్రదర్శించాడు. దస్తావేజుపై ఇద్దరుపురుషులు సాక్షిసంతకం చేయాలట. లేకపోతే ఒక పురుషుడు మరియు ఇద్దరు స్త్రీలు దస్కతు చేయాలట. ఇలాంటి వ్యత్యాసాలు కోకొల్లలుగా మనకు దర్శన మిస్తూనేవుంటాయి.

"ఇద్దరు పురుషులను దానికి సాక్షులుగా పెట్టుకోవాలి. ఇద్దరు పురుషులు లభించని పక్షంలో, ఒక పురుషుడు, ఇద్దరు స్త్రీలు సాక్షులుగా ఉండాలి. ఎందుకంటే వారిలో ఒకామె మరచిపోతే, రెండవ స్త్రీ ఆమెకు జ్ఞాపకం చేస్తుంది." (ఖుర్ఆన్ 2 : 282)

ఇంతకుపూర్వం చెప్పినట్లు స్త్రీలకు వాటాలు ఏర్పరిచాడు మహమ్మదు.

"తల్లిదండ్రులు, దగ్గర బంధువులు విడిచివెళ్ళిన ఆస్తిలో స్త్రీలకుకూడ భాగంఉంది - అది తక్కువైనాసరే, లేక ఎక్కువైనా సరే." (ఖుర్ఆన్ 4:7)

ప్రశ్నఅల్లా ఏమంటే 7వ శతాబ్దిలో మహమ్మదు ఏర్పరచిన సూత్రం (పురుషుని వాటా ఇద్దరు స్త్రీల వాటాతో సమానం అనేది) ఇరవయ్యో శతాబ్దంలో అనుసరించాలా అనేది. ఇది చర్చనీయాంశం కాదా! తేడాలను నేడు ఆమోదించగలమా! కనుక మార్పు అనివార్యం అనక తప్పదు. ఇది స్త్రీ పురుష వివక్ష అనటంలో సందేహంలేదు. దీని విపరీతపరిణామం ఇటీవల పాకిస్తాన్‌లో కన్పడుతున్నది. పాకిస్తాన్ ఇటీవల (జియా నియంత అయినతరువాత) ముసల్మాను రాజ్యంగాం చలామణీ అవుతున్నది. అందులో షరియత్ 'లా' అంటే ముసల్మాను ధర్మశాస్త్రం అమలుపరచాలనే ప్రయత్నం సాగుతున్నది. ఆ ధర్మశాస్త్రం క్రూరమూ, అన్యాయము కూడాను. దొంగతనంచేస్తే చేతులుతెగనరకాలి. హత్యకుబదులు హత్య. నిందితుని ప్రాణాన్ని

తీయమని కోరే హక్కు హేతువాది బంధువులకు ఉంటుంది. వ్యభిచారిణికీ వ్యభిచార పురుషుడికి నూరు కొరడా దెబ్బలు. పవిత్ర స్త్రీపై వ్యభిచార నిందారోపణ చేసి సాక్ష్యం తేలేని వ్యక్తికి ఎనభై కొరడా దెబ్బలు. మచ్చుకు ఇవి కొన్ని మాత్రమే. ఇది మధ్యయుగపు ధర్మశాస్త్రం. ఇపుడు దీనిని అమలు జరిపి న్యాయస్థానాలలో పని జరిగే తీరును కూడా నిర్ణయిస్తారట. ఒక పురుషుడి సాక్ష్యం ఇద్దరు స్త్రీల సాక్ష్యంతో సమానమని ఇటీవల శాసనం చేస్తామన్నారు పాకిస్తానులో. దాంతో సనాతన స్త్రీలు సైతం ఆందోళనలో పాల్గొన్నారు. ప్రభుత్వం దుర్మార్గంగా ఆ ఊరేగింపుపై లాఠీఛార్జి చేసింది. ఇది ఆ దేశంలో ఎంతో అలజడికి దారితీస్తున్నది. మత ధర్మాల ప్రకారం ప్రజా జీవితాన్ని, లౌకిక వ్యవహారాలను శాసించే రోజులు గతించాయని ఎంత త్వరగా పాలకులు, మతాధిపతులు గ్రహిస్తే అంతమంచిది అందరికీ.

—(o)—

# 9. వేర్పాటు (SEGREGATION)

ముసల్మాను సమాజంలో ఉన్న పరదాపద్ధతి ఆధునికుల విమర్శల
గురి అయింది. దానినే తమ ప్రత్యేకతగా, విశిష్టతగా సనాతన ముసల
నులు పేర్కొంటున్నారు. పలురకాల వాదనలతో సమర్థిస్తున్నార
ఆ పద్ధతిని, ఆ ఆచారాన్ని దూషించినా, భూషించినా విషయం సంపూర్ణం
తెలిసికొని దానిని గురించి, దాని మంచి చెడ్డల గురించి, దానిని కొనసా
నివ్వాలా లేక అంతం చెయాలా అనే దాని విషయమై - ఒక నిర్ణయాని
రావడం అవసరమవుతోంది. అందుకు ఎంతో విషయ పరిశీలన, సామాజి
అవగాహన, చారిత్రిక దృష్టి, ధర్మశాస్త్ర పరిజ్ఞానం, వివేచనా దృక్పథ
మనకు కావాలి.

మనం మున్ముందుగా కొంత చరిత్రను అధ్యయనం చేయాలి. కం
మూలాలను తిని జీవితం వెళ్ళపుచ్చుకునే రోజుల్లో, విత్తనాలు వెదజ
తద్వారా పెరిగిన పైరును కోసికొని భుక్తి గడుపుకునే కాలంలో స్త్రీకి పు
షునితో సమాన హోదా ఉండేది. ఆనాడు దేవతలు ముఖ్యంగా స్త్రీ
మూర్తులు. గ్రీసులో, రోములో, మనభారతదేశంలో స్త్రీదేవతల దేవాలయా
ఉండేవి. స్త్రీలే పూజారిణులుగా ఉండేవారు. ప్రవక్తలుగా, న్యాయాధిపత
లుగాకూడ ఉండేవారు. ఈజిప్టులో, బాబిలోనియాలో, ఫొనీషియాలో స్త్రీల
మతపరంగా చాలప్రాముఖ్యత ఉండేది. సింధు నాగరికతలో 'అమ్మ తల్లి'
పూజలుజరిగేవి. ఈనాడది గ్రామదేవతపూజగా దక్షిణాదిన మనకు దర్శనమిస్త
న్నది.తరువాత కాలంలో పరిస్థితిమారింది. సమాజంలో ఉత్పత్తి విధానా
మారినాయి. పురుషులకు ప్రాధాన్యత వచ్చింది. దాంతో పూజచెయ్యటం
బోధించటం, చదువు చెప్పటం, ఉపదేశం చెయ్యటం పురుషులు మాత్రమే
చేయదగు పనులుగా కేటాయింపు చేసుకున్నారు పురుషులు. తరువాత దే
ళ్ళంతా పురుషులే. ప్రవక్తలంతా పురుషులే. మతకర్తలంతా మగవారే. మో
(MOSES),మహావీరుడు, బుద్ధుడు, ఏసుక్రీస్తు, మహమ్మదు అంతాపురుషు
ప్రజాజీవితాన్ని పాలించింది, శాసించింది, నడిపింది ఆనాడు వారే. సాధా
రణంగా క్రొత్తమతాలు ఆవిర్భవించినపుడు స్త్రీలకు ప్రవేశం ఉంటుంది

రిగణన ఉంటుంది. తరువాత అది పోతుంది. యూదుల దేవాలయాలలో ముదట్లో స్త్రీలు పూజలు చేసేవారు. క్రీస్తు వాటికి ఆయనకు అనేకమంది స్త్రీ అనుయాయులు ఏర్పడ్డారు. అలాగే మహమ్మదు భార్య ఖదీజా, కుమార్తె తీమా ఆయన మత వ్యాప్తి విషయంలో ఎంతో కృషిచేశారు. మతాలు లద్రొక్కుకున్న తరువాత స్త్రీలు గృహిణులుగా మిగిలిపోయారు. హిందూ శంలోకూడ అదే జరిగింది. వేదకాలంలో స్త్రీలకు ఉన్న మతపరమైన ధికారం, హోదా తరువాత మృగ్యమయింది. దీనికీ, రాజకీయాలలో రిగేదానికీ పోలికవుంది. జాతీయ విముక్తి పోరాటాలలో ముఖ్యంగా ఫ్రికాలో పెక్కు దేశాలలో స్త్రీలు పాల్గొన్నారు. విజయం లభించిన రువాత వాళ్ళను వంట ఇళ్ళకు పొమ్మన్నారు. ఇంకొక విషయం సన్యాసం రవప్రదం కావడం మొదలైన తర్వాత స్త్రీని వ్యామోహ వస్తువుగా, పతన తువుగా నిర్ణయించి ఆమె స్థానాన్ని మరీ దిగజార్చారు. ఇది ఆదిమ మానవ సంస్కృతి ఫలితంగా జరిగిన మార్పు. అలా స్త్రీల పతనానికి తాలు, సిద్ధాంతాలు, ధర్మశాస్త్రాలు, పురుషాధిపత్యం అన్నీ కలిసి పని శాయి.

స్త్రీలను గురించిన ఈ వేర్పాటు పద్ధతి భారతదేశంలో ముసల్మానుల ందయాత్రలు సంభవించిన తరువాత ఉద్భవించిందని పలువురు అభి ప్రాయ పడుతున్నారు. అది సరికాదు. అంతకుముందే ఈ వేర్పాటు ద్ధతి హిందువులలో కూడా వ్యాప్తిలో ఉంది. దాని రూపాలు వేరు వచ్చును; కాని మౌలిక సూత్రం ఒకటే. దానికి ఉదాహరణలు చాలా న్నాయి. వస్తువుల ఉత్పత్తి విధానంలో స్త్రీకి ప్రముఖపాత్ర లేనపుడు ఆమె ఇంటిలో ఉండటం జరుగుతుంది. అప్పుడామె చేయగల కార్యం ంతానోత్పత్తి మాత్రమే. ఆ బాధ్యతను ఆమె నిర్వహించడం ఆమె కర్తవ్యం అయింది. అందులోను పురుషాధిక్యతకల సమాజం మెచ్చే పద్ధతిలో సంతానాన్ని పొందాలి ఆమె. అంటే ఆమె మగశిశువులను కంటే ఆమెకు మెప్పు లభించేది. పురుషసంతాన ప్రాముఖ్యతను గురించి ఆమెకు చిన్నప్పటినుండి పాఠాలు నూరిపోస్తారు తల్లిదండ్రులూ, బంధుగులూను. ఆమె సంతానం తన సంతానమేనని రూఢిఅవటానికి స్త్రీని తతిమ్మా పురుషుల నుండి వీలయినంత దూరంగా ఉంచటం ప్రారంభించాడు భర్త. దాంతో

ప్రారంభం అయింది వేర్పాటు పద్ధతి. పురుషులంతా ఏనాడో ఒకనాడు భర్తలు అవుతారు కనుక మొత్తం పురుషజాతి ఈ వైఖరిని అవలంబించింది. వారి చెప్పుచేతలలో ఉన్న సమాజం దానిని నియమంగా, ధర్మంగా మార్చింది. ఇలా జరిగింది హిందువులలో కూడ. ఇదే సంభవించింది ముసల్మాను సమాజంలో.

తెగలమధ్య మానవ సమాజంలో పోరాటాలు, యుద్ధాలు సాగినపుడు ఒక గుంపు మరోగుంపును చంపేవారు. శతృసంహారం ప్రజ్ఞాపాటవాలకు నిదర్శనంగా వీరోచితకార్యంగా చిత్రించబడింది ప్రజల మనఃఫలకాలలో. తరువాత మార్పు క్రమంగావచ్చింది. చేతికిచిక్కిన శత్రువును చంపేవాని కన్నా, తన పెంపుడు జంతువులాగే పెంచితే వారివల్ల చాకిరీ చేయించుకుంటే ఉపయోగకరమని గ్రహించింది మానవాళి. దాంతో బానిస విధానం పుట్టింది. స్త్రీలను యుద్ధంలో బందీలుగా తీసుకునేవారు. కొన్నికొన్ని పోరాటాలలో స్త్రీలు కూడా పాల్గొనేవారు; కాని కొన్నికొన్ని యుద్ధాలలో స్త్రీలు పాల్గొనకపోయినా ఓడిపోయిన వారి స్త్రీలను చెరపట్టేవారు. అంటే భర్త బానిస అయితే అతని భార్య కూడా బానిస అయ్యేది. ఇక పిల్లల సంగతి చెప్పనక్కరలేదు. అందమైన స్త్రీలు -శతృవుల బృందంలోని వారు- చేజిక్కితే వారిని వీరులు తమ లైంగిక అవసరాలకు వాడుకోవటం ప్రారంభమయింది. కొందరు వారిని ఉంపుడుగత్తెలుగా స్వీకరించటం కూడా జరిగింది. మరి ఇలా శతృకూటమికి చెందిన స్త్రీలను బందీలుగా, బానిసలుగా అసమ్మతిమీద లైంగిక వ్యాపారానికి సాధనాలుగా వాడుతున్నపుడు వారికి సంచార స్వాతంత్ర్యం ఏ వీరుడు ఇచ్చి తనకు ముప్పు తెచ్చుకుంటాడు; దాంతో అతడు వారి సంచార స్వాతంత్ర్యాలను అరికట్టాడు. అదే జరిగింది అన్ని సమాజాలలో ఆ దశలో. మొదట్లో తన తెగలోనిస్త్రీలను బానిస స్త్రీలకు కాపలాదార్లుగా, పెత్తందార్లుగా నియమించారు పురుషులు. అలా కొన్నాళ్ళు సాగింది. ఉల్లోగా ఉంపుడుకత్తె స్థాయిని చేరుకున్న బానిసస్త్రీ తన బానిసత్వాన్ని వదిలించుకోటానికి ప్రయత్నించి అందుకోసమై పురుషుని వలలో వేసుకొనేది. అంతటితో ఊరుకోక ఆమె అసలు తెగలోని భార్యతో పోటీపడక తప్పలేదు. అప్పుడు కుటుంబంలోని అధికృతకోసం, తగాదాలు కలతలు, మనస్పర్ధలు మొదలయినాయి. ఇది అశాంతికి దారితీసింది

దీనిని భరించలేని పురుషుడు అణచడానికి ప్రయత్నించాడు; కాని విఫలుడయినాడు. అప్పుడు అందరు స్త్రీలపై పురుషుడు ఆంక్షలు విధించాడు. వారికి నియమాలు ఏర్పరచాడు. వినయం, క్షమ, లజ్జ ఆమెకు విశేష లక్షణాలుగా ఉండాలన్నాడు. కుటుంబంలో స్త్రీలలో అంతస్తులు ఏర్పరచాడు. అత్త, ఆడుబిడ్డల అధికారం కోడళ్ళపై నెలకొల్పబడింది. కుమార్తెలపై తల్లి అధికారం సుస్థాపిత మయిందప్పుడు. ఇది ఒక్కసారిగా అమాంతంగా జరిగిన పనికాదు. సమాజ పరిణామ క్రమంలో సాగిన అనేక చర్యల పర్యవసానం. దాంతో కుటుంబంలో ఒకరకమయిన శాంతి ఏర్పడింది. కుటుంబం మొత్తానికి అతడే మకుటంలేని రాజు. అతడి తరఫున కుటుంబంలో శాంతి భద్రతలను నెలకొల్పుతారు తల్లులూ, అత్తలూ, మేనత్తలూ మొగయిరాలందరూ. చక్కని నిచ్చెనమెట్ల సమాజాన్ని నిర్మించి ప్రశాంతి తీసుకున్నాడు పురుషుడు. ఈ నియమాలను తలదాల్చింది స్త్రీ సమాజం. పురుషుడు విధించిన ఆంక్షలను సంతోషంగా స్వీకరించటం అలవర్చుకుందప్పటి నుండి. అతడు మంచివని ప్రకటించిన సద్గుణాలను పొందటానికి తహతహలాడింది; అంటే పురుషుడు శాసించిన విలువలను తమవిగా చేసుకుంది. అపుడు తాము పురుషుల క్రింద బానిస బ్రతుకు సాగిస్తున్నామనే స్పృహ కూడ వారికి కలుగలేదు. తాము జీవించే విధానమే ఉత్కృష్టమని ప్రచారం చేసుకుంటూ పాతివ్రత్య ధర్మాన్ని, సతీసచ్చరిత్రను సాధించటానికి అహర్నిశం కృషిచేసింది. ఈ స్థితి వచ్చినపుడు పురుషుడు స్త్రీపై సంపూర్ణ విజయం సాధించినట్లు అయింది. ఇక ఆమెను కాపలా కాయవలసిన అగత్యం అతనికి తప్పిపోయింది. ఇల్లువదలి బయటి ప్రపంచంలోకి పొమ్మని ఆ పురుషుడే ఆమెను కోరినా, చివరకు ఆదేశించినా ఆమె అంగీకరించలేక ఇంటిపట్టునే ఉంటాననే స్థితికొచ్చింది. గృహిణీ ధర్మమే ఉత్తమమని మనసారా వాదించి నమ్మింది. పురుషుడు తన అవసరాల కోసం ఏ మాటలయితే ఆమెకు చెప్పాడో ఆ మాటలనే ఆమె వల్లించింది. అది ఆమె పురుషుని ఎగతాళి చేయటానికి చేసే పనికాదు. త్రికరణశుద్ధిగా సాగించే కార్యక్రమం. అచంచల విశ్వాసంతో కూపస్థ మండూకంలా నాలుగు గోడలమధ్య, ఇతర పురుషుల దృష్టిపడని చోట, ఇతర పురుషులతో మాటామంతీ కూడ అవసరం లేనిచోట భద్రంగా ఇష్టపూర్వకంగా ఆమె కాలక్షేపం చేస్తుంది.

స్త్రీల వేర్పాటు విధానపు క్రమానుగత పరిణామాన్ని అసలు సం
ర్ణంగా అవగాహన చేసుకోటానికి ముమ్ముందుగా దీని రూపాలనుకూడ కొం
అధ్యయనం చేయాలి. కొన్నింటిని గురించి తెలుసుకోవటం మనకు అవ
శ్యకర్తవ్యం.

1) ఇంటిలో వేర్పాటు స్త్రీలు నివసించే భాగం, పురుషులు నివసిం
భాగం.

2) గృహంలో కూడ స్త్రీ తన పురుష బంధుగులు మామ, భా
మరిది, కుమారుడు, అన్న, తమ్ముడు మొదలయిన వారియెదుట నడయా
తీరులో తేడాలు గమనార్హాలు.

3) ఇల్లుదాటి ఆమె వెళ్ళవలసి వస్తే వెళ్ళతగిన ప్రదేశాలు వేరు
వుంటాయి.

4) ఇల్లుదాటి ఆమె వెడలినప్పుడు ఆమె వేషధారణ, ఆమెకుతో
అనివార్యం అయింది.

5) పరపురుషులు తన పురుష బంధువుల కోసం వచ్చినపుడు అ
కాని, వచ్చినవారుకాని సంచరించవలసిన పద్ధతి-తలుపు చాటునుండి సమ
ధానం చెప్పటం వగైరాలు.

6) ఆమె చేపట్టదగు వృత్తులు - నర్సింగు, టైపింగు, టీచింగ
గృహాలంకరణ, హోమ్‌సైన్సు లాంటివి కొన్ని మాత్రమే.

7) ఆమె అంతస్తు, హోదా - పురుషుని హోదాతో పోల్చితే చా
తేడాలుంటాయి. ఇలా ఎన్నో మరెన్నో చెప్పవచ్చు.

ఇక్కడ మనం ముఖ్యంగా మరొక విషయాన్ని విస్మరించరాద
భారతదేశం లాంటి దేశాలు పేద దేశాలు వ్యవసాయం ప్రధాన భూమి
వహిస్తున్నది. పురుషుడు వ్యవసాయంలో స్త్రీ తోడ్పాటును ఆశిస్తాడ
దాంట్లో పని విభజన మొదలవుతుందామెకు. నాగలి చేతబూని పొల
దున్నుతాడు పురుషుడు. స్త్రీ మాత్రం కలుపు తీస్తుంది, నాట్లు వేస్తుంది
విత్తనాలు చల్లుతుంది, పైరుకోత కోస్తుంది; గడ్డిమోపులు ఇంటికి తెస్తుంది

ధాన్యం తూర్పార పట్టటంలో సాయంచేస్తుంది. ఇలా వ్యవసాయం సాగే అన్ని దశలలోనూ - ఇంచు మించుగా - ఆమె ప్రమేయం ఉంటుంది. ఆమె శ్రమచేస్తుంది. అలాంటి పరిస్థితిలో బీద స్త్రీలను ఇళ్ళలోనే ఉండ మనటం పురుషుడికే నష్టదాయకం. కనుక తనతోపాటు పొలానికి రమ్మం టాడు. ఒకనాడు పశుసంపద తక్కువగా ఉన్న చైనాలో ఆమెచేత నాడి లాగించాడు పొలంలో పురుషుడు. అలాంటప్పుడు వారికి ఘోషా పెట్టటం కష్ట మవుతుంది. ఇంటిలో నుంచి బయటికి రాకూడదని, పరాయి పురుషుల దృష్టి వారికి సోకరాదని, పర పురుషులతో సంభాషించ రాదని ఆంక్షలు పెట్టడం అసౌకర్యం అవుతుంది. కనుక బీద స్త్రీలలో, ఖచ్చితంగా చెప్పాలంటే పొలాల్లో శారీరక శ్రమచేసే స్త్రీలలో స్త్రీల పేర్పాటు పద్ధతి నశించింది; కాని ఇక్కడ విచిత్ర పరిణామం సంభవించింది. కుటుంబానికి కాస్త ఆస్తి, వనరులు ఏర్పడగానే పురుషుడికి తన గౌరవం (ఇజ్జత్) జ్ఞాపక మొచ్చింది. తన వంశమర్యాద గుర్తుకువచ్చింది. వెంటనేతన కుటుంబంలో స్త్రీలకు పరదావద్ధతులు ప్రవేశపెట్టారు; స్త్రీలు ఈ పరిణామాన్ని ఆహ్వానించారు. వాళ్ళకు బండ చాకిరీ తప్పుతుందని వారు సంతోషించారు కాని దరిమిలా వారికి కలిగే ప్రమాదాన్ని వారు గుర్తించలేక పోయారు. దూరదృష్టి లేనివారు ఎప్పుడూ ఇలాగే చిక్కులలో పడతారు కదా! అదే సంభవించింది స్త్రీల పరంగా. శారీరక శ్రమ చేయకుండా పరదాలో ఉండటమే మహాద్భుతంగా పరిగణించడం సాగించారు స్త్రీలు. అప్పుడు సమాజంలో బీదవారు ధనవంతులను అనుకరించాలని ప్రయత్నించారు. కుల వ్యవస్థ అమలులో ఉన్న సమాజంలో తక్కువ కులాలని చెప్పబడే వారిలోని వారు పై కులాలుగా పేర్కొనబడే వారి అలవాట్లను, సంప్ర దాయాలను, జీవితరీతులను అలవర్చుకోవాలని తాపత్రయపడ్డారు. దీనినే ఎస్. శ్రీనివాసన్ అనే పండితుడు 'సంస్కృతీకరణ' (Sanskritization) అంటాడు. దీనికి ఉదాహరణ మత రంగులో కూడ చూడవచ్చును. 'బ్రాహ్మణ' కులంలో వారికి భగవంతునిపై భక్తి శ్రద్ధలు తగ్గి పూజా పునస్కారాలను తగ్గించు కుంటుంటే 'శూద్ర' కులంలోనివారు వాటిని పెంచుకుంటున్నారు. దళితులపై అత్యాచారాలు ఈనాడు శ్రామిక వర్గాలకు చెందిన 'శూద్ర' కులాల వారు చేయడం గమనార్హం.

పల్లె ప్రాంతాలలో బీద ముసల్మాను స్త్రీలు పరదాను 'పూర్తిగా' పాటించలేరు. కాని బస్తీలలో, నగరాలలో అధికాగా చోటు చేసుకున్నది. చిన్నచిన్న దుకాణాదారులు, వృత్తులవల్ల జీవించేవారు మొదలగు మధ్య తరగతిలో ఆర్థికంగా తక్కువస్థాయి వారు బస్తీలలో దీనిని సంపూర్ణంగా పాటిస్తున్నారు. వారికి విద్యాగంధం తక్కువ. వారే మతగురువుల అడుగు జాడలలో పయనించేది. మతగురువుల కుటుంబాలలో ఈ పద్ధతి మహా కట్టు దిట్టంగా అనుసరింపబడుతోంది. కాగా ధనవంతులు మధ్య తరగతిలో ఆర్థికంగా పైస్థాయికి చెంది - డాక్టర్లుగా, ఉపాధ్యాయినులుగా, అధ్యాపకులుగా వగయిరా ఉద్యోగాలు-చేస్తున్న స్త్రీలు పరదాను పాటించటం లేదు. ముస్లిం సమాజం వారిని ఏమీ అనదు. వారిని శాసించ ప్రయత్నించదు. తతిమ్మా వారిపై బుసకొట్టుంది. ఇదొక విచిత్ర గాథ.

ఇక పరదా తీవ్రతను పరిశీలించాలంటే మనదేశంలో వింధ్యకు ఉత్తరాన ఉన్న ప్రాంతాన్ని ముఖ్యంగా తీసుకోవాలి. ఉత్తరాదిన ఉన్న ఉధృతం దక్షిణాదిన లేదు. ఒక్క హైదరాబాదు నగరంలోను, తెలంగాణ ప్రాంతంలోని బస్తీలలోను కొట్టవచ్చినట్లు కన్పడుతుంది. దీనికి చారిత్రక కారణాలు ఉన్నాయి. ముసల్మాను రాజ్యం దక్షిణాదిన అంతగా విస్తరించ లేదు. అడపాదడపా వారి సామ్రాజ్యంలో ఆ ప్రాంతంలో కొన్ని భాగాలు చేరినా, అవి అలా ఎక్కువ కాలం ఉండలేదు. ముసల్మాను రాజ్యం ఒక్క హైదరాబాదు సంస్థాన ప్రాంతంలో తప్ప ప్రవేశ్యానలేదు.

ఈ ఆచార విస్తరణ, వ్యాప్తి వీటిని గమనించిన తరువాత ఈ ఆచారం యొక్క పద్ధతులు, రీతులు ఎలా ఉన్నాయో తెలుసుకునే ముందు ఈ విషయమై ఖుర్ఆన్‌లో చెప్పబడినది చూడటం చాలా అవసరం కనుక పరిశీలిద్దాం.

"ముందుగా నీవు వచ్చినవని ప్రకటించి, ఇంటిలోని వారికి శాంతి కలగాలని దేవునికోరి తరువాత పరుల ఇంటిలోనికి ప్రవేశించుము."

(సురా 24 ఆయత్ 27)

"ఇంట్లో ఎవరూ లేకపోతే అనుమతి లభించేవరకు ఇంట్లోకి రావద్దని చెప్పటం జరిగితే వెళ్ళిపో. అది నీకు శ్రేయస్కరం. అల్లాకు తెలుసు నీవు ఏమిచేస్తున్నావో." (సురా 24 ఆయత్ 28)

"విశ్వాసులయిన స్త్రీల చూపులను క్రిందికి దించమని చెప్పేది; వినయంగా ఉండమని శాసించేది. పైకి కన్పించతగిన అలంకారాలను మాత్రమే ప్రదర్శించిమని చెప్పవలెను. స్త్రీలు తమ వక్షస్థలాల పై ఆచ్ఛాదనలు వేసుకోవలెను. తమ అలంకారాలను భర్తలు, తండ్రులు, భర్త తండ్రులు (మామలు), కుమారులు, భర్త కుమారులు, సోదరులు, సోదరుల కుమారులు, సోదరీల కుమారులు. పై చెప్పబడిన వారి భార్యలు, బానిసలు నపుంసకులైన పురుష పరిచారకులు, స్త్రీ యొక్క నగ్నత్వం తెలియని పిల్లలు వీరికితప్ప ఇతరుల యెదుట ప్రదర్శించరాదు. నేలపై పాదతాడనం చేయవద్దు; అలాచేస్తే పాదాలను దాచిపెట్టి అలంకారాలు బయటపడతాయి .... ...." (సురా 24: అయత్ 30)

"సంతానం కనే వయస్సుదాటిన స్త్రీలు - వివాహమాడే అవకాశము, ఆశలేని పరిస్థితులలో - తమ అలంకారాలను బహిర్గతం చేయని విధముగా తాము కప్పుకునే పై వస్త్రాలను ధరించుకున్నా పాపంలేదు. అయినా కప్పుకున్న వస్త్రమును త్యజించకుండుట ఆమెకు మేలు .... ...."
(సురా 24: అయత్ 60)

"ప్రవక్త భార్యలను ఏమైనా అడగదలిస్తే, తెర అవతలనుండి అడగండి. అది మీ హృదయాలకు ప్రవక్త భార్యల హృదయాలకుమంచిది." (సురా 33, అయత్ 53)

"తమ తండ్రులతో, కుమారులతో, సోదరులతో, సోదర కుమారులతో, అక్కచెల్లెళ్ళ కుమారులతో, పై చెప్పినవారి స్త్రీలతో, బానిసలతో భార్యలుగా ఉన్న స్త్రీలు స్వేచ్ఛగా ప్రసంగించటం పాపం కాదు."
(సురా 33 అయత్ 55)

"(ఇంటినుండి) బయటికి వెళ్ళేటప్పుడు తాము కప్పుకునే వస్త్రమును 'బాగా దగ్గరకు లాక్కోమని మీ భార్యలకు, కుమార్తెలకు, విశ్వాసులైన స్త్రీలకు చెప్పవలసినది. అది శ్రేయస్కరం. ఎందుకంటే వారిని గుర్తుపట్టని నిమిత్తమున్నూ, వారికి చీకాకు కలుగజేయకుండాను.
(సురా 33: అయత్ 59)

ప్రవక్త ఆచారాలు ఇతరులకు ఆమోదయోగ్యాలు. ఆయన మాటలు శిరోధార్యాలు. కనుక ఈ క్రింది అంశాలు మనకు స్పష్టమవుతున్నాయి.

1) కుటుంబంలోని దగ్గర బంధువులకు తప్ప ఇతరులకు ఆమె అలంకారాలను చూపరాదు. ఆ బంధువులను పేర్కొనడం జరిగింది.

2) పురుషులు, స్త్రీలు క్రిందికిచూస్తూ మాట్లాడవలెనే కాని చూపులు కలిపి మాట్లాడరాదు.

3) స్త్రీలు తమ వక్షస్థలాలను కప్పుకోవలెను.

4) వివాహిత స్త్రీ స్వేచ్ఛగా మాట్లాడదగు బంధువర్గపు పురుషులను జాబితాగా చెప్పబడింది.

5) వివాహిత స్త్రీతో పరపురుషుడు మాట్లాడవలసివస్తే తెర అవతల నుండి మాట్లాడవలెను.

6) పిలుపుకు జవాబు లేకపోయినా, తిరిగి పొమ్మన్నా పరాయి పురుషుడు ఇంటిలో అడుగు పెట్టరాదు.

7) స్త్రీ ఇల్లువీడి బయటికి వెళ్ళవలసివస్తే తన దుస్తులచుట్టూ పెద్ద వస్త్రమునూ - ఇతరులు తనను స్త్రీగా గుర్తించగలిగే లాగున్నూ, తనను చికాకు పరచకుండానూ దగ్గరగా కప్పుకోవలెను.

పరపురుషులు ఆమెను చూడరాదు. అందుచేత ఇంటిలో పురుషులు తిరిగేభాగానికి, స్త్రీలు తిరిగే భాగానికిమధ్య దట్టమైన తెర అవసరమయింది.

ముఖ్య బంధువుల దగ్గర దుస్తులపై కప్పుకునే వస్త్రము లేక అంగరఖా లేకుండా ఆమె తిరుగవచ్చును. మరీ దగ్గర బంధువులతో ఆమె మాట్లాడవచ్చును. ఈ ప్రకారముగా ఇంటిలో జనానా (స్త్రీలుండు చోటు), మర్దానా (పురుషులు తిరుగాడ తగిన ప్రదేశము), తెర, బురఖా అవతరించాయి. ఇస్లాంమతం పుట్టిన అరేబియాదేశం ఎడారిప్రదేశం కనుక, బురఖా అవసరమయి ఉండవచ్చని జామిలా బ్రిజ్ భూషణ్ అనే రచయిత్రి ఊహ. అది సరికాదేమో. అలాగయితే పురుషులకు స్త్రీలపై విధించిన ఇతర అంశాలు లేవుకదా? అన్నింటిని, అన్ని అంశాలను కలిపి సమన్వయ దృష్టితో అవగాహన చేసుకోవాలి. పోనీ, భారతదేశ ఆచారముల నుండి ముస్లిం సమాజానికి పరదాపద్ధతి పట్టుపడినదని ఊహిద్దామా? పరదాకు ఆధారాలు ఖురాన్‌లో ఉన్నాయి. దీనినిబట్టి పరదాపద్ధతి ఇస్లాం మతంలోకి భారతదేశ ఆచారాలనుండి చొచ్చుకొని పోలేదని తెలుస్తుంది.

ఉత్తర ప్రదేశ్‌లో ముస్లిం స్త్రీలను గురించి శ్రీమతి జారినాభట్టీ వ్రాసిన వ్యాసంలో గోషా పద్ధతిని గురించి కొంత వివరణ ఉంది. ఆ ప్రాంతంలో ముస్లిము రెండు తెగలు. 1. అష్రాఫులు 2. అష్రాఫేతరులు, అష్రాఫులు నాలుగు కులాలవారు. ! సయ్యదులు, షేకులు, మొగలాయిలు, పఠానులు. ఇది వారి వరుసక్రమం. వీరంతా విదేశాలనుండి భారతదేశానికి వచ్చినవారు. అష్రాఫేతరులు భారతదేశ వాసులుగా ఉంటూ ఇస్లాంమత స్వీకారం చేసినవారు. స్త్రీలయెడ వీరిరువురి పైఖరులు వేరువేరుగా ఉన్నాయి.

మున్ముందుగా ఇస్లాం అరేబియాలో సంస్కరణోద్యమంగా వచ్చిందని గ్రహించాలి. భారతదేశంలోకి వచ్చేటప్పటికి - ముఖ్యంగా ఉత్తర భారత దేశంలోకి వచ్చేటప్పుడు - విదేశాలనుండి వచ్చిన మహమ్మదీయుల వెంట ఇస్లాం మతం వచ్చింది. అంతేకాని అప్పటి మనదేశంలోని ప్రజా జీవితం సంస్కరణ కోరేస్థితిలో ఉండి, ఆ పని చేయుటానికి రాలేదు. ఈ ముఖ్యమైన తేడాను మనం గుర్తుంచుకోవాలి.

అష్రాఫ్ కుటుంబంలో స్త్రీయొక్క విశిష్టస్థానం నిర్దేశింపబడినది. భార్యగా, తల్లిగా ఆమె తన విధుక్తధర్మాన్ని నెరవేర్చాలి. కన్యాత్వమును కాపాడుకొనుట, అందము, మార్దవము, వినయం, ఆత్మత్యాగం, సౌకుమార్యం, స్పందించే శక్తి, కుటుంబం యెడ గౌరవము ఇవి ఆమె మంచి గుణాలు. ఆమె తన పాత్రను పోషించటానికి ఉపకరిస్తాయి. పుట్టినప్పటి నుండి ఆమెను వివాహానికి మాతృత్వానికి తయారుచేస్తారు. ప్రేమను గురించి పాటలుపాడతారు కాని, అది ఆచరణలో నిషేధం. ఆమె పుట్టింటిలో "అమానత్" (పరాయి మనిషి) లేక 'పరాయిధన్' (ఇతరుల ఆస్థి). ఇప్పటికి ఆడపిల్లపుట్టే విచారగ్రస్తు లవుతున్నారు. కారణం - ఆమెమీద ఎక్కువ ఖర్చు పెట్టాలిట ; ఆమెను రక్షించాలట. "నాలుగు రోజులు ఉండి పోయే అతిథి" అని ఆమెను అభివర్ణిస్తారు.

స్త్రీని పురుషులు చూస్తే వారు ఆకర్షితులవుతారు. పురుషుడు సంయమనం (కంట్రోలు) చూపనక్కరలేదు. తమను రక్షించుకునే బాధ్యత స్త్రీల పైన ఉంది. ఒక స్త్రీ దుర్మార్గంగా ప్రవర్తిస్తే ఆ తప్పు స్త్రీదే. పురుషులకు

శిక్షలేదు. ఇన్ని ఆంక్షలతో ఉన్న జీవితాన్ని సహజంగా స్త్రీలు ఆమోదించ లేరు. కనుకనే శిక్షణకావాలి. తండ్రికి, సోదరునికి, మామకు, భర్తకు అంటే పురుషుల పెత్తనానికి ఆమె లొంగివుండాలి. వధువు అత్తింటికి పోయేటప్పుడు పాడే పాటలలో "తండ్రీ! మేము మీ ఆవులము. నీవు మమ్మల్ని ఏ గాటికి కట్టివేస్తే అక్కడే ఉంటాము" అని ఉంది.

అషాౖఫ్కరులు పరదా పాటించరు. పరదా గౌరవానికి చిహ్నం. కనుక వారిని తక్కువ గౌరవం కలవారినిగా చూస్తారు. వాళ్ళు భార్యలుగా, తల్లులుగా ఉంటూనే రోజూ శ్రమ చేస్తారు పురుషులతోపాటు. వాళ్ళుకూడా పురుషులకు లోబడి ఉండాల్సిందే.

ముస్లిం స్త్రీల పరదాయొక్క తీరుతెన్నును మూడు రకాలుగా ఉంటాయియనీ, అవి :

1) మగ బంధువులతో పంచరించే తీరు.

2) స్త్రీలు వేరు, పురుషులు వేరుగా ఉండటం.

3) ఆమె బయటికిపోవటానికి అనువైన ప్రదేశాలు, కాని ప్రదేశాల నిర్దేశన.

అనీ భావిస్తే అపుడు ధరించే పరదా వేరుగా వుంటుంది. హిందువులలో కూడ 1. 3 రకాల పరదా ఉన్న విషయాన్ని మరచిపోరాదు.

హిందువులు మేలిముసుగును (గుంగుట్) వాడతారని మనం చూస్తున్నాం. హిందువులలో బురఖా (పూర్తి ముసుగు) లేదు. ముసల్మానులలో ప్రత్యేకతగా బురఖాను (పూర్తిముసుగు) పేర్కొనవచ్చు. బురాఖా వేసుకొన్న స్త్రీయొక్క పాదాలు, ముంజేతులు, కన్నులు మాత్రం కనపడతాయి. కొంతమంది వేసుకునే బురఖాలో చూడటానికి ఆ బురఖాకు కళ్ళ ఎదుట రెండు కంతలుంటాయి. ముక్కును కప్పటానికి వేరేవస్త్రం ఉంటుంది. రాత్రివేళ బురఖా సంగతి తెలియని బాలుడో బాలికయో, పూర్తి బురఖాలో ఉన్న వ్యక్తినిచూస్తే దయ్యమో, భూతమో అని భయపడగల అవకాశం ఉన్నది.

'పర్దాలో ఉన్న భారత స్త్రీలు కూపస్థ మండూకాలు' అనే పేరుతో పెట్రిసియాజెఫ్రీ అనే వనిత ఢిల్లీ నిజాముద్దీన్ దర్గావద్ద ఉండే ముసల్మానుల స్త్రీలను గురించి పరిశోధన చేశారు. దర్గాను పరిరక్షించేవారు, దర్గాలో

ప్రార్థనాదులు చేసేవారు పురుషులు. వారికి ముస్లిం సమాజంలో ఉన్నత స్థానం ఉంది - వారు సయ్యదులు. 'పవిత్ర' కుమార్తె సంతతి వారమని వారు చెప్పుకుంటారు. వారు ఇతర ముసల్మానులతో వియ్యమందరు. మత రక్షకులుగా వారికి చాల బాధ్యత ఉన్నదని వారు భావిస్తారు. వారి స్త్రీలూ అంతే. బురఖా ఇంకోరకం కూడా అమల్లోవుంది. గల్ఫ్ దేశాల్లో కొందరు స్త్రీలు పూర్తి బురఖా వేసుకొనుటే కాక ముక్కులపై తోలువస్త్రాలు వల్లరంగువి కూడా ధరించే అచారంవుంది.

నిజాముద్దీన్ గ్రామంలో పీర్‌జాదా వంశంవారు వంశానికి ప్రాధాన్యత ఇస్తారు. వగలు బయటికిరారు. మశీదులోకి వారికి ప్రవేశంలేదు. దర్గాలో ఉత్సవం చూడటానికి వారికి అనువైన ప్రదేశం ఉండదు. బయటికివెళ్తే పూర్తి బురఖా వేసుకొని వెళ్తారు. ఇంట్లో మామ, బావ (భర్త సోదరుడు) వగయిరాలు తమ ఎదుటకు వస్తే దుప్పటాతో వక్షస్థలం కప్పుకుంటారు. భర్తకు పిల్లల్ని కనడమే భార్య విధ్యుక్త ధర్మంగా భావిస్తారు. పర పురుషులతో ఏ విధంగా మాటామంతీ ఉండదు. ఇప్పటికీ వగలు ఇల్లు వెడలని ముసలమ్మలు ఆ ఊరిలో ఉన్నారట. ఇంట్లో వృద్ధస్త్రీల పెత్తనం సాగుతున్నది కనుక అచారాన్ని రక్షించాలనే తాపత్రియం ముసలమ్మలలో ఎక్కువగా ఉంటున్నదని ఒక సర్వేలో తేలింది. జనానా, మర్దానా- రెండూ ప్రతిఇంట్లో ఉంటాయి. మరి బీదవాడైతే వాకిట్లో మంచమేసుకొని కూర్చొని తనకోసం వచ్చిపోయే పురుషులతో వీధిలోనే మాట్లాడతాడు ఇంటి కాబుకు యజమాని అయిన పురుషుడు.

ఈ బురఖాను ధరించటంవల్ల స్త్రీకి చాల అసౌకర్యం.

1) మత ఉత్సవాల్లో పాల్గొనే అవకాశం కూడ తక్కువ.

2) నడకలో చికాకు.

3) శరీరానికి గాలి ఆడక చెమటపట్టి ఇబ్బంది పడటం.

4) దారి సరిగా తెలియక, ఎక్కవలసిన బస్సు, రైలు సరిగా గమనించలేక ఇతరులు మోసంచేస్తారేమోనని భయం.

5) కంటిచూపుకు అడ్డంకి.

6) గాలి, వెలుతురుల లేమివలన టి. బి. లాంటి వ్యాధులు సోకే ప్రమాదం. కంటి ఆస్పత్రికివచ్చే స్త్రీ రోగులలో పెక్కుమంది ముసల్మానులు.

ఇవన్నీ తెలుసు ముసల్మాను పురుషులకు. అయినా భారతదేశంలో ముసల్మాను పురుషులు బురఖా విషయంలో ఇంకా పట్టుదల చూపుతూనే ఉన్నారు. నాగరికతా ప్రభావం వారికి సోకింది. ఆధునాతన యంత్రాలు, వాహనాలు అన్నీ వారు వాడుతూనేవున్నారు. మోటారు సైకిలు వెనుక సీటుపై తన భార్యను కూర్చోపెట్టుకొని ముస్లిం పురుషుడు వెళ్తుండే దృశ్యం సర్వసామాన్యం. కాని ఆమె పూర్తిగా బురఖాలో ఉంటుంది. ముంజేతులు, పాదాలు మాత్రం కన్పడుతుంటాయి. మూటకట్టిన ప్రోది అనిమాత్రం తెలుస్తుంది. ఈ దృశ్యం 20వ శతాబ్దపు నాగరికత, దాని వెన్వెంటవచ్చే ఆధునికతకూ బురఖా రూపంలో ఉన్న మధ్యయుగ పూర్వపు సంస్కృతికీగల వైరుధ్యాన్ని మన దృష్టికి తెస్తుంది.

కాలం మారుతున్నది. ముసల్మాను స్త్రీలూ మారుతున్నారు. కాని ఆ సమాజపు ఉక్కుచట్రాల పరిధిని దాటలేకుండా ఉన్నారు. ఉన్న వ్యవస్థలోనే సౌకర్యాలు కోరుతున్నారు. పర్దానుంచి బయటపడాలనే ఆకాంక్ష మాత్రం పెరుగుతూ ఉన్నది. బజారుకు, మార్కెట్టుకు తరచుగా స్త్రీలు వెళ్ళవలసిన స్థితి కలగటంతో, అనేక వ్యవహారాలు బ్యాంకులకు పోయి రావడం, దుకాణాలలో కొనుగోలుచేయడం, ప్రభుత్వం సమకూర్చే రైళ్ళు, బస్సులు ఒంటరిగా ఎక్కవలసి ఉండటం, చదువు సాగించటం, ఇతర మతాల స్త్రీల స్థితిని చూచి తెలుసుకోవడం ఇవన్నీ ముస్లిం స్త్రీలలో మార్పు వైపుకు - అంటే పర్దా తిరస్కృతికి - వారిని సుముఖులను చేస్తున్నాయి. కాని ఇటీవల పెరుగుతున్న మత చాంధసం వారిని అటకాయింపు చేస్తున్నది. ఇటీవల జాల్నాలో ముస్లిం స్త్రీలు సినిమాకు వెళ్తే మతగురువులు ఆంక్షలు విధించారు. రౌడీమూక వాటిని అమలుపరచటానికి ప్రయత్నించింది. 'ఇస్లాం మతరక్షణ' పేరుతో అంధ విశ్వాసం పోషింపబడుతున్నది.

పరదాలో ఉన్న మౌలికసూత్రం స్త్రీ ప్రపంచం వేరు, పురుష ప్రపంచం వేరు అనేది. ఎవరి విధ్యుక్త ధర్మాలు వారివి. సంతానాన్ని

కనడం, భర్తను సంతోషపెట్టటం స్త్రీ కర్తవ్యం. సంపాదించటం, భార్యను పోషించి ఆమెతో సుఖించడం పురుషుని విధి. అల్లాహ్‌కు దాసులుగా ఉండటం ఇద్దరి విధి. ఇదిసనాతన భాష్యం. దీనికి ప్రతినిధిగా మౌల్వీ మౌదూది ఉంటున్నారు. మత దృష్టిలో స్త్రీ పురుషులు సమానులు, కాని వారి ప్రవృత్తులు వ్యాపారాలు వేరువేరు (EQUABLE BUT DIFFERENT) గా ఉండాలట. ఖురాను 'ప్రవచనాలను' తుచ తప్పకుండ అమలు పర్చాలట. స్త్రీల శరీరం పిల్లలను పెంచడానికి ఉద్దేశించబడింది. శారీరకంగా, మానసికంగా స్త్రీ పురుష విభేదాలు ఉన్నాయి. ప్రకృతి స్త్రీలకు కేటాయించిన స్థానాన్ని వారు స్వీకరించాలి. స్త్రీలకు ప్రకృతి నిర్దేశించిన రంగాలలో వారు విజయం, గౌరవం, అభ్యుదయం పొందాలి. గులాబీ, మల్లె ఎలా వేరువేరు పూలో అలాగే స్త్రీ పురుషులు వేరువేరు మనుష్యులు. ఇది పాతవారి భాష్యం. అమీర్ అలీ మొదలైన సంస్కరణ వాదులు ఖుర్‌ఆన్ షరీఫ్ కు భాష్యం చెప్పే తీరును వివరించారు. 'ఖుర్ ఆన్' లోని సార్వకాలిక సత్యాలను మాత్రమే అనుసరించాలంటున్నారు.

ముస్లిం రాజ్యాలలో పర్దా :- ఇరానులో ముసుగు తొలగించాలని 1935లో శాసనం వచ్చింది. షా ప్రభుత్వము పతనమై ఖుమేనీ రాజ్యంవచ్చాక మరలా ప్రవేశపెట్టాలని ప్రయత్నం జరుగుతున్నది. ఛద్దర్ (CLOAK) పూర్తిగా శరీరాన్ని కప్పేదుస్తుటి - వాడాలని ప్రభుత్వ శాసనానికి వ్యతిరేకంగా ఊరేగింపు జరిగింది. పదివేలమంది స్త్రీలు పాల్గొన్నారు. మత రక్షణ పేరుతో స్త్రీలను అణచివేయాలనే ఖుమెని వర్గపు యువకులు ఊరేగింపును విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నం చేశారు. చాలావరకు కృతకృత్యులయ్యారు. తరువాత కొలది రోజులకే అభ్యుదయ భావాలుకల యువకుల సాయంతో మరలా మహిళలు ఊరేగారు. ఈసారి కొట్లాటకు దడిసి మత శక్తులు విజృంభించలేదు. ముమ్ముందు ఏమవుతుందో !

ఇండోనేసియాలో పర్దాపద్ధతి లేదు. పాకిస్తాన్‌లో ఉంది. విద్యావంతులైన స్త్రీలు పరదాను తిరస్కరిస్తున్నారు. బంగ్లాదేశ్ 1971 దాకా పాకిస్తానులో భాగం. అచ్చట ఇంకా పర్దా ఉంది. టర్కీలో పరదాను కెమాల్ అటాటర్క్ తీసివేయించాడు. ఈజిప్టులో పరదాపద్ధతి క్షీణిస్తోంది. ఆఫ్గనిస్తానులో 1959 నుండి ముసుగు ధరించటాన్ని నిషేధించారు.

కొందరు అభ్యుదయవాదులు ఖురానుకు ఇలా భాష్యం చెప్తున్నారు. ఇంటిలో స్త్రీ పురుషులకు వేరువేరు భాగాలు ఆమోదించాడు మహమ్మదు. కాని, ఈనాడు వాడే బురఖాను ఆయన ఎక్కడా ప్రస్తావించలేదు. ఆయన చెప్పిందల్లా స్త్రీని తన అలంకారాలను దాచుకోమన్నాడు. వక్షోజాలు, నడుము, పొత్తికడుపు, జఘన ప్రదేశం, పిరుదులు, పిక్కలు ఆమె అలంకారాలు. కనుక వాటిని ఆమె దుప్పటితో కప్పుకోవచ్చు. జుత్తు అలంకార విశేషమని సనాతనులవాదన. కాదని సంస్కరణ వాదుల తర్కము. ముఖాన్ని కప్పుకోవలసినదని మహమ్మదు ఎక్కడా చెప్పలేదని వీరి అభిప్రాయం. మరి ప్రవక్తల భార్యల విషయం ప్రస్తావించి తెర ఇవతలినుండి పర పురుషులు వారితో మాట్లాడాలని ఆయన శాసించాడు కదా ! అని సనాతనులు ప్రశ్నిస్తారు. దానికి సమాధానం ఏమంటే ప్రవక్తకు వర్తించేవి అన్నీ అందరికీ వర్తించవు; వర్తించాలని ప్రవక్త ఉద్దేశించలేదు. ఉదాహరణకు:

1) ప్రవక్త భార్యలను ఆయన మరణానంతరం ఎవరూ వివాహమాడరాదు. (సురా 33 ఆయత్ 53) కాని వితంతువును వివాహం చేసుకోమన్నాడు. అనాథలను ఆదరించమన్నాడు. ఆమాటకు వస్తే ఆయనే పదిమంది వితంతువులను వివాహమాడాడు.

2) ఏ ముసల్మాను పురుషుడూ ఏక కాలంలో నలుగురు భార్యల కన్నా ఎక్కువమంది భార్యలను కలిగి ఉండరాదు. మరి ఆయన ఏక కాలంలో పదిమంది భార్యలను కలిగి ఉన్నాడు. రాజాధ్యినేతగా స్త్రీల రక్షకుడిగా అతనికి ఆ అనుమతి లభించిందని ఖుర్‌ఆన్‌ను ఆంగ్లంలోకి తర్జుమా చేసిన ఒక్‌థాల్ వ్యాఖ్య. కనుక ప్రవక్తకు అల్లాహ్ అనుగ్రహించినవి అందరికీ వర్తించవు. అందుచేత పరపురుషులు స్త్రీలతో మాట్లాడరాదనే నియమం లేదు. ఎవరితో ధారళంగా మాట్లాడవచ్చునో చెప్పారేకాని, పరాయి వారందరితో మాట్లాడవద్దని చెప్పలేదని మరో వ్యాఖ్యానం. ఇరవయ్యో శతాబ్దంలో మానవ విలువలకు నూతనార్థాలు చెప్పవలసిన ఈ తరుణంలో ఖుర్‌ఆన్‌కు బలవంతపు భాష్యం ద్వారా ప్రగతిని సాధించాలని ప్రయత్నించటం వెర్రితనమేమో ! మరి కాదనగలమా !

మొదట్లో ఖుర్‌ఆన్‌కు భాష్యం చెప్పినవారు పర్షియా దేశపు వాసులు కనుక ఆ దేశపు భావాలు ఇస్లాంలోకి వచ్చాయని లివీ లాంటి పండితులు

ప్రతిపాదించినా, స్త్రీలను వేరుగా ఉంచటం, పడకటింటికి వంట ఇంటికి పరిమితం చేయటం ఆగ్నేయ ఆసియా ప్రాంతాల లక్షణమని తృప్తిపడినా లాభంలేదు. ఖుర్‌ఆన్‌లోని స్పష్టమైన వచనాలు ఆ మతానుయాయులను ఎంతగా ప్రభావితం చేశాయో, ఎంతగా వారిని నడిపిస్తున్నాయో ముస్ముందు ఎంతగా వారి జీవితాలను శాసిస్తాయో మనకు చరిత్ర చెపుతున్నది. భావాల బలాన్ని విస్మరించి వ్యవస్థల ప్రభావాలవల్లనే పరిణామం సాగుతున్నదని భావించే 'అధునాతన' పండితమ్మన్యులు పరదా ముసల్మాను వ్యవస్థ ప్రత్యేకత కాదని ప్రకటించవచ్చు. తమకు అంతకుముందు ఏర్పడిన అభిప్రాయాల సమర్థనకు ఆరాట పడవచ్చును. కాని భావాలు ఎంతగా జీవితాలను మారుస్తాయో ఇస్లాం మతం పూర్తిగా, తిరుగులేని విధంగా రుజువు చేసింది.

సమాజంలో సగం మందిగా ఉన్న స్త్రీలను-చివరకు మశీదులో సమష్టి ప్రార్థనకు కూడా రానివ్వకుండా-సంచార స్వాతంత్ర్యాన్ని అరికట్టటంవల్ల ముసల్మాను సమాజమే నష్టపోతున్నది. మనదేశంలో ప్రక్క ప్రక్కన పెరుగుతున్న హిందూ, క్రైస్తవసమాజాల ప్రగతి, ముసల్మాను సమాజపు చైతన్యరాహిత్యం కళ్ళకు కట్టినట్లు కన్పడుతున్నాయి. వాటిని వివరంగా, క్షుణ్ణంగా వచ్చే అధ్యాయంలో తెలుసుకుందాం.

—(౦)—

# 10. విద్య

ఇస్లాం మతంలో జ్ఞానసముపార్జనకు ప్రాధాన్యత ఉన్నమాట వాస్తవమే అయినా కొంతకాలానికి అది ముస్లిం సమాజంలో స్తంభించిపోయింది. జ్ఞానం అంటే మతపరమైన జ్ఞానం అనే భావం ప్రబలింది గత మూడు నాలుగు వందల ఏండ్లనుంచీ. దాంతో మతబోధకు ఉన్న ప్రాముఖ్యత మరి దేనికీ లేకపోయింది. బాలబాలికలకు మసీదులలో ఏర్పరచే మదరసాలలో 5 సంవత్సరాల విద్య గరపడం జరిగేది. తరువాత బాలురు వృత్తి విద్యలు మాత్రం అవైనా చాల తక్కువస్థాయిలో నేర్చుకోవడం జరిగేది. బాలికలు ఇంట్లో ఉండి ఇంటిపనులు అలవర్చుకుంటూ వివాహయోగ్యత సంపాదించుకునేవారు. గృహిణీ ధర్మానికి అనుత్తమయ్యేవారు.

"ఆడపిల్లలను అజ్ఞానంలో ఉంచి చంపేవారు కష్టపడతారు" (6:14) ఖుర్ఆన్ వాక్యం. బాలికలను చంపటమనే ఆచారాన్ని నిరసించే సందర్భంగా చెప్పబడినా జ్ఞానం విషయం వచ్చింది కనుక మహమ్మదు జ్ఞానార్జితకు విలువ ఇచ్చాడని విదితమవుతుంది.

మతగురువులు నడిపే పాఠశాలలలో ఖుర్ఆన్‌ను అరబ్బీ భాషలో బట్టీయం వేయించేవారు. బ్రాహ్మణులు వేదాలను అర్థం తెలియకుండా తిరగాబోర్లా బట్టీపెట్టినట్లు ఖుర్ఆన్ విషయంగాను అలాగే జరిగేది.

"మొగల్ సామ్రాట్టు అక్బర్ నిరక్షరాస్యుడు కదా అతనికి ఏంలోటు వచ్చింది?" అని ప్రశ్నవేస్తూ మొగల్ రాజ్య పతనానంతరం ముస్లింలను పెద్దగా చదవనీయలేదు మతగురువులు. ఇలా అంటే ముస్లింలలో పండితులు, విద్వాంసులు, కవులు, కళాకారులు లేరనికాదు. వారికి మతగురువుల వల్ల పెద్దగా ప్రోత్సాహం ఉండేది కాదని భావం. మొగలాయీల కాలంలో ఉన్నత కుటుంబంలోని, ధనిక కుటుంబాలలోని స్త్రీలకు విద్యాబుద్ధులు చెప్పించేవారు. విదుషీమణులైన విధవలు ఉపాధ్యాయ వృత్తి చేపట్టి బాలికలకు విద్యాబోధ చేసేవారు. మతబోధ, నీతిబోధ సాగేది వారి పరిపాలనలో.

శారీరక శ్రమచేస్తూ పొలాల్లో పనిచేసే స్త్రీలకు, ఇతరత్రా పనులు చేసే స్త్రీలకు చదువు శూన్యం. అందువల్ల ముస్లిం సమాజంలో

ఒకవైపు కవయిత్రులూ, రచయిత్రులూ, విదుషీమణులూ కన్పిస్తే మరో వైపు బహుసంఖ్యాకులు అజ్ఞానాంధకారంలో మునిగితేలటం కనపడేది.

భారతదేశానికి ఇంగ్లీషువారు వచ్చిన తరువాత తమ సామ్రాజ్యాన్ని ధ్వంసం చేశారని ముస్లింలకు ఇంగ్లీషువారిమీద, వారి భాషా సంస్కృతుల మీద విపరీతమైన కోపం ఏర్పడింది. దాంతో వారిదగ్గర నౌకరీకి తయారు కాలేదు ముస్లింలు. వారి భాషా సంస్కృతులను అధ్యయనం చేయటానికి నిరాకరించారు. అలా మరీ వెనుకబడి పోయింది ముస్లిం సమాజం యావత్తు విద్యాపరంగా. విద్యలో ముస్లింలు తదితర మతస్థులకన్న ఎంతగా వెనుకబడి వున్నారో విదితమవుతుంది. పురుషులే వెనుకబడి ఉంటే ఇక స్త్రీలస్థితి మరి చెప్పనక్కరలేదు కదా!

వారి విద్యలేమికి కారణాలు అనేకంగా వున్నాయి.

1) స్త్రీలు గృహ నిర్వహణకు, సంతానోత్పత్తికి మాత్రమే ఉద్దేశింప బడిన వారుగా భావించుట.

2) బాల్యవివాహాలు మెండుగా ఉన్నందువల్ల, పదేళ్లు నిండే వరకు-అనగా ఈడేరే వయస్సు సమీపిస్తున్న దనంగానే-చదువు మాన్పించే వారు.

3) పెండ్లి అయిన తరువాత ఆమె సంచార స్వాతంత్ర్యం పై ఆంక్షలు ఏర్పడడంతో ఆమె జ్ఞానసముపార్జనకు అటంకాలు ఎక్కువయినాయి.

4) చదివిన కాస్త చదువూ మతపరమైనది కావటం, ఇతరత్రా చదవటానికి అవకాశాలు సన్నగిల్లటం, ప్రపంచజ్ఞానం సంపాదించుకోవానికి ఇల్లువదలి వెళ్ళలేక పోవటం, అన్నిటికన్నా బీదరికం, విద్యయొక్క ప్రాముఖ్యత తెలియకపోవటం. ఇవన్నీకలిసి అడ్డుపడ్డాయి ఆడపిల్ల విద్యా, వివేకాలకు.

ఇటీవల స్త్రీ విద్య అవసరాన్ని గుర్తిస్తున్నారు ముస్లిం పురుషులు కూడ. కాని ఆ చదువు చాలా తక్కువస్థాయిలో ఆగిపోతున్నది. ప్రస్తుతం హైస్కూలు దశదాటి పోవటంలేదు. స్థూలంగా గమనిస్తే అయినా స్త్రీలకు విద్యపై ఇటీవల కొంత ఆసక్తి పెరుగుతున్నది. కారణాలు:-

1) ఇతర మతాలకు చెందిన బాలికలు, యువతులు చదవటం గమనించటం వల్ల.

2) ఇతర మతాలకు చెందిన యువతులు ఉద్యోగాలు చేస్తుండటం చూడటం వల్ల.

3) రేడియోల ద్వారా, టెలివిజను ద్వారా కలుగుతున్న ప్రపంచ జ్ఞాన ప్రభావం మరొక కారణమయింది.

4) మార్కెట్టులో వస్తువులు కొనాలన్నా, బ్యాంకులలో వ్యవహారాలు చూచుకోవాలన్నా, లేక బస్సులపై బోర్డులను చదివి అవి ఏ ప్రాంతానికి పోతయో తెలుసుకోవాలన్నా చదువు అవసరమని గ్రహించటం మరో ముఖ్య కారణమని చెప్పాలి. ఇలా కాలానుగతిగా చదువుపై ఆసక్తిని పెంచుకుంటున్న ముస్లిం స్త్రీలు తమ సంతానానికి విద్య గరిపించటానికి సిద్ధపడుతున్నారు. అయితే ఈ మార్పు ఎక్కువగా మధ్యతరగతి స్త్రీలకు మాత్రమే పరిమితమవుతున్నది. అయినా వైఖరిలో ఈ మార్పు శుభ సూచకం క్రిందనే లెక్క. అధ్యాపకులుగా, డాక్టర్లుగా, ఉపాధ్యాయినులుగా దర్శనమిస్తున్నారు భారత ముస్లిం మహిళలు. కాని తదితర మతాల స్త్రీలతో పోల్చిచూస్తే ఈ విషయంలో వారి విద్య, అభ్యుదయం బహుస్వల్పం అనకతప్పదు.

విదేశాలలోని - అంటే ముసల్మానులు అధిక సంఖ్యాకులుగా ఉన్న దేశాలలోని - స్త్రీల పురోగతిని గమనించి అయినా మనదేశ ముస్లిం స్త్రీలు ముందడుగు వేయుకుందుట కోచనీయం. టర్కీలో 1923 నుండి విద్యా వ్యాప్తి జరిగింది. 1960 ప్రాంతంలో విశ్వవిద్యాలయాల్లో ఆరవ వంతు మంది స్త్రీలు. ఇండోనేషియాలో ప్రాథమిక పాఠశాలనుండి విశ్వవిద్యాలయం వరకు స్త్రీలు పురుషులు సహ విద్యనభ్యసిస్తున్నారు. పాకిస్తానులో విశ్వవిద్యాలయాల్లో ముస్లిం స్త్రీలు గణనీయంగా విద్యాసముపార్జన చేస్తున్నారు. కమ్యూనిస్టు దేశాలైన సోవియట్ రష్యా, చైనా లాంటి దేశాలలో ముస్లింలు ఎక్కువగా నివశిస్తున్న ప్రాంతాలలో కూడా స్త్రీలు అన్నిస్థాయీలలో పురుషులతో సమదీటిగా చదువుకుంటున్నారు. ముసల్మాను సంస్కృతి పరిరక్షణపేర స్త్రీని వీలయినంత వరకు ఇంటికి, భర్త సేవకూ పరిమితం చేయటానికి ముస్లిం మత గురువులు ఇప్పటికీ శాయశక్తులా కృషి చేస్తున్నారు.

# 11. కుటుంబ నియంత్రణ

సామాజికంగా స్త్రీ కుంటుపడటానికి ఆర్థిక రాజకీయ కారణాలు అటుంచి ముఖ్యంగా విద్యలేమి ఆమెను కుంగదీస్తున్నది. విద్యయెడ స్త్రీ వైఖరి ఆమె విద్యలేమికి కారణ భూతమవుతున్న మాట వాస్తవం. కాని మరొక అంశం ఆమెకి విద్యా సముపార్జనకు ఆటంకంగా ఉంటోంది. చదువుకోటానికి ఆమెకు తీరికలేకున్నది. చిన్నతనంలో పెద్దలు బడిమాన్పించి, తరువాత పెళ్ళిచేసి కాపురానికి పంపితే ఆమె ఇంటిపనితో సతమతమవటమే కాక సంతానంతో కొట్టుమిట్టాడవలసిన పరిస్థితి కలుగుతున్నది. పదునైదవ ఏటనుండి నలుబదియైదు, ఏబది సంవత్సరాలు వచ్చేవరకు ఆమెకు సంతాన ప్రాప్తి యోగ్యత ఉంటుంది. విద్యాబుద్ధులులేని కొందరు పురుషులకు ఇతర వ్యాసంగాలు, వినోదాలు లేకపోవటంతో భార్యలతో లైంగిక సాంగత్యమే వినోదకాలక్షేపంగా మిగిలిపోయింది. సంతాన నిరోధ పద్ధతులు తెలియనినాడు, తెలిసినా అవినీతి బాహ్యాలని అనుసరించనినాడు బహు సంతానంతో భార్యాభర్తలు ఉక్కిరిబిక్కిరి కాకతప్పదు. అదే భారతదేశంలో జరుగుతూవస్తున్నది. ఇటీవల 1949 నుండి కొన్ని స్వచ్ఛంద సంస్థలూ, 1960 నుండి ప్రభుత్వమూ కుటుంబనియంత్రణ ప్రబోధం చేపట్టటంతో, ఇటీవల పది సంవత్సరాలనుండి సంతాన నిరోధక శస్త్రచికిత్సలకు ప్రభుత్వం దోహదం చెయ్యటంతో ఈ సందర్భంగా కొంత ప్రగతి కనిపిస్తున్నది. జననాల రేటు, పూర్వం వెయ్యికి నలభైమంది పుడితే నేడు 32 మంది పుడుతున్నారని తేలింది. జనాభా పెరుగుదల రేట్లుకూడా 24% నుంచి నేడు 22%కు తగ్గాయి.

అయితే భారతదేశ ముసల్మాను జనాభా పెరిగింది గత పదేళ్ళలో ఇదిచూచి హిందూ రాజకీయనాయకులు భయపడుతున్నారు. ఆ రాజకీయాల ప్రసక్తి అటుంచి ఈ పెరుగుదల ఏమి సూచిస్తున్నది అనేది ఆలోచించాలి. పూర్వంకన్నా ముసల్మాను స్త్రీ పురుషులు కుటుంబనియంత్రణ యెడ సుముఖత చూపుతున్నా మొత్తంమీద గమనిస్తే ముసల్మానులు దానిని ఆదరించటం లేదని, అనుసరించటం లేదని తేలింది. కుటుంబాలను పరిమితం చేసుకున్నవారు ముసల్మానులలో ధనవంతులలోనూ, అందులోనూ

ఆంగ్ల విద్యా సంస్కృతి పరిచయం వున్న వారిలో మాత్రమే కనిపిస్తున్నది. మత గురువులలోను, వారి మాటలను, శిరోధార్యాలుగా ఎంచే బహుజన ముసల్మానులలోను దీనియెడ ఆసక్తి లేకపోగా వ్యతిరేకత కూడా ఉన్నది. ముస్లిం కుటుంబాలలో అయిదార్గురు సంతానం లేని కుటుంబం అరుదుగా కన్పిస్తున్నది. ఈ పరిస్థితిలో పిల్లలను కనటంలో - పెంచటంలో నిమగ్న మవుతున్న ముస్లిం మహిళకు జ్ఞాన సముపార్జనకు సమయం ఎక్కడనుండి లభిస్తుంది? ఆర్థికంగా అవకాశాలు ఎలా లభ్యమవుతాయి? ఇది ఈ సృష్టిలో చాల పెద్ద సమస్యగా తయారయ్యింది.

కుటుంబ నియంత్రణపట్ల ఈనాటి ముసల్మాను వైఖరికి మతపరంగా ఏమయినా ఆధారాలున్నాయా అని పరిశీలించడం సబబు. ఖుర్ ఆన్‌లో దీని విషయం లేదు; ఉండటానికి ఆస్కారం లేదు. ఆ కాలపు స్థితిగతులు వేరు. పేదరికానికి భయపడి పిల్లలను చంపవద్దన్న మహమ్మదు కుటుంబ నియంత్రణకు వ్యతిరేకియని సనాతనులు వాదిస్తున్నారు. తన ఆరోగ్యానికి భంగం కలగనంతవరకు భర్తకు లైంగిక సాంగత్యాన్ని అందించవలసిన బాధ్యత భార్యకు ఉంది కనుక, బహు సంతానవతి అయితే ఆమె ఆరోగ్యం దెబ్బతింటుంది కనుక, మహమ్మదు బోధించిన మతం కుటుంబనియంత్రణకు వ్యతిరేకం కాదని ఆధునికుల వాదన. అదీగాక పిల్లల పెంపకం విషయం, శ్రేయస్సు విషయం ఖురాను నొక్కిచెప్పింది. కుటుంబనియంత్రణకు ఇది అనుకూలమయిన అంశమని కొందరు సంస్కరణవాదుల భావం.

[హజరత్ జబీర్ ప్రవక్త స్నేహితుడు. ఆయన జన్మ నిగ్రహాన్ని పాటించాడు. ప్రవక్త తెలిసి ఊరుకున్నాడని చదవాము. దీనిని బట్టి మహమ్మదు జన్మ నిగ్రహం ఎడ విముఖుడు కాడని ఒక వాదం బయలు దేరింది. 17వ శతాబ్దంలో ఔరంగజేబు ఉత్తరువు ప్రకారం తయారయిన 'ఫత్వా అలంగిరి' లో భార్యాభర్తలు పరస్పర సమ్మతితో జన్మ నిగ్రహాన్ని సాధించవచ్చును. ముస్లిం న్యాయ శాస్త్రవేత్తలయిన ఇమామ్ అబూ జాఫర్ తహవీ, మరియు షా అబ్దుల్ అజీజ్ స్త్రీ ఆరోగ్య రక్షణకోసమే కాకుండా, కుటుంబాన్ని అదుపులో ఉంచే నిమిత్తంకూడ గర్భధారణ జరిగిన 120 రోజులలోగా గర్భవిచ్ఛిత్తి జరుగవచ్చని అంగీకరించారు. పిండాన్ని గురించి ఖుర్ఆన్ 13వ సురా 8వ ఆయత్తులో ఆ ప్రస్తావన ఉంది. హజరత్

అలీ తబీబ్ ప్రవక్త అల్లుడు. ఏడవదశ వచ్చేవరకు - అనగా గర్భధారణ అయిన తరువాత 5వ నెల సగంవదే వరకు పిండానికి ప్రాణం లేనట్లు లెక్కని చెప్పాడు. హనాఫీశాఖ మతసూత్రం ప్రకారం 120 రోజులలోపల గర్భ విచ్ఛిత్తి చేయువచ్చును.

టర్కీ, మలేసియా, ఇరాక్, ట్యునీసియా కుటుంబనియంత్రణను బలపరుస్తున్నాయి. తతిమ్మా దేశ ప్రభుత్వాలు కొన్ని వ్యతిరేకిస్తున్నాయి. కొన్ని ఆసక్తి చూపటంలేదు.]

ఇస్లాం మత గురువు మఫ్టీ కుటుంబనియంత్రణ పాపహేతువు కాదనీ, కాని దంపతులను బలవంతంగా ఆచరించమని బోధించరాదనీ చెప్పినట్లు అధారాలున్నాయి. కొన్ని దేశాలలో మత గురువులు కాలానుగుణంగా మత సూత్రాల భాష్యం మారాలని తలచి కుటుంబ నియంత్రణకు అనుకూలంగా ఫత్వాలను జారీచేశారు. ఇది ఆఫ్రికా ఖండంలోని ముస్లిం దేశాలలో జరిగింది. కాని మన దేశంలోని ముస్లిం మతగురువులు, రాజకీయ నాయకులు కుటుంబ నియంత్రణను వ్యతిరేకించటం శోచనీయం. వారందరూ పురుషులు కావడం, పురుషాధిక్య సమాజాన్ని ఆమోదించేవారు కావడం గమనార్హం. ఏమయినా ఈ సందర్భంగా ముస్లిం వనిత తదితర మతాల స్త్రీలకన్నా చాల వెనుకబడి ఉంది. అందువల్ల ఆమె ఎక్కువగా కష్టనష్టాలకు గురి అవుతున్న విషయం నగ్నసత్యం. కనుక ఆ స్త్రీలకు కనువిప్పు కలగాలి. ఈ అధ్యాయం చివర చేర్చబడిన పట్టికను పరిశీలిస్తే ముసల్మాను స్త్రీల వైఖరి, ఆచరణ వగయిరాలు సుస్పష్టమవుతాయి.

## పట్టిక

1861-71 లో హిందూ జనాభా పెరుగుదల రేటు 23.7%

,, ముసల్మాను జనాభా ,, 33.8%

నిరక్షరాస్యులలో 100కి 76మంది కుటుంబనియంత్రణ అక్కరలేదంటున్నారు.

,, 100కి 85మంది కుటుంబనియంత్రణను అమలుపరచటంలేదు.

హైస్కూలు, కాలేజీ చదువుతున్న స్త్రీలలో 100కి 70మంది ఆచరించటంలేదు.

100కి 61 మంది పిల్లలు భగవత్ప్రసాదమని నమ్ముతున్నారు.

# 12. ఆర్థిక స్థాయి

1) ఖుర్‌ఆన్ సూక్తాల ప్రకారం స్త్రీలను పోషించవలసిన బాధ్యత పురుషునిది. భర్త భార్యను పోషించాలి. ఏదో ఒక వృత్తిచేసి సంపాదించ వలసిన బాధ్యత ఆమెకు లేదు. గ్రామాలలో బీదలైన ముసల్మాను స్త్రీలు, బస్తీలలో బీదలైన స్త్రీలు శరీర కష్టంతో సంపాదిస్తున్నారు. వారి సంపా దనవల్ల లాభం వస్తున్నంత కాలం పురుష పుంగవులు వారించటంలేదు. పల్లెటూళ్ళలో పొలాలలో పనిచేయనిస్తారు. బస్తీలలో ఇళ్ళలో పనిచేయ నిస్తారు. కుట్టుపని, అగ్గిపుల్లలకు మందు పెట్టటం, లేసులల్లటం లాంటి పనులు చేస్తున్నారు స్త్రీలు. కాని స్త్రీల సంపాదనను పురుషుడు కాజేస్తున్నాడు. ఇది అనుభవైక సత్యం. ఈ దోపిడిని అన్ని వర్గాలవారు, అన్ని మతాల వారూ జరుపుతున్నదే.

సర్వసామాన్యంగా పురుషులే సంపాదించేవారు. స్త్రీకి ఆస్తిహక్కు ఉంది. అయినా ఆమె పరదా పాటించటంవల్ల నాలుగు గోడలమధ్య ఉండిపోయి ప్రపంచ జ్ఞానం లేనిదవుతున్నది. కనుక తన ఆస్తియొక్క క్రయ విక్రయాదుల విషయంగా ఆమె పురుషునిపై ఆధారపడవలసి వస్తున్నది. అందువల్ల ఆమె పురుషాధిక్యతను అధిగమించలేని స్థితి ఏర్పడింది.

కేరళలో జరిగిన ఒక సర్వేలో 100కి 68 మంది ముసల్మాను స్త్రీలు కుటుంబాన్ని పోషించవలసిన బాధ్యత పురుషునిదేనని ఘంటాపథంగా చెప్పారు.

ఆస్తి ఉన్నంత మాత్రాన ముస్లిం మహిళ పరిస్థితి మెరుగు కావటం లేదు. ఎంతో అక్షరాస్యత ఉన్న కేరళ రాష్ట్రంలో పిల్లల చదువు, వృత్తి, వివాహం లాంటి విషయాల్లో భార్యలలో అసలే సంప్రదించబడని స్త్రీలు 100కి 16 మంది.

అపుడప్పుడు సంప్రదించబడే స్త్రీలు 100కి 34 మంది.
తరచుగా అడగబడేవారు 100కి 38 మంది.
ఎప్పుడూ సంప్రదించబడేవారు 100కి 12 మంది.

కుటుంబఖర్చు, ఆస్తులు, దుస్తులు వస్తువుల కొనుగోలు (ఆస్తిఉన్న స్త్రీలను కూడా) విషయాలలో ఎప్పుడూ సంప్రదించబడని వారు 11%. అప్పుడప్పుడూ అడిగేవారు 12%. తరచుగా 51% ఎప్పుడూ అడగనివారు 26%.

ఇవి కేరళ లెక్కలే. దేశంలో ఇతరప్రాంతాలలో పరిస్థితి ఇంతకన్నా చాల అధ్వాన్నంగా ఉంటుందని వేరే చెప్పాల్సిన పనిలేదు. తండ్రి ఆస్తిలో కుమార్తెలకు వాటాఉన్నా, ఆడపిల్లలు అనేకమంది అన్నదమ్ములకు అనుకూలంగా తమ వాటాలను వదులుకుంటారు. పుట్టింటిమీద అభిమానం ఒకచెంపా, అన్నదమ్ముల ఆప్యాయత పోగొట్టుకోకూడదనే మనస్తత్వం మరోచెంపా అలా వారిని ప్రోద్బలపరుస్తాయి. అదీగాక భర్త ఇంటిలో కాపురం కత్తిమీద సాములాంటిదికదా! ఏనాడు భర్త తలాక్ అని వెళ్ళగొట్టాడో అనే భయం వారిని పీడిస్తూనేవుంది. అనాడు తల దాచుకోడానికి చోటు కావాలికదా! తరకాభాగం పుచ్చుకుంటే అన్నదమ్ములు ఆ పరిస్థితులలో పుట్టింటికి రానీయరేమోననే ఆందోళన కూడ కొంత ఆమెను కలవరపరుస్తుంది. అదీగాక చుట్టూఉన్న హిందూ సమాజంలో తండ్రి ఆస్తిలో కొడుకులుంటే కుమార్తెకు 1956 సంవత్సరం వరకూ వాటాలేదు. ఇవన్నీ ఆమె వాటాను ఆమె 'బుద్ధి పూర్వకంగా' వదులుకునేటట్లు చేశాయి.

సామాజికంగా ఆమెకు సమానహోదా లేనంతకాలం, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు ఆమె నోచుకోనంత కాలం ఆస్తి, సంపాదన, ధనం ఆమెకు ఎక్కువగా ఉపకరించటం లేదు. ఈ దిగువ లెక్కలుచూస్తే పరిస్థితి బోధపడుతుంది.

కేరళలో జరిగిన సర్వే ప్రకారం:-

1008 77 మంది స్త్రీలు సినిమాలకు పోరు.

1008 40 మంది పురుషులు కుటుంబ విషయాలలో స్త్రీని సంప్రదించ నక్కరలేదని అన్నారు.

ఎంతమంది పిల్లల్ని కనాలనే విషయం భర్తే నిర్ణయిస్తాడని అనేక మంది చెప్పారు. 1008 57 మంది పురుషులు కుటుంబ నియంత్రణకు పూర్తి వ్యతిరేకత చెప్పారని తేల్చారు. తమ భార్యలు ఇంటా బయట పని చెయ్య నక్కరలేదని 1008 67 మంది పురుషులు చెప్పారు.

100కి 92 మంది స్త్రీలు ఇంటి వెలుపల పని చెయ్యటంలేదని కూడా పురుషులు చెప్తున్నారు.

100కి 80 మంది పురుషులు స్త్రీలకు ముసుగు ఉండాలన్నారు. స్త్రీలు ఇతర స్త్రీలతో కలసి దుకాణాలకు వెళ్ళరాదని 100కి 65 మంది పురుషుల అభిప్రాయం. 100కి 81 మంది భార్యలను సినిమాలకు తీసుకొనివెళ్ళరు. స్త్రీ పురుషులకు సమాన హోదా పనికిరాదని 7 % పురుషులు భావ ప్రకటన చేశారు. మశీదులకు పోవద్దని ఖుర్‌ఆన్‌లో స్పష్టంగా చెప్పలేదు. ఒకప్పుడు స్త్రీలు మశీదులకువెళ్ళి ప్రార్థన చేసేవారట. ఇప్పుడు స్త్రీలు మసీదులకు పోరాదు; పోవటంలేదు. 100కి 59 మంది పురుషులు స్త్రీలు మశీదులకు పోరాదని అంటున్నారు. స్త్రీలు ఇల్లుదాటి వెళ్ళరాదని నిరక్షరాస్యులయిన స్త్రీలలో 77% ప్రకటించారు. కాలేజీలో చదువు సాగించిన మహిళలలో 62% స్త్రీలు ఇల్లుదాటి వెళ్ళరాదని నొక్కి వక్కాణిస్తున్నారు. ఇది ఎంత ఘోరమో మనించండి.

సామాజికంగా ఇన్ని ఇక్కట్లకు, ఇబ్బందులకు, ఆంక్షలకు లోనయిన స్త్రీ ఆర్థికస్తోమత ఉన్నంత మాత్రాన తన పరిస్థితిని బాగుచేసుకోలేక పోవడంలో ఆశ్చర్యంలేదు. సామాజిక భద్రత, వ్యక్తిస్వేచ్ఛ, స్త్రీ పురుష సమానత్వం లేనంతకాలం స్త్రీలకు విముక్తిలేదు. ఆస్తులు, చట్టాలు, ఆర్థి నెన్నులు వారిని రక్షించలేవు. ఎందరు స్త్రీలు కోర్టులో ప్రజలముందు నిలబడి విడాకులు కోరగలరు? తమ ఆస్తి హక్కులకై కేసులు పెట్టుకోగల స్తోమతవున్న మహిళలెందరు? తమ భర్తలు చిత్రహింసలు పెడుతున్నారని, కొట్టి, తిట్టి చంపుతున్నారని పిటీషన్లు పెట్టుకోగల ధీర వనితలున్నారా? ఆలోచించండి. కడివెడు కన్నీళ్ళను, గంపెడు కష్టాలను గుండెలనిండా దాచుకొని పైకి నవ్వుతూ, కేరింతలు కొడుతూ భర్తలకు స్వాగతమిచ్చే నారీమణులున్న దేశం మనది. మతాలు వేరైనా, ఆచారాలు భిన్నమైనా మహిళల యెడ క్రూరభావాలలో మార్పులేదు. ఆ క్రూరత్వాన్ని, ద్వేషాన్ని శాంతంతో సహనంతో, చిరునవ్వుతో పరిగ్రహించే పద్ధతిలో ఆమె మనస్సూ, నడవడికా కండిషను చేయబడినై. ఆ రీతిలోనే ఆమె జీవిస్తోంది.

—(०)—

# 13. రాజకీయరంగం

రాజకీయంగా హక్కులు స్త్రీలందరికీ 1919 ఇండియా చట్టం, 1935 ఇండియాచట్టం, 1950 భారతరాజ్యాంగం ప్రకారంవచ్చినట్లే ముస్లిం మహిళలకూవచ్చాయి. కాని తదితర మతాల స్త్రీలు వాటివల్ల అతిస్వల్పమే కావచ్చు అనుకోండి కొంతయినా లాభించారు. ముస్లిం వనితల విషయంలో అభివృద్ధి ఈ రంగంలో మృగ్యమని చెప్పవచ్చు.

ఓటింగులో ముస్లిం స్త్రీలు విరివిగా పాల్గొంటున్నారు. పత్రికలలో బురఖాలు ధరించిన స్త్రీలు వోటు వేయడం చిత్రాలుగా ప్రకటిస్తున్నారు దానినిబట్టి వారిలో రాజకీయ చైతన్యం వెల్లివిరుస్తున్నదని ఎవరైనా తలపోస్తే అంతకన్నా పొరపాటు మరొకటి వుండదు. కేరళలో ఒక సర్వే ప్రకారం నిరక్షరాస్యులలో 100కి 90 మంది స్త్రీలు భర్త ఆజ్ఞను పాటించి అతడు నిర్ణయించిన అభ్యర్థికి వోటు వేస్తున్నారని తేలింది. అసలు 100కి 79 మంది స్త్రీలు వోటువేశారు. రాజకీయాలు స్త్రీలకు అవసరమని 56% స్త్రీలు అభిప్రాయపడ్డారు. రాజకీయాల్లో చురుకుగా తాము పాల్గొనుట అనవసరమనే భావం 66% స్త్రీలు వెలిబుచ్చారు.

ఆర్థికవ్యవస్థ రాజకీయాలకు నిర్ణయిస్తుందనేవారు, సామాజిక వ్యవస్థ కీలకపాత్ర వహిస్తుందనేవారు వాదోపవాదాలు చేస్తున్నారు కదా! ముస్లిం సమాజ పరిశీలన సునిశితంగా సాగిస్తే ఈ రెండు వాదాలు సర్వదా సత్యాలు కావని తేలుతుంది. ప్రవక్త మత విషయికంగా స్త్రీ పురుషుల సమానత్వాన్ని అంగీకరించాడు. భారత రాజ్యాంగం సిద్ధాంతరీత్యా సమానత్వాన్ని అన్ని రంగాలలోనూ సుస్థిరం చేసింది. కాని రాజకీయాలలో స్త్రీల ప్రమేయం తక్కువ. 500 పై చిలుకు సభ్యులున్న లోక్‌సభలో 18 మంది సభ్యులు మాత్రం స్త్రీలు. అందులో ముస్లిం వనితలు ఒక్కరు. సకృత్తుగా ఏదో ఒక పురపాలక సంఘానికో, జిల్లా పరిషత్తుకో నామినేటెడు సభ్యురాలుగా ఒకరో ఇద్దరో ముస్లిం మహిళలు దర్శనమిస్తారు. అంతే. రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను వాడుకోలేకుండా ఉన్నారు అందరు స్త్రీలునూ.

అందులో ముఖ్యంగా ముస్లిం స్త్రీలు మరీవెనుకబడి ఉన్నారు. ఏ ముస్లిం స్త్రీ అయినా పొరపాటున శాసనసభ్యురాలో, మంత్రియో అయినారంటే ఆమె ప్రముఖ రాజకీయవేత్తకు తల్లియో, భార్యయో, సోదరియో అవటమే కారణము. హక్కుగా ఆ స్థితిని పొందిన ముస్లిం వనితలు అసలు వున్నారా అనిపిస్తోంది. అసలు రాజకీయాలంటే అవి పురుషులకు మాత్రమేనని, తమకు వాటితో నిమిత్తంలేదనే భావం స్త్రీలలో ప్రబలంగా వుంది. విద్యావంతులు, ధనవంతులైన స్త్రీలుకూడా వాటి జోలికిపోరు. వున్న కొద్దిమంది అయినా శాసన నిర్మాణాలలో, ప్రజాహిత నిర్మాణ కార్యక్రమాల నిర్ణయాలలో ప్రముఖపాత్ర వహించగలగడం లేదు.

# 14. ముగింపు

ఈనాటి ముస్లిం సమాజంలో స్త్రీల ప్రతిపత్తిని సరిగా అంచనావేసే ముందు ఒక సైద్ధాంతిక సమస్యకు సమాధానం చెప్పుకోవలసి ఉంది. మహమ్మదు స్త్రీలకు సమానహోదా ప్రసాదించాడా లేదా అనేదే ఆ ప్రశ్న.

"స్త్రీ పురుషులను సమదృష్టితో చూచాడు మహమ్మదు" అంటాడు ప్రఖ్యాత న్యాయ శాస్త్రవేత్త అమర్ అలీ.

"స్త్రీకి తక్కువ స్థానం ఇచ్చాడు ప్రవక్త" అని విలియం మ్యూర్ భావన. "ఆమెను భర్తకు బానిసగా నిర్ణయించాడు మహమ్మద్" అని అభిప్రాయాన్ని వెలిబుచ్చాడు లుడాల్ఫ్ కౌహిల్. ఇందులో విలియంమ్యూర్ ఆలోచనే సరియైనట్లు తోస్తున్నది.

బురఖా ఎందుకు వచ్చిందనే అంశం మీద విభిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ప్రవక్త భార్య అనుమానాస్పద పరిస్థితుల్లో తన ఆభరణాన్ని పోగొట్టుకుంది బురఖా పెట్టాడని డి.బి. మాక్డొనాల్డు (Development of Muslim Theology, Jurisprudence and constitutional Theory) అంటాడు. ఆ కాలంలో విశృంఖలత్వం సాగుతున్నందున బురఖాను ఏర్పాటు చేశాడని అమర్ అలీ ఊహ. "అసంఖ్యాకులైన పురుషులు మత ప్రకారం సంపూర్ణ మానవులయినారు. కాని నల్గురు స్త్రీలు మాత్రమే సంపూర్ణత్వాన్ని సాధించారు" అని మహమ్మదు అన్నాడని హదిత్ అంటాడు. దీనినిబట్టి బురఖా ఉండడం అవసరమని పర్షియాలో ప్రచారం సాగింది. మొదట్లో ఖుర్ ఆన్‌కు భాష్యం చెప్పిన మతగురువులు పర్షియా దేశస్థులు, టర్కీ దేశస్థులు. వారు స్త్రీ ఇంటినుండి బైటికిరావటాన్ని నిషేధించారు. కొంతమంది ఇలా వాదిస్తున్నారు 'స్త్రీలను ఇళ్ళకు పరిమితంచేయ్యమని, బయటకు రానివ్వవద్దని ప్రవక్త చెప్పలేదు.కాగా తమ శరీరాలను కప్పుకోమన్నాడు. అదయినా సభ్యతకోసం, స్త్రీలు అవమానాలపాలు కాకుండావుండే నిమిత్తమేనని. జుట్టూ, ముఖమూ కనబడరాదన్నాడు. దీనికి రెండు భాష్యాలు వచ్చాయి. ముఖమూ, తల కప్పవలెనని మొదటిది, నుదురు మాత్రమే కప్పాలని రెండవది. మహమ్మదు భార్య ఆయేషా, అతని కుమార్తె ఫతిమా, మనుమరాలు జైనాబ్ పదిమంది

లోకి వచ్చేవారు. బురఖావల్ల ఆనాడు బహుభర్తృత్వం నశించిందని చెప్పవచ్చును.

స్త్రీల ప్రతిపత్తిని కొంత మెరుగుపర్చాడు మహమ్మదు. కాని వారికి సమానహోదా ఇవ్వలేక పోయాడు. ఈనాటికీ అది అనుభవంలో సిద్ధించలేదు. ఆనాడు అతనికి ఆ పరిస్థితుల్లో ఎలా సాధ్యమవుతుంది? మతానికి, పురుష భోగానికి ఇచ్చిన ప్రాముఖ్యత స్త్రీలకివ్వలేదు ప్రవక్త.

ముస్లిం స్త్రీలు మహోన్నతమైన స్వేచ్ఛను అనుభవించారని, వారు కవయిత్రులుగా, పండితులుగా, వీర నారీమణులుగా, పరిపాలనా సామర్థ్యం కలవారుగా భాసిల్లారని ఆ మతాభిమానులు చెప్తున్నారు. ఇంగ్లీషులో గ్రంథాలు కూడ రాస్తున్నారు. అలాంటి స్త్రీల పేర్లు ఉటంకిస్తున్నారు. మత వ్యాప్తికోసం జరిగిన ఉహద్ యుద్ధంలో బీబీఇస్మా వీరోచితంగా పోరాడింది. రెండవ కాలిఫ్ ఉమర్ కాలంలో లైలా-బింత్-ఇ-అబ్దులా అనే ఆమె మదీనా మార్కెటును తన చెప్పుచేతల్లో ఉంచుకోగల్గింది. మూడవ కాలిఫ్ ఉస్మాన్ ఎన్నికలలో ఫతీమా-ఇ-బింత్-ఇ-ఖయస్ చురుకుగా పాల్గొన్నది. ఉమ్మెల్, మోమెనిన్, అయేషా సిద్దీకా, బీబీ ఫతీమా జహరా, జైనాబ్ బింత్-ఇ-అబీసల్మా ముస్లిం న్యాయ శాస్త్రవేత్తలు. ప్రవక్త పెంపుడు సోదరి షీమా పెద్ద కవయిత్రి. చాంద్‌బీబీ అక్బర్ సైన్యాలను ఎదిరించి పోరాడిన రాణి. నూర్జహాను (1605-30) జహంగీరు భార్య-భర్తను రక్షించుకుని సామ్రాజ్యాన్ని పరిరక్షించుకున్నది. గులోబదాన్ బేగం (హుమాయూన్ సోదరి) హుమాయూన్ జీవితచరిత్ర వ్రాసింది. షాజహాను కుమార్తె జహనారా ప్రసిద్ధ కవయిత్రి. ఈనాడు ఎందరో కవయిత్రిలూ, గాయనిలు, విదూషీమణులు ఎందరో ఉన్నారు. ఇలా ఎంతగానో జాబితా రాయవచ్చును. కాని ఒక్క విషయం మరచిపోరాదు. వీరు ఉన్నత వర్గాల నుండి వచ్చిన స్త్రీలు. అదీగాక ఎక్కువమంది ముసల్మాను స్త్రీలు అజ్ఞానంలో పడిఉన్నారనే నగ్నసత్యాన్ని కాదనవు ఈ విశేష ప్రస్తావనలు. ఏ ఒకరిద్దరో అన్ని కాలాల్లో, అన్ని సమాజాల్లో వుంటారు. అది ప్రగతికాదు. స్త్రీ జాతి విముక్తి అంతకన్నాకాదు. 99% గురించి ఆలోచించాలి.

ఈనాటి ముస్లిం సమాజంలో స్త్రీల పరిస్థితిని సునిశితంగా పరిశీలిద్దాం. ఈనాడు 'లా' ప్రకారం విద్య పొందడానికి ముస్లిం స్త్రీకి హక్కుఉంది.

కాని సామాజిక ఆర్థిక స్థితిగతులు ఆమెకు అనుకూలంగా లేవు. ఆమెకు ఆ అవకాశాలు ఏ కొద్దిమందికో తప్ప అబ్బలేవు. స్త్రీలు తమ ఇచ్ఛవచ్చిన వృత్తులను చేపట్టటానికి భారత రాజ్యాంగం హక్కును ప్రసాదిస్తున్నది. కాని భర్త, కుటుంబం సాధారణంగా అంగీకరించరు. నిర్ణాయకశక్తి భర్తకు ఉంటున్నది. ముస్లిం సమాజం మధ్యయుగాలకు పూర్వపు సంస్కృతిని అంటిపెట్టుకొని ఉంటున్నది. కాలగతిని అనుసరించి మారటంలేదు. ఆనాటి సమాజంలో స్త్రీ భర్త చెప్పుచేతల్లో ఉండే పనికత్తె. ఆమె బానిస స్థితి నుండి వెలికివస్తున్న జీవి. వివాహం విషయంలో ఆమెకు లాంఛన ప్రాయంగా భర్తను ఎన్నుకునే హక్కు ఉంది; కాని ఆచారాల ప్రభావం వల్ల అంతకు క్రితం తను చూడని పురుషుని ఆమె వివాహ మాడవలసి వస్తోంది. మనిషిని చూడనప్పుడు ఎన్నిక ప్రసక్తి ఎక్కడ? వివాహవ్యవస్థలో స్త్రీ స్థానం ద్వితీయ శ్రేణిది. కుటుంబ విషయాల్లో చివరిమాట భర్తదే అయినా ఆమెకు స్వాతంత్ర్యం కొంతమేరకు ఉంటున్నది. కీలక విష యాలలో ఆమె మరల అప్రధానపాత్ర వహిస్తున్నదనే మాట సత్యమే. విడాకులు, మనోవర్తిలాంటి విషయాలలో ఆమె అనేక కష్టనష్టాలకు లోనగు తున్నది. 'ఎంతమంది సంతానాన్ని కనాలి' అనే విషయంలో ఆమెకు చాల పరిమితమయిన స్వేచ్ఛ ఉంది; ఇంచుమించు లేనట్లే. తన సంతానంయొక్క సంరక్షకత్వం విషయంలో ఆమె నిరాదరణ చెయ్యబడింది; ఆమె అన్యాయానికి లోనయినది. ఆమె ఆస్తిమీద, ఆమె సంపాదనమీద ఆమెకు ధర్మశాస్త్ర ప్రకారం హక్కులున్నాయి. కాని అవి ఆచరణలో మృగ్య మయ్యాయి. వారసత్వ సంపర్భంగా ఆమె మీద వివక్ష ఉంది. సమాజం యొక్క సామాజిక, సాంస్కృతిక, రాజకీయరంగాలలో ముస్లిం స్త్రీకి కీలక స్థానం లేకపోగా ప్రవేశంలేదు. కనీసం ఆమె మశీదులో ప్రార్థనకు కూడా పోవడానికి నోచుకోలేదు. ఆర్థిక రంగంలోకూడ - గతిలేక, విధిలేక పొలాలలో, కుటీర పరిశ్రమల రంగంలో ఇళ్ళలో పని చేయనిస్తున్నాడు పురుషుడు. వ్యాపారాలకు, పరిశ్రమలకు ఆమె అధిపతిగా ఉండటంలేదు; కనీసం ముఖ్య కార్యనిర్వాహక హోదాలో ఉద్యోగం చెయ్యటంలేదు. 'లా' ప్రకారం ఆమెకు సంచార స్వాతంత్ర్యం ఉంది. ధర్మశాస్త్ర ప్రకారం అది పరిమిత మయింది. ఆచారం ప్రకారం ఇంకా మృగ్యమయింది. వేషభాషల్లో ఆమె. వివక్షకు లోనవుతోంది. ఆమె బురఖా ధరించికాని ఇంటిబయటికి వెళ్ళరాదు

భర్తతో, మామతో, తండ్రితో మాట్లాడేటప్పుడు మంద స్వరంతో మెల్లగా మాట్లాడాలి. వినయం ఆమెలో మూర్తీభవించాలి. చూపులు కలిపి ఆమె పురుషులతో ప్రసంగించరాదు. ఎవరితో ధారాళంగా మాట్లాడాలో ఎవరితో ముభావంగా జవాబు చెప్పాలో అంతా ఆమెకు నిర్దేశించబడివుంది. పురుషుడికి ఆ ఆంక్షలులేవు. ఇస్లాం శాస్త్రం ప్రకారం పురుషునికి దత్తు చేసుకునే అధికారంలేదు. స్త్రీల విషయం ఇక చెప్పనవసరంలేదు. ఈ విషయంలో ఆమె స్త్రీపురుష వివక్షకు లోనుకావటంలేదని ఘంటాపథంగా చెప్పవచ్చును. ముసల్మాను సమాజంలో ద్వంద్వనీతి చలామణీ అవుతున్నది. పురుషుడు ఏక కాలంలో నలుగురు స్త్రీలను భార్యలుగా కలిగి ఉండవచ్చును. ఆమె మాత్రం ఏక భర్తృకగా ఉండాలి. ఇలా ఎన్నో, మరెన్నో పేర్కొన వచ్చును. వివాహమాడటానికి గాని, అవివాహితగా ఉండటానికి గాని ఆమెకు లా ప్రకారం హక్కువుంది. కాని ముసల్మాను సమాజంలో పెండ్లికాని స్త్రీ అరుదుగా కన్పిస్తుంది. పెండ్లి విధిగా ఆచారం ప్రకారం జరగాలి. ఆమె జన్మకు చరితార్థం సంతానలబ్ధి పొందటం, పురుషుని సుఖపెట్టటం. ఇస్లాంలో సన్యాసానికి, చోటులేదు ; బ్రహ్మ చర్యానికి ప్రాశస్త్యం లేదు. కనుక వివాహం అవశ్యం అనుసరణీయమయింది. స్త్రీ అవివాహితగా తల్లి అయితే ఆమె వ్యభిచారానికి పాల్పడినట్లు లెక్క. ఇస్లాందృష్టిలో అది మహా నేరం. దానికి శిక్ష ఘోరంగా వుంటుంది. కొరడా దెబ్బలతో కాని, రాళ్ళతో కాని కొట్టి చంపుతారు. మొత్తంమీద ముస్లిం సమాజం స్త్రీని చిన్నచూపు చూస్తున్నదనేది నగ్నసత్యం. తిరగబడినా, హక్కులడిగినా, ఉద్యమాలు స్థాపించినా వారి పరిస్థితి దుర్భరమవుతుంది.

ఈ దుర్భర శోచనీయ పరిస్థితినుండి ముసల్మాను మహిళకు విముక్తి లేదా ? అనే సంశయం పలువురు అభ్యుదయ వాదులలో కలగడం సహజం. ఇస్లాంమతం 'పవిత్ర' గ్రంథమైన ఖుర్‌ఆన్‌పై ఆధారపడటంవల్ల, అది దైవ వాక్కుగా విశ్వసింపబడటం వల్ల, దానిలో మత ధర్మాలూ, లౌకికసూత్రాలూ రెండూ పెనవేసుకుని ఉండటంవల్ల సమస్య మరీ క్లిష్టమవుతున్నది. అలాగన్నందున పరిష్కార మార్గంలేదని కాదు. పరిష్కారం ఉన్నది. దాని రూపురేఖల విషయంగా, దాని గుణాత్మక లక్షణాలపై భేదాభిప్రాయాలుండవచ్చును ; దృక్పథాలలో తేడాలుండవచ్చు. ఉన్నాయి

కూడాను. అసలు సమస్య ఎన్ని చిక్కులతో ముడిపడి వుంటుందో, సంస్కరణ అంతకన్నా క్లిష్టంగా వుంటుంది.

పరిష్కార మార్గాలు :- సామాజికమార్పు అనివార్యం అనక తప్పదు. దేశ, కాల, పాత్రలను బట్టి అవి మార్పుచెందుతాయి. కాల గమనంపై విశ్వాసంఉంచి ముస్లిం సమాజంలో ఒక రాజరామమోహన్‌రాయ్ పుట్టక పోతాడా అనే గంపెడాశతో వేచియుండడం ఒక విధమైన ఆలోచన.

2) అలాంటి అవకాశంచాల తక్కువగా ఉందని గ్రహించి ఇతర మార్గాలద్వారా సమాజసంస్కరణకు పూనుకోవడం మరోవిధమైన అవగాహన.

రెండవ పద్ధతిని అవలంభించదలిస్తే ఏమిచేయాలి ?

i) ఖుర్ ఆన్‌కు, సున్నాకు భాష్యాలు దేశ కాల మాన పరిస్థితులకు అనుగుణంగా చెప్పటం. అమర్‌అలీ అన్నట్లు ఖుర్ ఆన్‌లోని సార్వకాలిక సత్యాలను వెలికితీసి వాటిని స్వీకరించి తతిమ్మావాటిని పరిహరించటం. ఈ మార్గాన్ని అనుసరించమంటారు ప్రఖ్యాత కవిశ్రేష్టులు ఇక్బల్ కూడా. కాగా ఇది ప్రమాదకరమైనపని. భాష్యం పేరుతో అనవసరమైన వ్యర్ధమైన వివాదాలలో ఇరుక్కుపోవడం సంభవిస్తుంది. ఇపుడున్న పరిస్థితులలో నూతన భాష్యాన్ని విద్య బహు స్వల్పంగా ఉన్న ఈ ముస్లిం సమాజంచేత అంగీకరింపచేయుటం కష్టతరమైన కార్యం.

ii) ఇస్లాం ధర్మసూత్రాలలోని లౌకిక వ్యవహార సంబంధమైన వాటిని ఏర్చికూర్చి వాటికి ప్రత్యామ్నాయంగా భారత ప్రజలందరికీ వర్తించే ఒకే ఒక వ్యవహార సంహితను (Common Civil Code) ను ప్రభుత్వం రూపొందించి ముస్లిం సమాజానికి కూడా వర్తింపచేయుటం. ఇప్పటికే శిక్షా, శాస్త్ర సందర్భంగా, నేర సంబంధమైన కేసుల విచారణ విషయంగా స్మృతులు ఉన్నాయి. అవి భారతదేశంలో సర్వులకూ వర్తిస్తున్నాయి. అంటే ముసల్మానులను ఆ స్మృతుల పరిధినుండి మినహాయించ లేదన్న మాట. ఉదాహరణకు దొంగతనంచేసిన హిందూ గూండాకు, ముసల్మాను గూండాకు ఇద్దరికీ ఒకేరకమైన శిక్ష. ఇద్దరి కేసులూ ఒక పద్ధతిలోనే విచారింపబడతాయి. అలాంటప్పుడు వివాహం, విడాకులు, మనవర్తి, పిల్లల

సంరక్షకత్వం, వారసత్వం, ఇత్యాది ప్రాపంచిక విషయాలలో మతాన్ని బట్టి వివక్ష వుండవలసిన అవసరంలేదు. ఇలాంటి శాసనం రావటానికి తగిన వాతావరణాన్ని సృష్టించాలి.

iii) ఈ రెండు విధానాలూ అనుసరణీయమని తలిస్తే ఒకటి ఒక విధానం ఉన్నది. అదేమంటే ముస్లిం ధర్మశాస్త్రం విధించిన నియమాలను కొద్దికొద్దిగా, ముక్కలు ముక్కలుగా, అధ్యాయాలు అధ్యాయాలుగా పార్లమెంటుద్వారా సవరణ చేసుకుంటూపోవడం. ఈ సందర్భంలో ట్యూనీసియా, టర్కీ, పాకిస్తాను, ఇరాక్ లాంటి పురోగామిగా ఉన్న ముస్లిం మెజారిటీ రాజ్యాల అనుభవాన్నుండి గుణపాఠాలు సమకూర్చుకుని ముందుకు సాగిపోవడం. మరో పద్ధతిని అవలంభిస్తే ముసల్మాను సమాజాన్ని సంస్కరించదలచేవారు అచ్చంగా తమ స్వశక్తిమీద ఆధారపడవలసి ఉంటుంది. ముస్లిం సమాజంలో మౌల్వీలు, ఉలేమాల ప్రభావం జాస్తిగా ఉంది. వారు ప్రతిఘాతక శక్తికి మద్దతుదారులు. వారిది వెనుకచూపు. వారిది స్వప్రయోజన తత్వం (Vested Interest). సంస్కరణాభిలాషుల సంఖ్య బహుస్వల్పం; వారి వనరులు అల్పాతి అల్పం. కనుక ఈ పద్ధతి ఆమోదయోగ్యం కాదేమో!

రెండవమార్గం అవలంభిస్తే, అందరికీ వర్తించే ఒకేఒక వ్యవహార సంహిత కావాలని ఆందోళనచేస్తే, అన్ని మతాల ప్రజలలోని సంస్కరణవాదులేకాక, ఇతర ప్రగతిశీల దేశాల ప్రజాభిప్రాయమూ, ఆధునిక నాగరికతా సంస్కృతీ ప్రభావాలు అన్నింటి కన్న మిన్న మానవజాతిలో సగభాగమైన స్త్రీ శక్తి సంఘటిత రూపమూ ఆ ఉద్యమానికి అండగా ఉంటాయి; బలాన్ని ఇస్తాయి.

ఇంతకూ పిల్లికి గంట కట్టెదెవరు? అనేది మరోప్రశ్న.

ఇస్లాం మతంలో స్త్రీలకు జరుగుతున్నంత అన్యాయం మరెవ్వరికీ జరగటంలేదు. కనుక స్త్రీలే ఈ ఉద్యమానికి నాంది ప్రస్తావన చెయ్యాలి; నాయకత్వం వహించాలి.

ముస్లిం స్త్రీలలో ప్రగతి శీలురైన స్త్రీలు,

ఇతర మతాలకు చెందిన అభ్యుదయ కాముకులైన స్త్రీలు,

ఏ మతాలకు చెందని పురోగామి దృక్పథంకల మహిళలు,

ముస్లింలు అత్యధికంగా ఉన్న రాజ్యాలలోని స్త్రీలు

ప్రపంచంలోని ఇతర రాజ్యాలలోని అతివలు, ప్రగతి కాముకులైన స్త్రీలు వీరంతా ఒకేఒక వ్యవహార సంహిత కావాలని ఐక్య కంఠంతో ఎలుగెత్తి చాటాలి. వారికి సమాజాభ్యుదయాన్ని కాంక్షించే పురుషులందరూ మద్దతు ఇవ్వాలి. ఐక్యరాజ్య సమితిలాంటి సంస్థలు తమ అండదండలను ఈ ఉద్యమానికి అందించాలి. అపుడే ఇది ఫలిస్తుంది.

కొంతమందికి మనస్సులలో ఒక సందేహం పొడసూపవచ్చును "ఇలాంటి ఉద్యమలక్ష్యం ఇస్లాం మత విధ్వంసనమా?" అని అనుమానం ఉదయించవచ్చును. కాని అలాంటి ఆలోచన ఈ డిమాండులో భాగగర్భితంగా కూడ లేదని చెప్పక తప్పదు. కావాలనుకుంటే ముస్లింలు తాము నమ్మిన మతానుసారం దేవుడు ఒక్కడే అని విశ్వసించవచ్చును; వారు

ఐదువేళల నమాజు చేయవచ్చును; ముఖ్యమైన - ఆచారం రంజాన్ నెలలో ఉపవాసవ్రతం చేపట్టవచ్చును.

వారు తమ సంపదలో కొంత బీదలకు, అనాధలకు పంచి ఇవ్వడానికి ఎవరికీ అభ్యంతరం ఉండదు.

ఇంకా మక్కాకుయాత్ర సాగించవచ్చును. వీటిని గురించి ఎవరి ఇష్టం వారిది. ఇలా ముసల్మానులు తమ మతాన్ని అనుసరించవచ్చును. ఇస్లాం యొక్క ప్రధాన సూత్రాలకు అనుగుణంగా సంచరించవచ్చును. వాటి ఆచరణకు స్త్రీ విముక్తికి ముడిపెట్టరాదు. "ఒకేఒక వ్యవహారసంహితను బలపరిచే వారు హేతువాదులు, నాస్తికులు కదా! వారికి మతదృష్టి సరిపడదు కదా! అలాంటివారి కోర్కెను బలపరచటం ఎలా?" అనే సంశయం కలుగవచ్చును. పై చెప్పిన మాటలు అంతవరకు నిజమే వాదనకోసం వారు దుష్టులేనని భావిద్దాము. కాని మంచిపనిని మనకు ఇష్టం లేనివారు చెప్పినంత మాత్రాన వ్యతిరేకిస్తామా? కలరాకు టీకాలు వేయిస్తానని బ్రిటీషు ప్రభుత్వం ముందుకు

వస్తే కాదన్నామా? ఇలా ఎన్నో ఉపమానాలు చెప్పవచ్చును. వరదలవల్ల, అగ్ని ప్రమాదాలవల్ల బాధితులయిన అన్నార్తులకు ఆహారం సంచులతో మనకు ఇతరత్రా అయిష్టులయిన వారు అందిస్తే తీసుకోవద్దని వారికి సలహాలు చెప్పగలమా? ఇస్లాం మతపు ఉక్కు పాదాల క్రింద అణగారి పోతున్న ముస్లిం స్త్రీ జాతి ఇలాంటి సైద్ధాంతిక, అతార్కిక ప్రశ్నలను లేవదీసి సమస్యను గందరగోళ పరచుకోదు. న్యాయమైన తన ఉద్యమానికి సహాయం ఏ మూలనుండి వచ్చినా స్వీకరిస్తుంది సాదరంగా; సంతోషంతో.

ఒకేఒక వ్యవహారసంహిత అనగానే మైనారిటీవర్గాల నాయకులుగా చలామణీ అయ్యేవారు 'మైనారిటీవర్గ ప్రజల ధర్మశాస్త్రాన్ని (Personal Law) అంటే హిందూ ధర్మశాస్త్రాన్ని తమపై రుద్దబోతారని, ఇస్లాంమతం ప్రమాదంలో పడబోతున్నదని' గగ్గోలుపెట్టి అరుస్తారు. ఈ నినాదం వచ్చి మోసం; బూటకం. దగాతోకూడిన పని. ఒకేఒక వ్యవహార సంహితను ఆశించేవారు, దానికోసం ప్రచారం చేసేవారు, దానికోసం అహరహం శ్రమించేవారు హిందూ ధర్మశాస్త్రాన్ని భూషించారు. హిందూ ధర్మశాస్త్రంలోని లోపాలు వారికి తెలుసు; వాటిని వారు సర్వదా వ్రేలెత్తి చూపుతూ విమర్శిస్తూనే ఉన్నారు. ఐక్యరాజ్య సమితి ఆమోదించిన విశ్వమానవ హక్కుల ప్రకటన (Declartion of Universal Human Rights) ప్రాతిపదికగా సర్వులకూ వర్తించే వ్యవహార సంహిత రూపొందాలని కోరుకుందాం. అన్ని దేశాలు, అన్ని జాతులు, వివిధ సంస్కృతులున్న ప్రాంతాలు వీటి అనుభవాలనుండి నేర్చుకుని, వాటి సారాన్ని గ్రహించి స్త్రీ పురుష వివక్షకు తావులేని, స్త్రీ జాతికి అన్యాయం చేయని, స్త్రీ ప్రపంచాన్ని కించపరచని శాసనంకోసం శ్రమిద్దాం. మహిళాభ్యుదయాన్ని కాంక్షించి, స్త్రీల శ్రేయస్సుకు దోహదంచేసే సంహిత కోసం నిరంతర ఆందోళన సాగిద్దాము. అదొక్కటే ముస్లిం స్త్రీలకు విముక్తి విధానం.

స్త్రీ పురుష సమానత్వం కోసం జరిగే ప్రతిపోరాటం ముస్లిం మహిళల లోజాగృతినికల్గిస్తుంది. బురఖాను తీసివేయటం, మసీదులలో ప్రార్థనలకు హాజరవటం, స్త్రీలలో విద్యా వ్యాప్తి - బాలికలకు విద్య, వయోజన విద్య, అనియత విద్యలాంటి వాటిద్వారా - పరిమిత సంతానం ఇలాంటి చిన్న

విషయాలతో ముసల్మాను స్త్రీలు తమ విముక్తి ఉద్యమాన్ని ప్రారంభిస్తే కొండల పై జాలువారిన జలధారలు, కలసి సెలయేళ్ళై, వాగులై, ఉపనదులై నదులై మహానదులుగా పరిణమించినట్లు తమ విముక్తి మహోద్యమంగా రూపొందుతుంది. విద్యావంతులయిన ముస్లిం మహిళలు అందుకు పూనుకోవాలి. అప్పుడే ముసల్మాను స్త్రీలకు విముక్తి కలిగి విజయం లభిస్తుంది.

సుందరయ్య గ్రంథాలయ
Acc No 72549
హైదరాబాద్-500 044

# 15· పరిశీలించిన గ్రంథాలు


1. ఖుర్‌ఆన్ (తెలుగు) తెలుగు ఇస్లామిక్ పబ్లికేషన్స్, హైదరాబాద్, 500 002.

2· GLORIOUS KORAN
TRANSLATED BY PICKTHAL : Mentor Religious Classic.

3. TOWARDS EQUALITY Govt. of INDIA Publication 1974.

4. MAHOMEDAN LAW
MULLA —

5. MAHAMEDAN LAW
BABU RAM VERMA Law Book Co.

6. FROGS IN A WELL VIKAS. 1979,
PATRICIA JEFFREY (Indian Women ih Purdah)

7. WOMEN OF THE WORLD
SHAH ABDUL QAYYHM Women in Egypt, a case study.

8. MARRIAGE AND FAMILY IN INDIA
K.M.KAPADIA Oxford University Press 1958·

9. THE STATUS OF MUSLIM WOMAN IN INDIA. 1976.
Dr. M. INDU MENON

10. MUSLIM WOMEN
ZAMILA BRIJBHUSHAN Vikas , 1980.

11. WOMEN IN CONTEMPORARY
INDIA & SOUTH EAST ASIA
(Women and Religion by Ursula King)
(Muslim women in U. P. by Zarina Bhatt)
MANOHAR 1980.

12. THE WOMAN
SHAIK M.H. KIDWAI Light & Life 1978.

13. ఇస్లామ్ దర్శనము తెలుగు అకాడమీ, హైదరాబాద్ 1971.


72549

| | | రు. పై. |
|---|---|---|
| హేతువాదం అంటే : | ఎం. వి. రామమూర్తి | 4—00 |
| ఎమర్జెన్సీలో జైలు అనుభవాలు | ,, | 3—00 |
| ఆధునిక స్త్రీ | మల్లాది సుబ్బమ్మ | 12—00 |
| మతం దేనికి బానిసత్వం ? | ,, | 3—50 |
| వెలిగిన జ్యోతి | ,, | 12—00 |
| తల్లే పిల్లను చంపితే ! | ,, | 3—50 |
| విముక్తి ఉద్యమాలు : మహనీయులు | ,, | 3—50 |
| ఓ మహిళా ! ముందుకు సాగిపో | ,, | 7—00 |
| మారుతున్న సమాజం మహిళలు | ,, | 5—00 |
| మహిళాభ్యుదయము | ,, | 15—00 |
| ఎం. ఎన్. రాయ్ జీవితం : సిద్ధాంతం | బొగంటి రాధాకృష్ణమూర్తి | 25—00 |
| గాంధీ మార్గం | ,, | 12—00 |
| నవ్యమానవవాదం ఎం. ఎన్. రాయ్ | అ॥ ఎ జి. కె. & ఎం.వి.ఆర్. | 6—00 |
| ఫాసిజం ,, | రావిపూడి వెంకటాద్రి | 7—00 |
| మానవ నాగరికత ,, | డా॥ భట్టిప్రోలు హనుమంతరావు | 8—00 |
| నాస్తికత్వం : నాస్తికత్వం | రావిపూడి వెంకటాద్రి | 12—00 |
| మహామనిషి : ఎం. ఎన్. రాయ్ | కొల్లా సుబ్బారావు | 8—00 |
| ఎం.ఎన్.రాయ్: భారతకమ్యూనిజం-రావిపూడి వెంకటాద్రి | | 60/90—00 |
| శాస్త్రీయ దృక్పథం | ఎన్. ఇన్నయ్య | 4—00 |
| సెక్యులరిజం | పి. సత్యనారాయణ | 3—00 |
| స్వేచ్ఛాపథంలో (అ.గో.కృ. సంచిక) | | 5—00 |
| కమ్యూనిజానికి అవతల - ఎం. ఎన్. రాయ్. | అ॥ ఎం. వి. రామమూర్తి | 10—00 |
| భారతనారి ఆదర్శం ఎం. ఎన్. రాయ్. | ,, | 10—00 |
| ఆం. ప్ర. లో హేతువాద ఉద్యమం | ఎం. వి. ఆర్. & మల్లాది సుబ్బమ్మ | 2—00 |

ప్రజాస్వామ్య ప్రచురణలు వికాసం
8, ఎం. ఐ. జి. హెచ్. కాలనీ, మెహిదీపట్నం,
హైదరాబాదు. 500 028, ఫోను 31423.



జననం తే. 2-8-1924

బి. ఏ. దాకా చదువు

కుటుంబ నియంత్రణలో శిక్షణ

రచయిత, వక్త, స్వచ్ఛందసమాజ సేవకురాలు

| | |
|---|---|
| మల్లాది సుబ్బమ్మ ట్రస్టు : | వ్యవస్థాపకురాలు |
| మహిళాభ్యుదయ సంస్థ : | అధ్యక్షురాలు |
| ప్రజాస్వామ్య ప్రచురణలు : | డైరెక్టరు |
| మహిళా గ్రంథాలయం : | అధ్యక్షురాలు. |

ఆం. ప్ర. అభ్యుదయ వివాహవేదిక డైరెక్టరు

ఆం. ప్ర. హేతువాద సంఘం ఉపాధ్యక్షురాలు

అ. భా. రాడికల్ హ్యూమనిస్టు జాతీయ సమితి సభ్యురాలు